ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

30-4-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 89 పేజీలు: 16 వెల: 6.50

డిసెంబర్‌లోగా అన్ని సేవలు ఆన్‌లైన్ 3లో

హార్ముజ్ దీర్ఘకాలం దిగ్బంధనం: ట్రంప్ 5లో

మళ్లీ మళ్లీ మనం గెలవాలి

బుధవారం టిడిపి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార దృశ్యం

గత 44యేళ్లలో ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం

కార్యకర్తే అధినేత అన్నది టిడిపి సిద్ధాంతం

స్థానిక ఎన్నికల్లోను పూర్తి విజయం సాధించాలి

టిడిపి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో సీఎం చంద్రబాబు

విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: టీడీపీకి అధినేత కార్యకర్తే అనేది నినాదం కాదని, సిద్ధాంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించాలని ఏపీ చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమికి ఓటేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు. మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలి. అప్పుడే మనం బాగా పనిచేసినట్టు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు, మళ్లీ మళ్లీ గెలవాలి. పనిచేసిన వారికే పదవులు వస్తాయి పని చేసిన వారికే పదవులిస్తామని తెలిపారు. టిక్కెట్ ఇచ్చిన వారి వెంటే కార్యకర్తలు ఉంటారనే విషయం ప్రతీ లీడరూ గుర్తు పెట్టుకోవాలి, ఇదే టీడీపీ స్పెషాల్టీ అని తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ పర్మిషన్లతో పదవులు ఇవ్వమని, నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవరిస్తే ప్రజలు హర్షించరని చెప్పారు. గతంలో పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశామని, అయితే ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు, సెటిల్‌మెంట్‌లకు దూరంగా ఉందామని సీఎం వ్యాఖ్యానించారు.మనకు ప్రజలు సహక రించారు, నమ్మకం పెట్టుకున్నారు. అలానే ప్రజలు మనల్ని గమనిస్తుంటారని సీఎం నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే భవిష్యత్తులో నష్టం జరుగుతుందని తెలిపారు. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదని, ఫ్లెక్సీలు, ఫొటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దని హితవు పలికారు. సత్ప్రవర్తనను నేతలు తమ కింద వాళ్లకు కూడా నేర్పిం చాలని సూచించారు. అనునిత్యం పని చేయడంతోపాటు పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలని నేతలకు సూచించారు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దని, మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలని సీఎం ఆకాంక్షించారు. >>2

టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ బాధ్యతలు

విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "శభాష్ లోకేశ్" అంటూ ఆయన పనితీరును కొనియాడారు. కేవలం పర్మిషన్లతో కాదని, పనితోనే పదవులు వస్తాయని నిరూపించారని ప్రశంసించారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌తో సహా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాటాడుతూ లోకేశ్ ప్రతిభ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. >>2

బెంగాల్‌లో ఎన్డీయే!

కేరళలో మళ్లీ ఎల్డీఎఫ్, తమిళనాట అదే డిఎంకె!

అసోంలో మళ్లీ బిజెపికే పట్టం, ఎగ్జిట్‌పోల్స్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: బెంగాల్‌లో రెండో విడత పోలింగ్ ముగిసిన వెంటనే దేశంలో ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో వివిధ పార్టీల బలాబలాలపై ముందస్తు అంచనాలు వెల్లడి అయ్యాయి. వివిధ సంస్థలునిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్‌లో బిజెపి ఎన్డీయే మిత్రపక్షాలు కొన్నిచోట్ల ఆధిక్యంలో ఉంటాయని చెపితే తమిళనాడులో డిఎంకె, కేరళంలో యుడిఎఫ్‌లు సర్కారు ఏర్పాటుచేస్తాయన్న అంచనాలు వెల్లడించాయి.

రెండోవిడతగా పశ్చిమబెంగాల్‌లోజరిగిన పోలింగ్‌లో కూడా తీవ్ర ఉద్రిక్త భరితంగా కొనసాగింది. 90శాతం పోలింగ్ జరిగిందన్న అంచనాలతో ఎన్డీయే కూటమి తాము అధి కారం చేపట్టడం ఖాయం అన్న దిశగా ఉంది. అలాగే అస్సాంలో హిమంతబిశ్వశర్మ నేతృత్వంలోని బిజెపి మళ్లీ సర్కారు ఏర్పాటుఖాయం అన్న రీతిలో ఉంది. వివిధ సంస్థలునిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్ ఈ విధంగా ఉన్నాయి. >>2

ఇక మంచివాడిగా ఉండబోను.. 2లో

ట్రంప్ సోషల్ మీడియా 'ట్రూత్'లో పోస్టు

హర హర మహదేవ్ 2లో

దేశ ప్రజల ఆనందం కోసం విశ్వనాథుని ప్రార్థించా..

కాశీలో ప్రధాని మోడీ ప్రత్యేక పూజలు

హైకోర్టు ఎజిపిల గౌరవవేతనం

25% పెంపు

జిల్లా కోర్టుల్లో జిపి, ఎజిపిలకూ పెంచే యోచన: మంత్రి ఫరూక్

విజయవాడ,ఏప్రిల్ 29.ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం (హైకోర్టు)లో పనిచేస్తున్న ఏజీపీల (అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్లు) గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర >>2

నేడు టెన్త్ ఫలితాలు

విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈ నెల 30 గురువారం విడుదల చేయనున్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ఈ ఫలితాలు విడుదల చేస్తారు. ఫలితాల విడుదలకు సంబంధించిన ప్రాసెస్‌ను ప్రభుత్వ పరీక్షల విభాగం ఇప్పటికే పూర్తి చేసింది. ఈ ఏడాది సుమారు 6.30 లక్షల మంది పబ్లిక్ పరీక్షలు రాశారు. ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్, మన మిత్ర వాట్సాప్ నంబరు 9552300009 ద్వారానూ పొందొచ్చు.

జగన్ మాజీ సిపిఆర్‌ఒ

పూడి శ్రీహరి అరెస్ట్

కుప్పం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ సిపిఆర్వో, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు మరో సారి అదుపులో తీసుకున్నారు. బెంగళూ రులో శ్రీహరి ఉన్నారనే సమాచారం తెలు సుకున్న పోలీసులు బుధవారం ఉదయం అతన్ని బెంగళూరునుంచి కుప్పం పిఎస్‌కు తీసుకువచ్చారు. సిఎం చంద్రబాబు నాయుడుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని కుప్పంకు చెందిన కార్పోరేషన్ >>2



ఇటు ఎండ.. అటు వాన

రాష్ట్రంలో విభిన్న వాతావరణం

మండు టెండల మధ్య పిడుగుపాట్లు

నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 44.1^{o} ఉష్ణోగ్రత

విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మరో 48గంటలపాటు ఇదే విధంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన అకాల వర్షాల కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బుధవారం నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 44.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డైనట్లు ప్రఖర్ జైన్ తెలిపారు. మొత్తం 28 జిల్లాలకు గాను 16 జిల్లాల పరిధిలోని 88 మండలాల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండి 41 డిగ్రీలకు పైగా నమోదైనట్లు వెల్లడించారు.జిల్లాల వారిగా గమనించినప్పుడు నెల్లూరు కొమ్మిపాడులో 44.1 డిగ్రీలు అనకాపల్లి దేవరపల్లిలో 43.4 డిగ్రీలు పల్నాడు బెల్లంకొండలో 43.3 డిగ్రీలు, మార్కాపురం నందనమారెళ్ళలో 43.2 డిగ్రీలు. చిత్తూరు గంగవరం 42.8 డిగ్రీలు,, కర్నూలు నగరడోనలో 42.7 ది, తిరుపతి(జి) దొరవారిసత్రంలో 42.5 ది, ఎన్టీఆర్(జి) తొర్రగుడిపాడు 42.4ది, మన్యం(జి) మక్కువ, పోలవరం(జి) విఆర్ పురంలో 42.2 ది, నంద్యాల(జి) చాగలమర్రి, ప్రకాశం(జి) కొప్పెరపాడు, వైఎస్సార్ కడప(జి) లింగాలలో 42.1 ది, అనంతపురం(జి) రాయదుర్గంలో 42 డిగ్రీలు చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.మరోవైపు ద్రోణి ప్రభావంతో రేపు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాలు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పని చేసే రైతులు, పశు కాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు.

గురువారం అధిక ఉష్ణోగ్రతలతో పాటు విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, బొండపల్లి, రామభద్రాపురం మండలాలు, పార్వతీపురంమన్యం జిల్లా గరుగుబిల్లి, మక్కువ, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు, సీతానగరంమండలాలు, అల్లూరి జిల్లా అనంతగిరి మం డలాల్లో(10) తీవ్రవడగాల్పులు, మరో 20 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు.

విపక్షాల వికృతరూపం బట్టబయలు: ప్రధాని మోడీ 5లో

అందుబాటులో పెట్రోలు

తగ్గుముఖం పట్టిన ఇంధన సమస్య

బంకుల వద్ద తిరిగి సాధారణ పరిస్థితి

విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ సరఫరా మెరుగుపడుతుంది. దాదాపు వారం రోజులుగా ఏర్పడిన ఇంధన కొరత సమస్య క్రమంగా తగ్గుముఖం పట్టి, బంకుల వద్ద రద్దీ కూడా సాధారణ స్థితికి వస్తోంది. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆయిల్ కంపెనీలు నిరంతరం పని చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,345 బంకుల్లో 47 మినహా అన్నింటా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయి. కంపెనీల నుంచి బంకులకు 3,714 కిలోలీటర్లు (ఒక కిలోలీటర్ అంటే 1,000 లీటర్లు) పెట్రోల్, 7,107 కిలోలీటర్ల డీజిల్‌ను పంపారు. బంకుల ద్వారా ఈ బుధవారం వాహనదారులకు 1,168 కిలోలీటర్ల పెట్రోల్, 2,086 కిలోలీటర్ల డీజిల్ పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి, కడప, తిరుపతి జిల్లాల్లో మాత్రమే 10కి పైగా బంకుల్లో నోస్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. కర్నూలులో పెట్రోల్, డీజిల్ పరిస్థితులు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి చేరుకు న్నాయి. గత కొన్ని రోజుల నుంచి డీజిల్, పెట్రోల్ కొరతతో ఇబ్బందులు పడిన >>2

అర్ధరాత్రి ముంచిన మూఢనమ్మకం

చేతబడి నెపంతో దంపతుల దారుణ హత్య

అనాథలైన ముగ్గురు పిల్లలు

కొత్తూరు (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 29 ప్రభాతవార్త : శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచం అంగారక గ్రహం వైపు అడుగులు వేస్తున్నా, మారుమూల పల్లెల్లో అజ్ఞానం ఇంకా చీకటి రాజ్యమేలుతోంది. శ్రీకాకుళంజిల్లా కొత్తూరు మండలం చిన్న రాజాపురం గ్రామంలో తాజాగా చోటు చేసుకున్న ఘోరకలి నాగరికసమాజం తలదించుకునేలా చేసింది. తన కుటుంబానికి కలుగుతున్న అనారోగ్యాలు, కష్టాలకు చేతబడే కారణమని బలంగా నమ్మిన ఒక వ్యక్తి, అనుమానంతో ఇద్దరు అమాయక దంపతులను అత్యంత కిరాతకంగా బలి తీసుకున్నాడు. ఈ అమానవీయ ఘటనతో ఒక కుటుంబం పూర్తిగా ఛిన్నాభిన్నమైంది. మంగళవారం అర్ధరాత్రి వేళ చిన్న రాజాపురం గ్రామానికి చెందిన ఇల్లంగో,ఆయన భార్య జ్యోతి తమ నివాసంలో గాఢనిద్రలో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన తోటయ్య అనే >>2

హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బెంగాల్‌లో రెండో విడత ఉద్రిక్తం

92.47 శాతం పోలింగ్

కోల్‌కత్తా, ఏప్రిల్ 29: బెంగాల్‌లో హోరాహోరీగాజరిగిన రెండో విడత పోలింగ్‌లో భారీ ఓటింగ్‌నమోదయింది. మొత్తం ఏడు జిల్లాలోపరిధిలో 142 నియోజకవర్గాల్లో జరిగిన పోలింగ్‌లో ఉద్రిక్తతలు చెలరేగాయి. విపక్షనేత సువేందు అధికారి, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీలమధ్య ఆరోపణలు ప్రత్యారోపణలతో మాటల తూటాలు పేలాయి. కొన్ని చోట్ల సిఆర్‌పిఎఫ్ ఇతర కేంద్ర బలగాలు అల్లరిమూకలను తరిమికొట్టడం కనిపించింది. బెంగాల్‌లో రెండో విడత పోలింగ్ స్వాతంత్ర్యం వచ్చినతర్వాత తొలిసారిగా అత్యధికంగా 92.47శాతం నమోదయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. రెండో విడతపోలింగ్‌ముగిసిన తర్వాత ఇపుడు సువేందు అధికారి, మమతా బెనర్జీల పోటీపైనే అందరూ ఫోకస్‌పెం చారు. బుధవారం పోలింగ్ రాత్రి 7.45 >>2

30-4pg2exHMNWJQE.qxd:30-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1

హర హర మహాదేవ్

దేశ ప్రజల ఆనందం కోసం విశ్వనాథుని ప్రార్థించా..

కాశీలో ప్రధాని మోడీ ప్రత్యేక పూజలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:వారణాసిలో బుధవారం ప్రధానమంత్రి సందడి చేశారు. ఉదయంలో కాశీ విశ్వనాథ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఇందుకు సంబంధించి ప్రధాని మోడీ 'ఎక్స్'లో ఫొటోలు, వీడియోలు షేర్ చేశారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో పూజలు నిర్వహించి, దేశంలోని పౌరులందరికీ ఆనందం, సుసంపన్నత, ఆరోగ్యకరమైన జీవితం లభించాలని భోలేనాథుడిని ప్రార్థించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. "హర హర మహాదేవ్! కాశీలోని బాబా విశ్వనాథ ఆలయంలో దర్శనం చేసుకుని,పూజలు నిర్వహించే అదృష్టం నాకు లభించింది. ఇక్కడ, దేశంలోని పౌరులందరికీ ఆనందం,సుసంపన్నత, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని భోలేనాథుడిని ప్రార్థిం చాను.అమ్మ అన్నపూర్ణ, అమ్మగంగాదేవి దర్శనం నాకుఅపారమైన మనశ్శాంతిని కలిగించింది. వారి కృపఅందరి లోనూ సానుకూల శక్తిని నింపాలని ఆశిస్తున్నాను!కాశీ ప్రజలకు మరోసారి నావందనాలు అంటూ ఎక్స్‌లో ప్రధాని రాసుకొచ్చారు.

ఇక మంచివాడిగా ఉండబోను..

ట్రంప్ సోషల్ మీడియా 'ట్రూత్'లో పోస్టు

వాషింగ్టన్, ఏప్రిల్ 29: ఇరాన్‌తో చర్చలు ప్రతిష్టంభనవరంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లో అసహనం పెరిగిపో తోంది. చర్చలపరంగా ముందుకురాకపోతే ఇక నుంచి తాను మంచివాడిగా ఉండనని ప్రకటించారు. అంతేకాకుండా రైఫిల్ పట్టుకున్నట్లు ఉన్న ఫొటోను ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఆ దేశానికి ఆయన మరోసారి హెచ్చరిక జారీ చేశారు. చర్చల విషయంలో ఇరాన్ సరిగ్గా వ్యవహరించలేకపో తోందని విమర్శించారు. అణు ఒప్పందం ఎలా చేసుకోవాలో వారికి తెలియడం లేదని అన్నారు. ఈ విషయంలో వారు తెలివిగా వ్యవ హరిస్తే బాగుంటుందని అన్నారు. ఇక మీదట తాను అంత మంచి వాడిగా ఉండనని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెర గడం, అమెరికాఇరాన్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంబన నెలకొన్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వెలువడింది. ఇసా ్లమాబాద్‌లో జరిగిన చర్చలు విఫలం కావడం, హార్ముజ్ జలసంధిలో నౌకలన్నిటినీ అమెరికా దిగ్బంధం చేయడం, విదేశీ నౌకలపైనా చర్యలకు ఉపక్రమించడం వంటి చర్యలతో ఇరాన్ హార్ముజ్‌ను మూసివేసినటు ్లప్రకటించింది. తాజాగా హార్ముజ్‌ను తెరుస్తామని, చర్చలపరంగా తాము సిద్ధమేనని అయితే యుద్ధం వెంటనే విరమించి బలగాలను తరలించాలని, నౌకాశ్రయాల్లో అమెరికా బలగాలు తప్పించాలంటూ మూడు షరతులు పెట్టింది.అణు తయారీపై చర్చలను వాయిదా వేయాలని కూడాచెప్పడంతో అమెరికాకు సుతరామూ ఇష్టంలేదు. స్పష్టమైన అజెండాతో వచ్చేంతవరకూ కాల్పుల విరమణ కొనసాగుతుందని ప్రకటించినట్రంప్ ఈలోపు ఇరాన్ నౌకాశ్రయాలను దిగ్బంధంచేస్తున్నారు. దీనితోఇరాన్ చర్చలకు సుతరామూ ఇష్టపడటం లేదు. అయితే తాజాగా హార్ముజ్‌ను ప్రారంభిస్తామని,యుద్ధవిరమణ పాటించాలంటూ ఇరాన్‌నుంచి కొత్త అజెండా ఎదురయినా ట్రంప్ మాత్రం తన అజెండాపైనే కొనసాగుతున్నారు. అందుకు అనుగుణంగానే బుధవారం ట్రూత్ లో గన్‌తో ఉన్న ఫొటోను పోస్టుచేసి ఇకపై తాను మంచివాడిగా ఉండబోనని స్పష్టంచేయడం గల్ఫ్‌లో మరింత ఉద్రిక్తతలకు తావిస్తోంది.

మళ్లీ మళ్లీ మనం గెలవాలి

>> వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది అత్యున్నత బాధ్యత: లోకేశ్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనేది నినాదాన్ని విధానంగా మార్చుకున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో లోకేశ్ చాలా కీలక పాత్ర పోషించారని, ట్రైనింగ్ క్లాసులు మొదలుకుని కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదని అత్యున్నత బాధ్యత అని చంద్రబాబు తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ లో మనం బలం పెరగాలని, 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలని తెలిపారు. సీనియారిటీ, సిన్సియారిటీ, సోషల్ ఇంజినీరింగ్ తో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కేంద్రమంత్రి అయిన రామ్మోహన్ నాయుడు కార్యకర్త స్థానంలో కింద కూర్చుంటే, కార్యకర్త స్థాయి నుంచి పొలిట్ బ్యూరోకి వచ్చిన వారు వేదికపై కూర్చోవటం పార్టీ ఘనతగా చంద్రబాబు అభివర్ణించారు. కార్యకర్తలు పడ్డ కష్టాలు గుర్తున్నాయి: సీనియర్లను గౌరవిస్తూ, కొత్తవారికి అవకాశాలు ఇస్తూ కష్టపడిన వారికి కమిటీల్లో చోటిచ్చామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 4 దశాబ్దాల నుంచి కమిటీలపై కసరత్తు చేశానని కానీ ఇంత కసరత్తు ఎప్పుడూ చేయలేదని తెలిపారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారని, ఎవ్వరికీ తలవంచరని అన్నారు. మహిళలకు ఎక్కువగా అవకాశాలిచ్చామని అలానే చదువుకున్న వారికి మంత్రి పదవులిచ్చి ప్రొత్సహించామని తెలిపారు. రామ్మోహన్నాయుడు, శబరి, రాజేష్ వంటి వారిని జాతీయ ఉపాధ్యక్షులుగా చేసుకున్నామన్నారు. 2024కు ముందున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసన్న చంద్రబాబు ప్రతి ఘటనా ప్రతి ఒక్కరి పోరాటం తనకు గుర్తుందని అలానే కార్యకర్తలు పడ్డ కష్టాలు తనకు గుర్తున్నాయని చంద్రబాబు అన్నారు.

నేను పవన్ చక్కగా ఉంటున్నాం: ఈ మధ్య కొన్ని సంఘటనలు జరిగాయని వాటి గురించి తాను చాలా బాధపడ్డానని చంద్రబాబు అన్నారు. నేతలు, కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. తానుపవన్ కల్యాణ్ చక్కగా ఉంటున్నామని మంచి రిలేషన్ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇదే క్షేత్ర స్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంకేంద్రానికి గ్యాప్ లేదు, రాకూడదని స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పని చేయడం పార్టీ మూల సిద్ధాంతమన్నారు. ప్రజలతో సౌమ్యంగా ఉంటూ అందుబాటులో ఉండాలని నేతలకు సూచించారు.

ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు: ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అలానే నీటి భద్రత కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసి, రైతులకు నీరందిస్తున్నామన్నారు. విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్దరించామని ప్రజలపై ట్రూ అప్ ఛార్జీ భారం పడకుండా భరిస్తున్నామన్నారు. కరెంట్ ఛార్జీల పెంచబోమని ఇప్పటికే ప్రకటించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. గతేడాది 30 పైసలు తగ్గించాం, మరో 30 పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. కనెక్టివిటీ పెరిగేలా పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు పూర్తి చేసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

లోకేష్ బాధ్యతలు

>> 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమం నుంచి శిక్షణా తరగతుల వరకు అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి లోకేశ్ కృషే కారణం. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ అనే అత్యున్నత బాధ్యతను అప్పగించాం. ఇది పదవి కాదు, బాధ్యత" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు నారా లోకేష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆత్మసాక్షిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు నారా లోకేష్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.ఇక 44 ఏళ్ళ టీడీపీ చరిత్రలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తాజాగానే ఏర్పాటు చేసారు.పార్టీ వ్యవహారాలు,సీఎం విధుల నిర్వహణ తదితరంశాల్లో కొంత భారం తగ్గించుకునేందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు.పార్టీ నిర్వహణ, రాష్ట్ర సంక్షేమం కార్యనిర్వహణలో ఆర్థిక భారం,పని వత్తిడి తగ్గాల్సి అవసరాన్ని తాము గుర్తించినట్లు సీఎం తన ప్రసంగంలోనే స్పష్టం చేసారు.

అనంతబాబు బెయిల్ రద్దు పిటిషన్ వాయిదా

కాకినాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ అనంత బాబు కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనంతబాబు బెయిల్ రద్దు పిటిషన్ వాయిదా పడింది. రెగ్యులర్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ ప్రభుత్వ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు బాధిత కుటుంబం తరపున రాజమండ్రి స్పెషల్ కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. నిందితుడు తరఫున న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు.

ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ కేసును ఫర్దర్ ఆర్డర్స్ కోసం ఆరవ తారీఖుకు వాయిదా వేశారు.ఇక సాక్షులను బెదిరించి వారికి నగదు చెల్లింపు ల కేసులో అరెస్టయిన నిందితుడు తరఫున న్యాయవాదులు రాజమండ్రి జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై ఎల్లుండి వాదనలు వింటామని జిల్లా కోర్టు న్యాయమూర్తి తెలిపారు. అదేవిధంగా, అనంతబాబును పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, నిందితుడు ఎక్కడ అరెస్టయ్యాడో అక్కడి కోర్టులోనే పోలీస్ కస్టడీ పిటిషన్ వేయాలని న్యాయమూర్తి సూచించారు. ఈ మేరకు ఈ నెల 30వ తేదీన కాకినాడ మొబైల్ కోర్టులో పోలీసులు పోలీస్ కస్టడీ పిటిషన్ దాఖలు చేయనున్నారు.

25% పెంపు

>> న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలి పారు.హైకోర్టు ఏజీపీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం మొత్తం రూ. 44,000 నుండి రూ.55,000 కు పెంచుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.వీరితోపాటు జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న జీపీలు, ఏజీపీలకు కూడా వేతనాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా సిఎం ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.రాష్ట్రంలో 86 మంది దాకా ఏజీపీలు ఉన్నారని, వారి గౌరవ వేతనం పెంపుతో ప్రభుత్వం పై సంవత్సరానికి రూ. 1,13,52,000/ అదనపు భారం పడుతుందని మంత్రి తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లా ఆఫీసర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పెంపుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ వేతనం పెంపుదలకు కృషి చేసిన న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవిని అభినందిస్తూ జిల్లా కోర్టుల్లో జీపీలు, ఏజీపీలకు కూడా గౌరవ వేతనం పెంపుదలను వర్తింప చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

బెంగాల్‌లో ఎన్డీయే!

>> పశ్చిమబెంగాల్:	బిజెపి	టిఎంసి	కాంగ్రెస్	ఇతరులు
మ్యాట్రిజ్	146-161	125-140		6-10
పిమార్క్	150-175	118-138		2-6
జెవిసి	138-159	131-152		0-2

అసోం	బిజెపి	కాంగ్రెస్	ఎఎస్ఎం	ఇతరులు
యాక్సిస్ మై ఇండియా	88-100	24-36		0-3
జెవిసి ఎగ్జిట్‌పోల్	88-101	23-33	--	2-5
మ్యాట్రిజ్	85-95	25-32	--	6-12

కేరళ	ఎల్‌డిఎఫ్	యుడిఎఫ్	బిజెపి	ఇతరులు
యాక్సిస్‌మై ఇండియా	49-62	78-90	0-3	--
పీపుల్స్ పల్స్	55-65	75-85	0-3	
పీమార్క్	62-69	72-79	0-3	
మ్యాట్రిజ్	60-65	70-75	3-5	

తమిళనాడు	డిఎంకె	ఎఐడిఎంకె	టివికె	ఇతరులు
పిమార్క్	125-145	65-85	16-26	1-6
మ్యాట్రిజ్	122-132	87-110	10-12	0-6
పీపుల్స్ పల్స్	125-145	65-80	18-24	2-6

పుదుచ్చేరి	ఎన్నార్సీబిజెపి	కాంగ్రెస్	డిఎంకె	టివికె ఇతరులు
చాణక్య స్ట్రాటజీస్	17-20	9-13	0-1	00
యాక్సిస్ మై ఇండియా	16-20	6-8	00	3-7
జెవిసి	15-17	11-13	1-2	00

బెంగాల్‌లో రెండో విడత ఉద్రిక్తం

>> గంటలకు 91.66శాతం నమోదుకాగా చివరికి 92.47శాతం జరిగిందని ప్రకటించారు. మొదటి విడత పోలింగ్‌లో 93.19శాతం నమోదయినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు. 93.24శాతం ఓటింగ్ జరిగింది. పురుషులు 91.74 శాతం నమోదయినట్లు తేలింది. 2011 నుంచి భవానిపూర్‌సీటు టిఎంసికి పట్టుగా ఉంది. ఇపుడు సువేందు అధికారి కూడా ఇక్కడపోటీచేస్తుండటంతో అందరి దృష్టి ఈ స్థానంపైనే పడింది. గత ఎన్నికల్లో ఈ 42 స్థానాల్లో 123 సీట్లు టిఎంసి, బిజెపి 18, వామపక్షాలు ఒకస్థానం గెలుచుకున్నాయి. రెండో విడతలో అధికంగా గ్రామీణప్రాంతంలోనే జరిగాయి. పూర్బ బర్ధమాన్‌లో 93.39శాతం, హుగ్లీలో 91.41శాతం, దక్షిణ24 పరగణాల్లో 91.45శాతం, ఉత్తర 24 పరగణాల్లో 91.39శాతం, నదియాలో 91.35శాతం పోలింగ్ జరిగినట్లు తేలింది. బెంగాల్ షిఇఒ మనోజ్ అగర్వాల్‌మాట్లాడుతూ ఈవిఎంలు ట్యాంపరింగ్ జరిగాయన్న ఆరోపణలున్నచోట్ల రీపోలింగ్ నిర్వహిస్తామని ప్రకటించారు. మొత్తం 3.21 కోట్లమంది ఓటర్లు రెండో విడత పోలింగ్‌లోపాల్గొననట్లు తేలింది. రెండోవిడత ముగిసిన తర్వాత మొత్తం 2926మందిప ఓటీచేస్తున్న అభ్యర్థుల జాతకాలున్న ఈవీఎంలకు సీళ్లుపడ్డాయి. ఓటర్ల ప్రత్యేక రివిజన్‌లో 90 లక్షలమంది ఓటర్లను తొలగించారు. ప్రస్తుతంమొత్తం ఓటర్లు 6.81 కోట్లమంది ఉన్నారు. మే 4వ తేదీ ఓట్లలెక్కింపుజరుగుతుంది. మొత్తం 77 ఈవీఎంలు ట్యాంపరింగ్‌కేసులు నమోదయ్యాయని, మే రెండోతేదీ రీపోలింగ్ ఉంటుందని సిఇఒ మనోజ్‌కుమార్ అగర్వాల్ తెలిపారు.

అందుబాటులో పెట్రోలు

>> వాహనదారులు ప్రస్తుతం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంకుల వద్ద సాధారణ స్థితి నెలకొని ఉంది. అధికారులు చేపట్టిన చర్యల భాగంగా సమస్య సద్దుమణిగిందని స్థానికులు తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా.గుంటూరు.పల్నాడు,మార్కాపురం,అనంతరం జిల్లాలోని పెట్రోలు బంకుల్లో విరివిగానే డీజిల్ దొరుకుతుందని వినియోగదారుల సమాచారం.నెల్లూరు,చిత్తూరులోకొన్ని బంకుల్లో డీజిల్ లభ్యం కావడం లేదంటున్నారు. ఈ 3 జిల్లాల్లో మూతపడిన బంకులకు స్టాక్ సరఫరా కోసం అధికారులు చర్యలు చేపట్టారు. పెట్రోలు బంకుల వద్ద పరిస్థితులను పోలీసులు,సివిల్ సప్లయిస్ అధికారులు తనిఖీ చేస్తున్నారు.

దంపతుల దారుణ హత్య

>>వ్యక్తి కత్తితో వారి ఇంట్లోకి చొరబడ్డాడు. నిద్రపోతున్న వారిపై పగతో విచక్షణారహితంగా దాడి చేయడంతో, తల మరియు మెడ భాగాల్లో తీవ్ర గాయాలై ఆ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నిందితుడు తన కుటుంబ సభ్యుల వరుస అనారోగ్యాలకు ఈ దంపతుల మంత్రతంత్రాలే కారణమని మనసులో పగ పెంచుకుని, పథకం ప్రకారమే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు తెలు స్తోంది. ఈ దారుణ హత్యలతో ఆ దంపతుల పిల్లలు అనాథలయ్యారు. వివాహమైన కుమార్తె సుజాతతో పాటు,ఇంకా లోకం తెలియని 16 ఏళ్ల కిసాయి, 8ఏళ్ల రామరాజు కళ్లముందే తల్లిదండ్రులు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉండటం చూసి తల్లడిల్లిపోతున్నారు. ఆ చిన్నారుల రోదనలు గ్రామస్తులను కన్నీటి పర్యంతం చేశాయి. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. హత్య అనంతరం పరారైన నిందితుడు తోటయ్య కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రశాంతంగా ఉండే గ్రామంలో ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ రక్తపాతం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. అక్షరాస్యత కలిగిన ఈ కాలంలో కూడా అజ్ఞానం, మూఢనమ్మకాలు ప్రాణాలను బలి తీసుకోవడం పట్ల జిల్లావ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. అవగాహన లోపం ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో ఈ చిన్న రాజాపురం విషాద ఘటన మరోసారి స్పష్టం చేసింది.

భార్యభర్తల బలవన్మరణం

అనాధగా మిగిలిన 13 నెలల పసికందు

వేటపాలెం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: రామన్నపేట గ్రామం రావూరుపేట పరిధిలోని ఆర్యవైశ్య వీధిలో భార్యాభర్తలు ఆత్మహత్యలు సంచలనంగా మారింది. బుధవారం మధ్యాహ్నం మాజేటి ప్రభాకర్(33), పార్వతి(24) ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలు పార్వతి మధ్యాహ్నం 12.30గంటల సమయంలో పక్క ఇంటి వాళ్లకు తమ పాప మాన్వితను చూడమని అప్పగించినట్లు సమాచారం. మృతుడు ప్రభాకర్ ఎంబీఏ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు.

ఆత్మహత్యకు పాల్పడడానికి ముందు ప్రభాకర్ అతని సోదరుని మీ సేవ కేంద్రానికి వెళ్లి వచ్చినట్లుగా చెబుతున్నారు. మూడున్నర గంటల సమయంలో సోదరుడు సుధాకర్ ఇంటికి వచ్చి చూడగా ప్రభాకర్ బాత్రూంలో, ప్రభాకర్ భార్య బెడ్ రూమ్‌లో చీరతో ఉరివేసుకుని ఉండటాన్ని గమనించి బంధువులకు చెప్పడంతో విషయం బహి ర్గతమైంది. సమాచారం తెలుసుకున్న వేటపాలెం పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతులుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదమరిచి నిద్రిస్తున్న 13 నెలల పాప మాన్విత చూసి స్థానికులు కన్నీపర్యంతమయ్యారు.

పూడి శ్రీహరి అరెస్ట్

>> డైరెక్టర్ వినోద్‌కుమార్ మూర్తి ఫిర్యాదు మేరకు కుప్పం పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ఇదివరకే పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు అరెస్ట్ చేసి కుప్పం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి శ్రీహరికి ఈనెల16న బెయిల్ మంజూరు చేశారు. తదనంతరం ఇదే కేసు విషయంగా కుప్పం పోలీసులు హైకోర్టులో అప్పీల్ చేయగా హైకోర్టు కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో పూడి శ్రీహరి సుప్రీ ంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా హైకోర్టు ఉత్తరు ్వలపై స్టే ఇచ్చేందుకు సుప్రీ ంకోర్టు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో పూడి శ్రీహరిని కుప్పం పోలీసులు మరోమారు అదుపులో తీసుకుని విచారణ చేపట్టారు.

తెలంగాణ టెన్త్‌లో 95.15 శాతం ఉత్తీర్ణత

గత ఏడాది కంటే పెరిగిన పాస్ పర్సంటేజ్

ములుగు ఫస్ట్.. హైదరాబాద్ లాస్ట్

జూన్ 5 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

నేటి నుంచి మే 14 వరకు ఫీజు చెల్లించడానికి గడువు

ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 29: తెలంగాణ రాష్ట్రంలో మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. పరీక్షలకు హాజరైన వారిలో 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 5 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సి ఫలితాలను బుధవారం ఎస్‌సీఈఆర్‌టీ క్యాంపస్‌లోని గోదావరి ఆడిటోరియంలో ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్, ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ పివి శ్రీహరి పాల్గొన్నారు. ఫలితాలను విడుదల చేసిన అనంతరం కె కేశవరావు మాట్లాడుతూ.. 10వ తరగతిలో ఉతీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



బుధవారం తెలంగాణ పది ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు

భవిష్యత్‌లో మంచి కోర్సును ఎంచుకొని, లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఎస్ఎస్‌సి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 94.07 శాతం పాసయ్యారు. పరీక్షలకు 5,28,309 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా వారిలో 5,26,166 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 4,97,312 మంది పాసయ్యారు. ఎగ్జామ్స్ రాసిన వారిలో 95.15 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పాస్ పర్సంటేజ్ పెరిగింది. గత ఏడాది 92.78 శాతం ఉత్తీర్ణత శాతం ఉండగా.. ఈ ఏడాది అదికాస్త 95.15 శాతానికి పెరిగింది. మార్చి నుంచి ఏప్రిల్ వరకు జరిగిన పరీక్షలకు 5,28,309 మంది నమోదు చేసుకోగా వారిలో 5,26,166 మంది హాజరయ్యారు. వారిలో 5,16,815 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, 9351 మంది ఒకసారి ఫెయిలైన విద్యార్థులున్నారు. పాసైన వారిలో 4,91,774 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా 5,538 మంది ఒకసారి ఫెయిలైన వారున్నారు.

ములుగు ఫస్ట్.. హైదరాబాద్ లాస్ట్: ఎస్ఎస్‌సి ఫలితాల్లో ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, ప్రభుత్వ పాఠశాలల్లో 86.18 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 93.53 శాతం,మోడల్ స్కూల్స్‌లో 97.83 శాతం, కేజీబీవీ పాఠశాలల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రైవేటు పాఠశాలల్లో 95.81 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆరుప్రైవేటు పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత సాధిం చాయి. ఈ ఏడాది మొత్తం 75,731 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా వాటిల్లో 2,065 జిల్లా పరిషత్ పాఠశాలలు, 65 ప్రభుత్వ పాఠశాలలు,83 మోడల్ స్కూల్స్,290 కేజీబీవీలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మీడియంల వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతంతో ఉత్తీర్ణత సాధించగా, తెలుగు మీడియంలో 89.14 శాతం మంది, ఉర్దూ మీడియంలో 86.71 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో విద్యాశాఖ

ఈ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా విద్యార్థులకు గ్రేడ్లు కాకుండా, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే సదుపాయాన్ని కల్పించారు. తమ ఫలితాలను పొందాలనుకునే వారు 80969 58096 అనే వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపి ఎస్ఎస్‌సి రిజల్ట్స్ అని మెసేజ్ పంపితే చాలు ఫలితాలు వస్తాయి. వాట్సాప్‌తో పాటు అధికారిక వెబ్‌సైట్లలో కూడా విద్యార్థులు తమ మార్కుల మెమోలను చూసుకోవచ్చని అధికారులు ప్రకటించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 5 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనుండగా.. నేటి(గురువారం- ఏప్రిల్30) నుంచి మే 14 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు.

వారం - వర్జ్యం

30-04-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, భరణి కార్తె
చతుర్దశి రా.9.14
చిత్త రా.2.17
వర్జ్యం : ఉ.8.57-ఉ.10.41
దు.ఉ.9.57-ఉ.10.48,
2) మ.3.03-3.54
రాహుకాలం - మ.1.30-3.00

వార్తాఫలం

మేషం:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. మిత్రులను కలుస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

వృషభం:ఫలితాన్ని ఆశించకుండా కృషిచేసి మంచి ఫలితాలు సాధిస్తారు. తనఖా వస్తువులు విడిపిస్తారు.వస్త్ర లాభం.

మిథునం: రాజకీయ రంగంలోని వారికి అనుకూలంగా వుంది. ఆదాయ మార్గాలు మెరుగుపరుతాయి. బంధువుల కలయిక.

కర్కాటకం: చేపట్టిన కార్యక్రమాలలో విజయంసాధిస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

సింహం: దూరప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుకుంటారు. ఉద్యోగులకు పదోన్నతులు వుంటాయి.

కన్య :విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. నూతన విద్యావకాశాలు కలవు.

తుల: పొదుపు పథకాలలో వైఫల్యం చెందుతారు. టెక్నికల్ రంగంలోని వారికి అనుకూలంగా వుంది. వాహనసౌఖ్యం.

వృశ్చికం: శుభకార్యాలు ముడిపడతాయి. ఉపయుక్తమైన చర్యలు చోటు చేసుకుంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

ధనుస్సు: ధర్మమార్గంలో పయనిస్తారనే ఖ్యాతి లభిస్తుంది. సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

మకరం:ఇంటిలో పండుగ వాతావరణం నెలకొనివుంటుంది. ఎదురుచూడని అవకాశాలు లభిస్తాయి.

కుంభం: సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

మీనం: ఫైనాన్స్ రంగంలోని వారు కాస్త జాగ్రత్తగా మెలగడం చెప్పదగినది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-4Ap3exHMNWJQERP.qxd:30-4Ap3exHMNWJQERP.qxd 1/1/02 7:08 AM Page 1

డిసెంబర్‌లోగా అన్ని సేవలు ఆన్‌లైన్

శరవేగంగా డ్రోన్‌సిటీ మొదటి దశ పనులు
శాటిలైట్ సమాచారం వినియోగించుకునేలా కార్యాచరణ
ఆర్టీజీ సమీక్షలో సిఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ శాఖలు అందిస్తున్న అన్ని సేవలు ఈ ఏడాది డిసెంబర్ నాటికల్లా ఆన్‌లైన్‌లో అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలు తీసుకు వస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని ఉండదని చెప్పారు. ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మన మిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 లక్షల మంది 1.78 కోట్ల సేవలుపొందారని ఈసందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామని సీఎంకు తెలిపారు. ఇప్పటి వరకూ 24 లక్షల మందికి పైగా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఎలా పొందాలో అవగాహన కల్పించామని చెప్పారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ఫేజ్ 1 అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని... ఇప్పటికే ప్లాంట్లు నెలకొల్పేందుకు ముందు కొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారైం దని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం... ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

సిసి కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు...

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమేరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు... మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు.

అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించా లని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను విని యోగించు కునేలా కార్యాచరణ చేపట్టాలని అధి కారులకు సీఎం నిర్దేశించారు. శాటిలైట్ సమాచా రాన్ని ఆర్టీజీఎస్‌కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు.

ఇటీవల తిరుమలతిరు పతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మం టలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని... అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

పామర్రులో ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఏప్రిల్ 29, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మే 1వతేదీ కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈమేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ఏర్పాట్లను కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ బుధవారం ఉదయం పరిశీలించారు. పమిడిముక్కల మండలంలో కపిలేశ్వరపురం గ్రామంలో హెలిప్యాడ్, బారికేడ్లను పరిశీలించారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులకు వేచి ఉండేందుకు హెలిప్యాడ్ సమీపంలో షామియానా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పమిడిముక్కల గ్రామంలో ప్రజావేదిక నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పనుల్లో వేగం పెరగాలని అప్రోచ్ రహదారిని నిర్మించాలని ఆదేశించారు. భవననిర్మాణ కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖీ కార్యక్రమం ఉన్నందున ఇందులో పాల్గొనే కార్మికుల జాబితా సిద్దం చేయాలన్నారు. ప్రజావేదికపై సియంతోపాటు కూర్చునే లబ్దిదారుల పేర్లు ఖరారు చేయాలని, వీరంకిలాకులోని ఎన్‌టిఆర్ కాలనీలో పించన్ పంపిణీ చేసే లబ్దిదారుల జాబితాను సిద్దం చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజావేదిక వద్ద ప్రజలకు తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ వైద్యభీమా కమీషనర్ ఆంజనేయులు, ఉయ్యూరు ఇన్‌చార్జి ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసాని చంద్రబాబు

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

విజయవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచిం చారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్‌చేసి డబ్బులు వసూలు చేస్తా రని తెలిపారు. ఇలాంటి మోసా లపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్ర!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతు న్నారు. పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ వీడియో కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజ్ఞాత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీలు ఎప్పటికీ షేర్ చేయకండి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించండి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. స్మార్ట్‌గా ఉండండి, సురక్షితంగా ఉండండి. ఒక్క క్లిక్ మీ భవిష్యత్తును మార్చొచ్చు. జాగ్రత్తగా ఆలోచించండి అని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

ఎక్స్‌ప్రెస్‌లో అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం
ఎపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. బుధవారం ఈ ఘటనలో బాధిత మహిళకు రాయపాటి శైలజ వీడియో కాల్ చేసి.. ఫోన్‌లో పరామర్శించారు. న్యాయం చేస్తామని ఈ సందర్భంగా బాధితురాలికి రాయపాటి శైలజ హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను రాయపాటి శైలజ బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లా రెంటచింతలకు చెందిన దంపతులు ఉపాధి నిమిత్తం విశాఖపట్నంలో నివసిస్తున్నారు. గత ఆదివారం సాయంత్రం వివాహిత విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించింది. గుర్తు తెలియని వ్యక్తి జనరల్ బోగిలో ఉన్న ఆమెను ఏసీ బోగిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాధిత మహిళ.. రెంటచింతల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వైద్య పరీక్షల నిమిత్తం ఆమెను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ అత్యాచార ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ అత్యాచార ఘటన బహిర్గతం కావడంతో ఈ ఘటనపై రెంటచింతల పోలీసులతో మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మాట్లాడారు. నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని పోలీసులకు రాయపాటి శైలజ సూచించారు.

లిక్కర్ నిందితుల అరెస్టుపై మధ్యంతర ఉత్తర్వులు జారీ

విజయవాడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ లిక్కరు స్కామ్ కేసులో నిందితులు ధనుంజయరెడ్డి, కృష్ణ మోహన్‌రెడ్డి గోవిందప్ప అరెస్టు చేయకుండా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను జూన్ 24 వరకు ఏపీ హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప పిటిషనులపై విచారణ సందర్భంతో వారి అరెస్ట్‌పై ఉన్న మధ్యంతర ఉత్తర్వులు రద్దు చేయాలని సిట్ తరుపున న్యాయవాదులు వాదించారు. నిందితుల న్యాయవాదులు ధర్మాసనం ముందు తమ వాదనలు విన్పించారు. ఈ క్రమంలో పిటిషన్లపై మే 6లోగా కౌంటర్లు దాఖలు చేయాలని సిట్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేసు విచారణను వాయిదా వేసింది.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ సుబ్రమణ్యం

జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం
తండ్రి కొడుకులు దుర్మణం

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా.. జూపాడుబంగ్లా వద్ద జాతీయ రహదారి-340సి పై బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తండ్రి కొడుకులు మ ృతిచెందారు. పాములపాడు మండల రుద్రవరం గ్రామం నుంచి మోటర్‌సైకిల్‌పై తండ్రి రంగన్న అలియాస్ రాజేష్(38) కొడుకు విశ్వక్‌రాణలు బ్రహ్మణకొట్కూరుకు వెళ్లుతున్నారు. అతివేగంగా వెళుతున్న మోటర్ సైకిల్ అదుపు తప్పి డివెడర్‌ను డీకొంది. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకులకు గొంతులకు డివైడర్ రేకు కోసుకుకోవడంతో వారిద్దరు అక్కడక్కడే మ ృతి చెందారు. వేగంగా వెళుతున్న మోటర్ సైకిల్ 100 మీటర్ల దూరంలో రోడ్డుపై పడిపోయింది. సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మల్లికార్జునలు ఘటనా స్థలం వద్దకు వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని, శవాలను పోస్టుమార్టమ్ నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

భోగాపురం (విజయనగరం జిల్లా) ఏప్రిల్ 29 ప్రభాతవార్త : భోగాపురం గ్రామంలో కస్తూరిబా పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని మోటార్ సైకిల్‌పై వచ్చి బలంగా గుద్దడంతో ప్రమాదం జరిగిన స్థలంలోనే ముగ్గురు వ్యక్తులు మరణించిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన వ్యక్తులు సంచాన సాయికుమార్(23), లావేటి చిన్నమ్ములు(48), చిట్టివలస రుత్విక(4) ఉగాది గ్రామం నుంచి బుధవారం ఉదయం సింహాచలం దర్శనంకి బయలుదేరి దర్శనం అనంతరం భోగాపురం సమీపంలో కస్తూరిబా పాఠశాల సమీపంలో జాతీయ రహదారి పై ఎదుట ప్రయాణిస్తున్న లారీని బలంగా మోటార్ సైకిల్‌తో ఢీకొట్టడంతో సంఘటన స్థలం వద్దనే ముగ్గురు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే విజయనగరం జిల్లా ఏఎస్పి సౌమ్య లత మరియు డిఎస్పి గురుమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం ఏవిధంగా జరిగిందో పరిశీలించి విచారణ చేపడుతున్నట్టు తెలిపారు. స్థానికంగా ఉన్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి జాతీయ రహదారికి వాహన చోదకులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చేశారు. స్థానిక సిఐ దుర్గాప్రసాద్, ఎస్ఐలు పాపారావు, సూర్య కుమారి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి జరగడానికి గల కారణాలు తెలుసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిఐ దుర్గాప్రసాద్

ఆనందోత్సాహాలతో భాష్యం విద్యార్థులు

తెలంగాణ 10వ తరగతి 2026 ఫలితాలలో భాష్యం హైదరాబాద్ విజయభేరి..

గుంటూరు విద్య ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తెలంగాణ 10వ తరగతి 2026 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారని భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ తెలిపారు. బుధవారం ఎస్.ఆర్.నగర్‌లోని భాష్యం క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో సాకేత్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ 10వ తరగతి ఫలితాలలో భాష్యం హైదరాబాద్ విద్యార్థులు పి.శృతి, ఆర్.గుణసాయి శరణ్‌రెడ్డిలు 600కి 595 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. వి.ఎస్.ఎన్.శరజు 594, కె.ఎల్.డి.వి. అనూరాధ 594, కె.హనీషా 594, డి.గగన హంస 593, యు.వి.లిఖిత్ 593, ఆరోహిశర్మ 593 వంటి మార్కులతో పాటు 580 ఆ పైగా మార్కులను 203 మంది, 570 ఆ పైగా 434, 550 ఆ పైగా 974, 500 ఆ పైగా 1934 మంది విద్యార్థులు సాధించారన్నారు. భాష్యం విద్యార్థులు 520 మార్కుల యావరేజ్‌ను సాధించి భాష్యం విద్యాసంస్థలకు గర్వకారణంగా నిలిచారన్నారు. మ్యాథ్స్ 90 ఆపైగా సాధించిన విద్యార్థులు 1500, సైన్స్‌లో 90 ఆపైగా సాధించిన విద్యార్థులు 1331 మంది అని తెలిపారు. విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే ఇలాంటి అద్భుత విజయాలు సాధించడం జరిగిందన్నారు. విద్యా విధానంలో సమగ్ర ప్రణాళికలతో భాష్యం జైత్రయాత్ర ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, హైదరాబాద్ సీఈఓ చైతన్యలు అభినందించారు. కార్యక్రమంలో హైదరాబాద్ భాష్యం జోనల్ హెడ్స్ బి.అంకమ్మరావు, శిరీష, మార్కండేయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

ఇథనాల్ ఉత్పత్తికి మంచినీటి గండం..!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ప్రస్తుతం ప్రపంచ దేశాల్ని పశ్చిమాసియా యుద్ధం కారణంగా చమురు కొరతపట్టి పీడిస్తోంది. ఇండియా ఇదే పరిస్థితిలో ఉంది. అందుకే, భవిష్యత్తులో చమురు కొరతను ఎదుర్కొనేందుకు భారతీయ వాహనదారులు పెట్రోల్‌లో ఇథనాల్ కలపాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకోసం అవసరమైన ఇథనాల్‌ను భారీ స్థాయిలో ఉత్పత్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇథనాల్ ఉత్పత్తి చేయాలంటే భారీగా నీళ్లు అవసరం. ఒక లీటర్ ఇథనాల్ తయారు చేయడానికి పది వేల లీటర్ల నీళ్లు అవసరం. ఎందుకంటే ఇథనాల్ ఉత్పత్తి చేయాలంటే చెరుకు, జొన్న, వరి అవసరం. ఈ పంటలకు భారీగా నీళ్లు అవసరం. ఇండియాలో ఇథనాల్ ఉత్పత్తి సామర్థం 1,822 కోట్ల లీటర్లు. ఈ స్థాయిలో ఇథనాల్ ఉత్పత్తి కావాలంటే జొన్న, వరి, చెరుకు పంటలు అధిక స్థాయిలో ఉత్పత్తి కావాలి. ఈ పంటలకు ఇతర పంటలతో పోలిస్తే ఎక్కువ సాగునీరు అవసరం. కేంద్రం గనుక ఇథనాల్‌ను అధికంగా ఉత్పత్తి చేయాలని భావిస్తే దీనికి అనుగుణమైన పంటల సాగును ప్రోత్సహించాలి. దీనివల్ల దేశంలో సాగునీటి కొరత ఇంకా పెరుగుతుందని నిపుణులు అంటున్నారు.

సాధారణ పరిస్థితులకు పెట్రోల్ డీజిల్ లభ్యత

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా తీవ్రంగా కనిపించిన పెట్రోల్, డీజిల్ కొరత ప్రభావం క్రమంగా బుధవారం ఉదయానికి తగ్గుముఖం పట్టింది. ప్రధానంగా తిరుపతి నగరం లో పెట్రోల్ బంకుల వద్ద పరిస్థితి సాధారణ స్థితి కనిపించింది. గత రెండురోజులుగా బంకుల వద్ద కిలోమీటర్ల మేర కనిపించిన వాహనాల క్యూలు ఇప్పుడు గణనీయంగా తగ్గాయి. ఇప్పటికే ఆయిల్ కంపెనీలు అదనపు ట్యాంకర్ల ద్వారా ఇంధన సరఫరాను పెంచడంతో తిరుపతి చిత్తూరు జిల్లాల్లో పరిస్థితి మెరుగుపడుతోంది. పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిపోవడంతో వాహనదారులు ఊరట చెందుతున్నారు. రెండు రోజులుగా నాలుగు చక్రాల వాహనాలకు వెయ్యిరూపాయల వరకు మాత్రమే పెట్రోల్ ఇచ్చే పరిమితి ఉండగా, ఈరోజు దానిని రెండువేల రూపాయలకు పెంచారు. ద్విచక్రవాహనాలకు రూ. 500 వరకు ఇంధ నం అందిస్తున్నారు. నిన్నటి వరకు గంటన్నరకు పైగా క్యూలో నిలబడి పెట్రోల్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండగా, బుధవారం సాయంత్రానికి 10నిమిషాల్లోనే ఇంధనం లభిస్తోందని వాహనదారులు చెబుతున్నారు. జిల్లాలో పెట్రోల్ బంకుల వద్ద ఇంధన సరఫరా సాధారణ స్థితికి చేరుకుంటోందని అధికారులు తెలిపారు. బంకుల వద్ద నో స్టాక్ బోర్డ్స్ లేకుండా చూడాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

ఖాళీగా మారిన పెట్రోల్‌బంకు

మొత్తానికి పెట్రోల్, డీజిల్ కొరతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఇప్పుడు కొంత ఊరట లభించింది. రానున్న రోజుల్లో సరఫరా పూర్తి గా సాధారణ స్థితికి చేరుతుందని అధికారులు భావిస్తున్నారు.

తిరుమల సమాచారం

వేసవిసెలవులతో భారీగా కొనసాగుతున్న భక్తులు
-వెంకన్న దర్శనానికి 18 గంటలు

తిరుమలలో దైవదర్శనానికి క్యూలో నిలబడిన భక్తులు

తిరుమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:

వేసవి సెలవులు మొదలవడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా కొనసాగుతున్నారు. వారంరోజులుగా తిరుమలలో భక్తులరద్దీ విపరీతంగా ఉంది. టిటిడి అధికారులు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసి వీలైనంత త్వరగా దర్శనం చేయించేందుకు చూస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ లోకనాథం, ఏవిఎస్ఒ రాజశేఖర్ ఆలయం లో తోపులాట లేకుండా క్యూలైన్ల నిర్వహణ చేస్తున్నారు. వారంరోజులుగా తిరుమల భక్తజన సంద్రం గానే మారింది. బుధవారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండి పోయి భక్తులు వెలుపల బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి 18 గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడు గంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 42 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 25 వేల మంది భక్తులు అర్ధరాత్రి వరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, టీ, కాఫీ, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తున్నారు.

అటకెక్కిన పరకామణి కేసు

హుండీని లెక్కిస్తున్న దేవాదాయ సిబ్బంది

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:

మూడు సంవత్సరాల కిందట తిరుమల పరకామణిలో విదేశీ కరెన్సీ చోరీ జరిగిన కేసులో జరిగిన పరిణామలన్నిటిపై పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు అంశాలు ఏమయ్యాయనేది విస్మయం కలిగిస్తోంది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో సిఐడి, ఎసిబి, ఐటి విభాగాలు ఎఫ్‌ఐఆర్ నమోదు అయినప్పటి నుండి ఆ తరువాత చోటుచేసుకున్న అంశాలపై, లోక్‌అదాలత్‌లో రాజీచేసుకోవడం వరకు అన్ని కోణాల్లోనూ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టింది. నిందితుడు ఆస్తులపై దర్యాప్తుకు అవినీతినిరోధకశాఖ(ఎసిబి)డిజికి ఆదేశాలిచ్చింది. ఈ కేసుతో సంబంధం ఉన్న గత టిటిడి ఛైర్మన్, అధికారులు, పోలీసు అధికారులతోబాటు లోక్‌అదాలత్‌లో పరకామణికేసు రాజీచేసిన న్యాయ మూర్తిపైనా చర్యలు చేపట్టాలని హైకోర్టు సూచించడంతో గత ఏడాది సంచలనంగా మారింది. అత్యవసరంగా సిబిసిఐడితో విచారణకు ఆదేశించడంతో పరకామణి చోరీ వ్యవహారంలో "పెద్ద"లుగా వ్యవహరించి చేతివాటం చూపిన వారికి, అధికారులకు చెమటలు పట్టాయి. అయితే ఈ కేసులో ఏమి జరిగిందనేది మాత్రం వెలుగులోకి రాలేదు. 2023లో పరకామణి చోరీ కేసులో తిరుమల వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత లోక్‌అదాలత్‌తో రాజీకి ప్రోత్సహించడం వంటివి సంచలనం కలిగించాయి. అయితే ఈ కేసు దర్యాప్తు మాత్రం ఏమైందనేది టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది.

పారిశ్రామిక ప్రాధాన్యత రంగాల మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి జెసి గోవిందరావు

-తిరుపతి జెసి గోవిందరావు..

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తిరుపతి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అవకాశాలు, పారిశ్రామిక ప్రాధాన్యత రంగాలపై తిరుపతి డిఆర్ఒ నరసింహులుతో కలిసి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఆధునిక తయారీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై సమీక్షి ంచారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ అసెంబ్లీ యూనిట్లు, అనుబంధ పరిశ్రమలు, నూతన పెట్టుబడుల ఆకర్షణకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా భూముల లభ్యత, విద్యుత్, నీటి సరఫరా, రహదారులు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే తిరుపతి జిల్లాలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలకు అనుకూల వాతావరణం కల్పించి, దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ఒ నరసింహులు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్ర శేఖర్, ఏడీ సర్వే అరుణ్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్ రావు, ఏపీ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాసన్, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, జిల్లా ఐ టీ మేనేజర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మే 10,11 తేదీలలో
టిటిడి ఇంజనీరింగ్ పోస్టుల కోసం కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

తిరుమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ కోసం మే 10, 11 తేదీలలో ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్నారు. ఈ పరీక్షల ద్వారా ఎఇఇ(సివిల్), ఎఇఇ (ఎలక్ట్రికల్),ఎఇ (సివిల్), ఎటిఒ (సివిల్) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా క్రింది షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయి. పరీక్షల షెడ్యూల్‌లో భాగంగా ఎఇఇ(సివిల్) మేనెల 10వతేదీ ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు, ఎఇఇ (ఎలక్ట్రికల్) మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకుజరుగుతాయి. తిరిగి ఎఇ సివిల్ 11వతేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు ఎటిఒ (సివిల్) మధ్యాహ్నం2గటంలనుంచి సాయంత్రం 5 గంటలవరకు అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలను ఏప్రిల్ 24 నుండి 29వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ఆన్ లైన్ లో ఎంపిక చేసుకోవాలి. తదుపరి అభ్యర్థులు హాల్ టికెట్లను మే 02 తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అలాగే పరీక్ష షిఫ్ట్ వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యర్థి నిర్ధారణ (కాండిడేట్ కన్ఫర్మేషన్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని టిటిడి కోరుతోంది. హాల్ టికెట్లు, పరీక్షా కేంద్రాలు తదుపరి వివరాలకు టిటిడి వెబ్ సైట్ ,కాల్ సెంటర్ నెంబర్ 155257ను సంప్రదించాలి.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"- Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

Sl.No.	Tender Notice No.	ECV in Rs.	Last Date & Time
1	02/2026-27/CE/SE-II/EE-IX(IT)/VMRDA, Dt.28-04-2026	0/-	13-05-2026 3:30 PM

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner, VMRDA

30-4pg4.qxd:30-4pg4.qxd 1/1/02 6:41 AM Page 1

వార్త

భూమి రకాన్ని పంట తెలియచేసినట్లే మనిషి చర్య అతడి వంశాన్ని తెలియచేస్తుంది.

-కురళ్

'చమురు' దేశాల్లో కొత్త చిచ్చు!

ఇప్పటికే చమురు సంక్షోభంలో దాదాపు అన్ని దేశాలు కుతకుతలాడుతున్నాయి. ఎటూ దిక్కుతోచని పరిస్థితుల్లో విలవిల్లాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించని అమెరికా వేసిన దుందుడుకు అడుగులే వీటికి కారణం. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, గల్ఫ్‌దేశాల్లో చిచ్చురేపుతోంది. పెట్రోలియం ఉత్పత్తుల కూటమిగా చెప్పబడే చమురు ఎగుమతి దేశాల సమాఖ్య 'ఒపెక్'నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మే నెల 1 నుంచి వైదొలగుతోంది. ఈ విషయాన్ని మంగళవారం ప్రకటించినప్పటి నుంచి ప్రపంచ ఆర్థిక రంగంలో చర్చ మొదలైంది. అంతర్జాతీయ చమురు మార్కెట్‌ను, గల్ఫ్ రాజకీయాలను ప్రభావితం చేసే పరిణామమిది. యుద్ధంలో ముఖాముఖీ తలపడుతున్న ప్రధాన దేశాలకన్నా వాటికి అటుఇటుగా సహాయ సహకారాలు అందిస్తున్న దేశాలే ఎంతో ఆందోళన పడుతున్నాయి. బాగా నష్టం పొందాయి. అమెరికాకు చేయూతనందిస్తున్న అరబ్ దేశాల మీద ఇరాన్ పెద్ద ఎత్తున దాడులు చేసి విధ్వంసం సృష్టించింది. ఈ దాడులతో ఆయా దేశాలకు కోలుకోలేని దెబ్బతగిలింది. అమెరికాకు ఏమ్రాతం యునైటెడ్ అరబ్ దేశాల నుంచి సహకారం అందకుండా చేయాలనే వ్యూహంతో ఇరాన్ ఆయా దేశాల ఆర్థిక ములాలను నష్టపరచాలనే అభిప్రాయపడింది. అదే విధంగా దాడులు కూడా చేసింది. గల్ఫ్‌దేశాలు దాదాపు కుప్పకులాయి. ఆ దేశాలు కోలుకోవడం ఇప్పట్లో జరిగే పని కాదు. వాటి పునరుద్ధరణకు అమెరికా ఏ మేరకు ఆర్థిక సహాయం అందిస్తుందో చెప్పలేం. ఇరాన్ ఆగ్రహంతో హార్మూజ్ జలసంధిని మూసివేయడం అదే ప్రాంతాన్ని అమెరికా దిగ్బంధంలో ఉంచడం ఇవన్నీ యుద్ధకాంక్షతో ఒకరు, ఆత్మరక్షణలో మరొకరు దాడులు చేయించారన్న ఆరోపణను ఏ దేశమూ పెద్దగా పట్టించుకోలేదు. దాంతో మిక్కిలి నలిగిపోతున్నది గల్ఫ్ దేశాలే. ఈ నేపథ్యంలో గల్ఫ్‌దేశాలు తాము 'ఒపెక్' నీడన ఉండడం అనవసరమని భావించాయి. ఒపెక్‌లో పెద్దన్న పాత్ర వహిస్తూ ఇతర దేశాల మీద ఉత్పత్తి 'కోత'లు విధిస్తున్న సౌదీ అరేబియాపై అసంతృప్తితోనే యుఎఇ ఈ నిర్ణయం తీసుకుంది. అరవై ఏళ్ల అనుబంధాన్ని వదులుకోవాలనుకోవడం చెప్పుకోదగిన పరిణామమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దాదాపు దెబ్బతింది. ఈ సందర్భంగా యుఏఇ ఈ నిర్ణయం తీసుకుంది. ముడి చమురు ఉత్పత్తిని కుదించాల్సి రావడంతో అసంతృప్తిగా ఉన్న యుఎఇ 'ఒపెక్'ను వదిలిపెట్టింది. తమ దీర్ఘకాలిక, వ్యూహాత్మక, ఆర్థిక ప్రాధాన్యతల రీత్యా ఇలా వ్యవహరించక తప్పలేదు. ఆ సంస్థ నుంచి బయటకు రావడమంటే 'గ్లోబల్ ఎనర్జీ' రాజకీయాల్లో జరుగుతున్న ఈ మార్పులను పరిశీలనగా గమనించాల్సిందే. 'ఒపెక్' కూటమి అనగానే అందులో ఉన్న దేశాల చమురు, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతుంది. చమురు ధరలను నియంత్రించడం, ఉత్పత్తి కోటాలను నిర్ణయించడం, ప్రపంచ మార్కెట్‌పై ప్రభావితం చూపే అంశాలను విశ్లేషించి విధానాలను నిర్ణయిస్తుంటుంది. 'ఒపెక్' పరిమితులు తమ ప్రయోజనాలను వ్యూహాలకు అడ్డంకిగా మారుతున్నాయని భావించి గల్ఫ్‌దేశాలు తమ ఆర్థిక వ్యవ్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా చమురుఆధార అభివృద్ధితోపాటు పర్యాటకం, ఫైనాన్స్, టెక్నాలజీ గ్యాస్ రంగాలలో పెట్టుబడులు పెడుతున్నాయి. కొన్ని దేశాలు చమురు కంటే సహజవాయు ఉత్పత్తిలో ఎక్కువ దృష్టి పెడుతున్నాయి. 'ఒపెక్' చమురు ఉత్పత్తిపైనే దృష్టి పెడుతుండగా ఆయా దేశాలు మాత్రం గ్యాస్ ఆధారిత వ్యూహాలకు సరిపడే చేయూతను అందించలేకపోతున్నాయి. ఇవన్నీ పశ్చిమాసియా యుద్ధానికన్నా ముందుగా ఉన్న ఆలోచనలే. ఇరాన్ యుద్ధం వల్ల ఏర్పడిన ఇంధనం సంక్షోభం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని దెబ్బతిస్తోంది. యుఎఇ తీసుకున్న తాజా నిర్ణయం చమురు ఎగుమతి చేసే కూటమి. సౌదీ అరేబియాలమధ్య పెద్ద చిచ్చు ఏర్పడిందన్న అనుమానాలు లేకపోలేదు. ఒపెక్ సంస్థ ద్వారా గల్ఫ్‌దేశాలు చమురు వాణిజ్యంపై భారీగా ప్రభావితం చేశాయి. కానీ అమెరికా, ఇరాన్ దాడుల అనంతరం 'ఒపెక్' స్వరూపమే మారిపోయింది. ఈసంస్థఆయిల్ ఉత్పత్తిని నియంత్రిస్తూ ధరలను స్థిరంగా ఉంచాలి. కానీ సభ్యదేశాల మధ్య ఆసక్తులు ఆర్థికావసరాల మధ్య లక్ష్య సాధనలో భిన్నాభిప్రాయాలు వెలుగుచూశాయి. పైగా ఈ యుద్ధం తరుణంలో ఆయా దేశాల చమురు ఉత్పత్తుల ధరల క్రమబద్ధ విషయంలో బేధాభిప్రాయాలు పొడచూపాయి. కొన్ని గల్ఫ్‌దేశాలు తమ ఆర్థికాభివృద్ధి కోసం చమురు ఉత్పత్తిని పెంచాలనుకుంటున్న 'ఒపెక్' లక్ష్యాలతో సరిపోవడం లేదు. ప్రపంచంలో ఇంధన మార్పులు, పునరుత్పాదక శక్తివనరులు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో 'చమురు' భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి ఎంత వరకు దోహదపడుతుందనే అంశంలో కొన్ని సందేహాలున్నాయి. ఒపెక్ కూటమిలో కొన్ని పెద్ద దేశాల స్వార్థ పూరిత విధానాలు చిన్నదేశాలపై పడుతోంది. ఈ నిర్ణయం వల్ల చమురు ధరల్లో అస్థిరత పెరుగుతుంది. అంటే త్వరలో పరోక్షంగా మరో చమురు సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి రావడం దుర దృష్టకరం. ప్రపంచానికి ఇంధన భద్రత కల్పించే కృషి నుంచి తాము ఎన్నటికీ వైదొలగబోమని యుఎఇ ప్రకటిం చింది. అంతేకాదు చమురు ఉత్పత్తిని పెంచుకుని మార్కెట్ పై పట్టుసాధించే దిశగా యుఎఇ అడుగులు వేసే యోచనలో ఉంది. యుఎఇ నిర్ణయం భారత్‌కు ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తుందన్నది కాలగమనంలో కానీ అంచనా వేయలేం. యుఎఇ తన చమురు ఉత్పత్తిని 2027 నాటికి రోజుకు 3.4 మిలియన్ బ్యారెళ్ల నుంచి 5 మిలియన్ బ్యారెళ్లకు పెంచుకోవాలనుకోవడమే ఒపెక్ నుండి దూరమవడానికి కారణం. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గాలంటే ఉత్పత్తి పెరగడమే పరిష్కారం.

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మ జ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మా గాంధీ

అంతరాత్మ నీకు మంచి స్నేహితుడు. కావున తరచుగా తన మాట వినవలసిందే!

డేవిడ్ ఫ్రాస్ట్

వరికి ప్రత్యామ్నాయం వైవిధ్య పంటలే!

వ్యవసాయం ఇప్పటికే అనేక సవాళ్లను అధిగమించింది. ఇప్పుడు సమతుల్య,సుస్థిర మోడల్ వైపు మారడం ద్వారా మరింత ముందుకు సాగవచ్చు. ఇది రైతులు, ప్రభుత్వం, వ్యవసాయ శాస్త్రవేత్తల సమన్వయంతో సాధ్యమవుతుంది. ఈ మహత్తర మార్పు ఒక్కసారిగా రాదు. చిన్న చిన్న ఆచరణలతోనే ఆరంభమవుతుంది. ప్రతి ఇంటి పెరటిలో ఒక కూరగాయ మొక్క నాటడం నుంచి, ప్రతి కుటుంబం ఒక పాడి పశువును ఆదరించడం, ప్రతి రైతు తన పొలంలో వైవిధ్య పంటలకు చోటివ్వడం ద్వారా ఈ పునరుజ్జీవనం మొదలవుతుంది. మనం సమష్టిగా అడుగులు వేస్తే, ఒకప్పుడు పంటల సిరి, పశుసంపద, పోషకాహారం, స్వయం సమృద్ధితో కళకళలాడిన ఆ పల్లె జీవనం మళ్లీ మన కళ్లముందు వికసిస్తుంది. భూమి సారం, కుటుంబ ఆరోగ్యం, గ్రామ ఆర్థిక బలం, ప్రకృతి సమతుల్యం అన్నీ కలిసిన ఆ సుసంపన్న గ్రామ సంస్కృతి తిరిగి పునర్జన్మిస్తుంది. చిన్న మార్పులే రేపటి గొప్ప వ్యవసాయ విప్లవానికి విత్తనాలు. మన చేతుల్లోనే మన పల్లె భవిష్యత్తు ఉంది.

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి

బియ్యం గోదాములు నిండితేనే భవిష్యత్తు భద్రమవదు.. భూమి సారం, నీటి సంరక్షణ, కుటుంబ పోషణ, రైతు స్వయం సమృద్ధి అన్నీ కలిసినప్పుడే నిజమైన వ్యవసాయ విజయం సాధ్యమవుతుంది. ఒకప్పుడు పంటల వైవిధ్యంతో, పశుసంపదతో, పెరటి తోటలతో పల్లె జీవనం పరి పూర్ణంగా ఉండేది. ఇప్పుడు వరి ఆధిపత్యం రైతుకు తాత్కాలికభరోసా ఇస్తున్నా, భవిష్యత్తుకు అనేక ప్రశ్నలు మిగులుస్తోంది. ఈ నేపథ్యంలో ఎక్కువ దిగుబడి కంటే సుస్థిర జీవన విధానం ఎంతో ముఖ్యం. మన భూమి, మన నీరు, మన ఆరోగ్యం, మన తరాల కోసం వైవిధ్య వ్యవసాయం ఎంతో అవసరం. తెలంగాణ రాష్ట్రంలో పప్పు ధాన్యాల (పల్సెస్) సాగు విస్తీర్ణం తగ్గడం,వరి (ప్యాడీ) సాగు ప్రతి సంవత్సరం పెరగడం ఒక సంక్లిష్టమైన వ్యవసాయ పరిణామం. ఇది రాష్ట్ర వ్యవసాయం, ఆర్థికత, నీటి వనరులు, పర్యావరణం, ఆహార భద్రత అన్ని కోణాల్లోనూ లోతైన ప్రభావాలను చూపుతోంది. గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత(2014-15 నుంచి) వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. 2015-16లో వానకాలంలో సుమారు 18.5 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే, 2023-24 నాటికి ఇది 65.9 లక్షల ఎకరాలకు చేరుకుంది. ఇది సుమారు 256 శాతం పెరుగుదల. ఉత్పత్తి కూడా ఇలాంటి ధోరణిని చూపించింది. అదే సమయంలో పప్పు ధాన్యాల సాగు తగ్గుతోంది. వానాకాలంలో పప్పుల సాగు విస్తీర్ణం 2015-16లో 9.21లక్షల ఎకరాల నుంచి 2023-24లో 5.09 లక్షల ఎకరాలకు తగ్గింది. ఇతర పంటలైన కూరగాయలు, పండ్లు, నూనె గింజలు,చిరుధాన్యాల సాగు కూడా తగ్గుతోంది. ఈ మార్పుకు బహుముఖ కారణాలున్నాయి. నీటి వనరుల అభివృద్ధి (మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ట్యాంకుల పునరుద్ధరణ), ఉచిత విద్యుత్ (24 గంటలు వ్యవసాయానికి) వంటి చర్యలు భూగర్భ జలాలు, కాలువల ద్వారా నీటి సౌకర్యం పెంచాయి. వరి నీటి ఆధారిత పంట కాబట్టి రైతులు దానిని ఎక్కువగా ఎంచుకుంటున్నారు. పప్పులు సాధారణంగా వర్షాధారిత లేదా మార్జినల్ భూముల్లో పండిస్తారు. నీటిసౌకర్యం పెరగడంతో ఆ భూములు కూడా వరికి మారుతున్నాయి. ఆర్థిక భద్రత కూడా ప్రధాన కారణం. వరికి కనీస మద్దతు ధర ఉంది. ప్రభుత్వం భారీగా కొనుగోలు చేస్తుంది. పప్పులకు కనీస మద్దతు ధర ఉన్నప్పటికీ, కొనుగోలు సమర్థవంతంగా లేదు. ధరల హెచ్చుతగ్గులు, మార్కెట్ రిస్క్ ఎక్కువ. రైతులు రిస్క్అవేయిడెంట్ కాబట్టి వరి వైపు మొగ్గు చూపుతారు. రైతు బంధు, ఉచితవిద్యుత్ వంటి స్కీములు కూడా ఈ ధోరణిని ప్రోత్సహిస్తున్నాయి. గతంలో తెలంగాణ పల్లెల్లో వ్యవసాయం ఒక పూర్తి జీవన వ్యవస్థగా విరాజిల్లేది. ఒక్క పెరటి తోటలోనే పప్పు గింజలు, నూనె గింజలు, వివిధ కూరగాయలు సాగవుతూ, ఆవులు, బర్రెలు, పాడి పశువుల మందలు, కోళ్లు, గొర్రెలు మేకలు అన్నీ ఒకే కుటుంబంలా సహజీవనం చేసేవి. పొలం నుంచి వచ్చిన గడ్డి పశువులకు ఆహారమై, వాటి పేడ,

మూత్రం మట్టిని బలోపేతం చేసి, మరలా ఆరోగ్యకరమైన పంటలను పండించేవి. ఇది కేవలం ఆదాయం కాదు. స్వయం సమృద్ధి, పోషకాహారం, కుటుంబ ఆరోగ్యం, మట్టి ఫలదీకరణం అన్నీ ఒక్కటిగా మెలిపెట్టిన సమతుల్య జీవితం. కానీ రాను రాను ఆ సుందర చిత్రం మాయమవుతోంది. ఉచిత విద్యుత్, కాలువలు, భారీ నీటి ప్రాజెక్టులు, వరికి హామీ ధరలు, రైతు బంధు వంటి ప్రోత్సాహకాలతో రైతులు కేవలం వరి పంట వైపే దృష్టి సారించారు. పెరటి తోటలు, పప్పులు, నూనె గింజలు, కూరగాయలు కనుమరుగయ్యాయి. పశువుల మందలు తగ్గి, కోళ్లగొర్రెలు దూరమయ్యాయి. ఇప్పుడు ఒకే పంట మీద ఆధారపడటం వల్ల మట్టి సారం క్షీణిస్తోంది, నీటి వనరులు ఎండిపోతున్నాయి, పోషకాలు లోపించిన ఆహారం మన కుటుంబాలను చేరుతోంది. రైతు బాధ్యత కేవలం బియ్యం ఉత్పత్తి కాదు. తన భూమిని, తన కుటుంబాన్ని, తన గ్రామాన్ని సమగ్రంగా పోషించడం. ఈ ధోరణి సానుకూల ప్రతికూలాలను కలిగి ఉంది. సానుకూలంగా, తెలంగాణ భారతదేశంలో వరి ఉత్పత్తిలో ముందంజలో ఉంది. రైతుల ఆదాయం స్థిరంగా పెరిగింది. కానీ ప్రతికూలంగా, నీటి సంక్షోభం తీవ్రమవుతోంది. వరి పంటకు నీరు ఎక్కువ అవసరం కాబట్టి భూగర్భ జలాలు హెచ్చరిక స్థాయిలో ఉన్నాయి. పంట వైవిధ్యం తగ్గడం వల్ల మట్టిసారం క్షీణిస్తోంది. తెగులు పెరుగుతోంది. పప్పులు నైట్రోజన్ ఫిక్సేషన్ చేసి మట్టిని మెరుగుపరుస్తాయి. వాటి తగ్గుదల మట్టి ఆరోగ్యానికి హాని. ఆహార సంతులనం తగ్గి, పోషకాహార భద్రత దెబ్బతింటోంది. పర్యావరణ ప్రభావం కూడా తీవ్రం. ఇది మన అందరి కనువిప్పు సమయం. వరి సాగు లాభదాయకమే కావచ్చు, కానీ దాని ఒంటరి ప్రయాణం దీర్ఘకాలికంగా మనను బలహీనపరుస్తుంది. గతంలో మన తాతలు అనుసరించిన ఆ సమగ్ర వ్యవసాయాన్ని మళ్లీ తీసుకురావాలి. పప్పులు,నూనె గింజలు, కూరగాయలు, పండ్లు పక్కన పెట్టి, పశువులను తిరిగి పెంచి, మట్టిని స్వాభావికంగా బలపరచి సాగు చేయడం ద్వారా మనం స్వయం సమృద్ధి, ఆరోగ్యం, స్థిరమైన ఆదాయం అన్నీ సాధించవచ్చు. రైతు బంధు సోదరులారా, మన భూమి మనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. ఒక్క వరి కాదు, వైవిధ్యమే మన భవిష్యత్తు ఇది మన కుటుంబాలకు, మన రాష్ట్రానికి, మన తరువాతి తరాలకు చేసే నిజమైన సేవ. ఈ సమస్యను సమగ్రంగా పరిష్కరించాలంటే, పాలసీలు రైతు ఆదాయం, పర్యావరణ సమతుల్యం రెండింటినీ దృష్టిలో ఉంచాలి. పప్పులు/ఇతర పంటలకు ఎఫెక్టివ్ కనీస మద్దతు ధర,ప్రొక్యూర్‌మెంట్ హామీ, క్రాప్ డైవర్సిఫికేషన్ ఇన్సెంటివ్స్, నీటిసమర్థ పద్ధతులు (డిఎస్ ఆర్, మైక్రోఇరిగేషన్), రైతులకు శిక్షణ, మార్కెట్ లింకేజీలు అవసరం. తెలంగాణ వ్యవసాయం ఇప్పటికే అనేక సవాళ్లను అధిగమించింది. ఇప్పుడు సమతుల్య,సుస్థిర మోడల్ వైపు మారడం ద్వారా మరింత ముందుకు సాగవచ్చు. ఇది రైతులు, ప్రభుత్వం, వ్యవసాయ శాస్త్రవేత్తల సమన్వయంతో సాధ్యమవుతుంది. ఈ మహత్తర మార్పు ఒక్కసారిగా రాదు. చిన్న చిన్న ఆచరణలతోనే ఆరంభమవుతుంది. ప్రతి ఇంటి పెరటిలో ఒక కూరగాయ మొక్క నాటడం నుంచి, ప్రతి కుటుంబం ఒక పాడి పశువును ఆదరించడం, ప్రతి రైతు తన పొలంలో వైవిధ్య పంటలకు చోటివ్వ డం ద్వారా ఈ పునరుజ్జీవనం మొదలవుతుంది. మనం సమష్టిగా అడుగులు వేస్తే, ఒకప్పుడు పంటల సిరి, పశు సంపద, పోషకాహారం, స్వయం సమృద్ధితో కళకళలాడిన ఆ పల్లె జీవనం మళ్లీ మన కళ్లముందు వికసిస్తుంది. భూమి సారం, కుటుంబ ఆరోగ్యం, గ్రామ ఆర్థిక బలం, ప్రకృతి సమతుల్యం అన్నీ కలిసిన ఆ సుసంపన్న గ్రామ సంస్కృతి తిరిగి పునర్జన్మిస్తుంది. చిన్న మార్పులే రేపటి గొప్ప వ్యవ సాయ విప్లవానికి విత్తనాలు. మన చేతుల్లోనే మన పల్లె భవిష్యత్తు ఉంది.

యుద్ధ పర్యవసానాలకు పరిష్కారమేది?

చిలగాని జనార్ధన్

యుద్ధం వల్ల మన దేశం కూడా సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఆయిల్, గ్యాస్ వరకే పరిమితం కాకుండా అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతోంది. కరోన కాలం నాటి పరిస్థితులు ఎదురు కావచ్చని ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరించిన విషయం తెలిసిందే. సీఎంలతో వర్చువల్ సమావేశం నిర్వహించి పలు సూచనలు కూడా చేశారు. అయితే కేవలం పొదుపు మంత్రంతో సంక్షోభాన్ని ఎదుర్కోవడం సాధ్యం కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన కార్యచరణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజా ప్రతినిధులు పొదుపును పాటిస్తూనే..పేద, మధ్య తరగతి వర్గాలు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రర్యవేక్షి ం చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. విచ్చల విడిగా పెట్రో నివినియోగం గ్యాస్, ఆయిల్ కొరత కారణంగా భవిష్యత్‌లో ఎదురయ్యే ప్రమాదం పొంచి ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం దాని ప్రభావం భారత్‌పై చూపుతోంది. పశ్చిమాసియ దేశాల మధ్య ఎగు మతులు దిగుమతులు నిలిచిపోయాయి.ప్రయివేటు ఆయిల్ కంపెనీ సైతం ధరలు పెంచిన విషయం తెలిసిందే. సరు కుల ధరలూ క్రమక్రమంగా పెరుగుతున్నాయి. ఈయుద్ధం ఇలానే సుదీర్ఘంగా కొనసాగితే ఉత్పత్తి, సేవా, ఉద్యోగ, ఉపాధి రంగాలు కుదేలయ్యే ప్రమాదం ఉంది. వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాకచక్యంగా వ్యవహరించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. కాని ప్రస్తుత పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రధానంగా పెట్రో వినియోగం భారీగా జరుగుతోంది. ప్రధాన మంత్రి మొదలుకొని సర్పంచ్ వరకు ప్రజా ప్రతినిధులు విచ్చలవిడిగా, అనవసరంగా వాహనాలనువినియోగిస్తున్నారు. విమానయాన ప్రయాణాలు, భారీ ప్రచార సభలు, వాహన ర్యాలీలు, వాహన కాన్వాయ్ వినియోగించడం

వల్ల పెట్రోల్, డీజిల్ భారీగా ఖర్చుఅవుతోంది. అధికారులు సైతం వాహనాలను విరివిగా వాడుతున్నారు. ప్రధానంగా పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది అవసరం మేరకే వాహనాలు వినియోగిస్తే పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గే అవకాశాలున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలని తేడాలు లేకుండా పెట్రో పొదుపు పాటించాల్సిన సమయమిది. సైకిల్స్ వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రజాప్రతినిధులు చూడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2026-27 పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల్లో యుద్ధం వల్ల కలిగే నష్టాలను చర్చించిన దాఖలాలు లేవు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాంపులు సంక్షోభాన్ని పెంచేలా ఉన్నట్లు స్పష్టమోతుంది. రూ. 53, 47, 315 కోట్ల బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1, 51, 853 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్ కంటే 7 వేల కోట్లు తగ్గించింది. ఎరువుల రాయితీలకు సైతం 12,085 కోట్లు తగ్గించింది కేంద్రం. ఈ యుద్ధం వల్ల భవిష్యత్‌లో ఆహార సంక్షోభం ఎదురు కానుందని నిపుణులు, విశ్లేషకులు చెబుతున్నా..కేంద్ర ప్రభుత్వం మాత్రం ఆయా రంగాలకు నిధుల కేటాయింపులు తగ్గించడం ఆందోళన కల్గిస్తోంది. పెట్రో ఉత్పత్తుల ప్రోత్సహకాలకూ అత్తెసరు నిధులే కేటాయించింది. వీటితో పాటు ఉపాధి హామీ,చిరు వ్యాపారులను ఆదుకునేలా ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం సైతం వ్యవసాయం, వృత్తిదారులు, కూలీలు, చిరు వ్యాపారులను ఆదుకునేలా బడ్జెట్‌ను సవరించాల్సి ఉంది. గల్ఫ్ దేశాల్లో సుమారు కోటి మంది వరకు ప్రవాస భారతీయులున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రెండు రోజుల క్రితం వరకు 4.5 లక్షల మందిని భారత్‌కు తీసుకొచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రానున్న కాలంలో భారీగా ఇండియాకు వచ్చే అవకాశాలున్నాయి. అత్యధికంగా యూఏఈ (దుబా యి)లో 43లక్షలు, సౌదీ అరేబియాలో 27లక్షలు, ఖతార్, కువైట్ ఇలా ఆయా దేశాల్లో లక్షల సంఖ్యలో మన భారతీయులు ఉద్యోగ, ఉపాధి పొందుతున్నారు. పొట్ట చేతపట్టుకుని గల్ఫ్ దేశాలకు వెళ్లిన భారతీయుల్లో ఎక్కువ మంది పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారు. యుద్ధంలో కొందరు భారతీయులు మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. గల్ఫ్ నుండి ఇండియాకు వచ్చిన బాధితుల జీవన మనుగడ అత్యంత క్లిష్టంగా మారనుంది. భారత్‌కు వచ్చిన బాధితులకు ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు చేపట్టా

వ్యర్థాల పునర్వినియోగంతో పర్యావరణ పునరుద్ధరణ



శిరందాసు నాగార్జున

రాష్ట్రంలో పారిశ్రామిక రంగం విస్తరిస్తుండటంతో టన్నుల కొద్ది వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. సరైన నిర్వహణ లేకుండా ఈ వ్యర్థాలను ఇలా వదిలివేస్తే, భవిష్యత్తులో వీటిని ధ్వంసం చేయడానికి అయ్యే ఖర్చుపెరిగిపోతుంది. అంతే కాకుండా, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కూడా ప్రమాదకరం. ఈ సమస్యని పరిష్కరించడానికి పారిశ్రామిక వ్యర్థాలను ఆర్థిక ఉత్పాదకంగా, పర్యావరణానికి హాని కలుగకుండా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా,వాడి, విసిరి పారేసే విధానం నుంచి వాడిన తర్వాత పునరుద్ధరణ, పునర్వినియోగం వ్యవస్థకు మారడం దీని ప్రధాన లక్ష్యం. అంటే, వ్యర్థాల నుండి సంపద సృష్టించడం. దీనినే ప్రపంచవ్యాప్తంగా సర్కిల్ ఎకానమీ(వృత్తాకార ఆర్థిక వ్యవస్థ) అంటారు. ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సర్కిల్ ఎకానమీ, వ్యర్థాల పునర్వినియోగం విధానం (4.0) (2025-30) అనే కొత్త పాలసీ ప్రకటిం చింది. దీనికి సంబంధించి, గత సంవత్సరం ఆగస్టు 24న ఓ జీఓ జారీ చేసింది. వ్యర్థాలను ఆదాయ వనరుగా మార్చ డం, రీసైక్లింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా2047 నాటికి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగాలన్న ఉద్దేశం తో ఈ పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. వ్యర్థాల నిర్వ హణలో వినూత్న విధానాలు అవలంబిస్తోంది. వ్యర్థాల నుండి ఆదాయం సృష్టించడం, వ్యవసాయ, పారిశ్రామిక వ్యర్థాలతో సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు, రీసైక్లింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలు పెంచడం దీని ప్రధాన లక్ష్యం. ఈ పునరావృత ప్రక్రియ సాంకేతిక పురోగతులు, మార్కెట్ మార్పులు, కార్యాచరణ అభిప్రాయాలకు అనుగుణంగా విధానాన్ని రూపొందిస్తారు. ఏపీఐఐసీ, ఏపీపీసీబీ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, మునిసి పల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి విభాగాలతోపాటు సంస్థలన్నింటిని సమన్వయంచేసు కుంటూ,పరిశ్రమల సంచాలకులు అవసరమైన చర్యలు తీసు కుంటారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లు,సూక్ష్మ చిన్న,మధ్యతరహా పరిశ్రమల క్లస్టర్లు,

ఎలక్ట్రానిక్, ఆహారం, దుస్తులు, ఔష ధాల పరిశ్రమల కోసం ప్రత్యేక పార్కులు రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. అయితే, అధిక వనరులను వినియోగించే థర్మల్ పవర్, మెటలర్జీ, నిర్మాణం, వ్యవసాయ ప్రాసెసింగ్, ప్యాకేజీ, ఇంజినీరింగ్ వంటి రంగాల ద్వారా ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ రంగాల ద్వారా ఫ్లై యాష్, ఎర్ర మట్టి నుండి రాళ్ల దుమ్ము, పేపర్ వేస్ట్, ప్లాస్టిక్ స్క్రాప్, బయోమాస్ అవశేషాల వరకు భారీ స్థాయిలో పారిశ్రామిక వ్యర్థాలు పోగు పడుతుంటాయి. సర్క్యులర్ ఎకానమీ సూత్రాల ద్వారా, ఈ వ్యర్థ ప్రవాహాలను పారిశ్రామిక విలువ గొలుసులు (ఇండస్ట్రియల్ వాల్యూచైన్స్)గా తిరిగి విలీనం చేయడంతోపాటు ముడి వనరుల వినియోగాన్ని తగ్గించడం,కాలుష్యాన్ని తగ్గించడం, కొత్త గ్రీన్ ఎంటర్‌ప్రైజెస్‌లను సృష్టించవచ్చన్నది ప్రభుత్వ భావన. రాష్ట్రంలో పేరుకుపోతున్న వ్యర్థాల పర్యవేక్షణ, తరలిస్తున్న వ్యర్థాల వివరాల ప్రదర్శనకు,డేటా ఆధారంగా, పారదర్శకంగా ప్రజా నివేదికల కోసం రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ సర్క్యులారిటీ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంతోపాటు ఏకీకృత ఇమ్యానిఫెస్ట్ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించనుంది. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (ఏపీపీసీబీ), అర్బన్ లోకల్ బాడీస్(యూఎల్‌బీ)లు, ఆర్టీజీఎస్ (రియల్ టైమ్‌గవర్నమెంట్ సొసైటీ)లను సమగ్రపరిచేరియల్ టైమ్ సర్క్యులర్ ఎకానమీ డాష్‌బోర్డ్ ఏర్పాటు చేస్తారు. కొత్త సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ, వ్యర్థాల పునర్వినియో విధానాన్ని తీసుకురావడానికి ప్రతిపాదనలను రూపొందించారు. పేరుకుపోయిన అన్ని రకాల వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకురావడంతో పర్యావరణ పునరుద్ధరణ జరుగుతుంది. 2047 నాటికి పూర్తి సర్క్యులర్ వ్యవస్థకు తీసుకెళ్లేందుకు వీలవుతుంది. స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అనుగుణంగా సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. పరిశ్రమలు,వాణిజ్య శాఖ సమర్పించిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, నూతన సర్కిల్ ఆర్థిక వ్యవస్థ, వ్యర్థాల పునర్విని యోగ విధానం 4.0(2025-30)ను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అయిదు సంవత్సరాల పాటు లేదా కొత్త విధానం ప్రకటించే వరకు ఇది చెల్లుబాటులో ఉంటుంది. ఈ విధా నంలో రీసైక్లింగ్ కేంద్రాలను ప్రోత్సహిస్తారు. రాష్ట్ర సర్క్యు లారిటీ సెల్, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ త్రైమాసికానికి ఒకసారి సమావేశమై డాష్‌బోర్డ్, ఆడిట్ నివేదికలు,జిల్లా స్థాయి ర్యాంకింగ్‌ల సమీక్షి స్తాయి. ఈ సమీక్ష ఆధారంగా, విధానాలలోతాజాగా మార్పులు చేర్పులు చేస్తారు. ప్రోత్సాహక పథకాలను,సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను మెరుగుపరుస్తారు. వ్యర్థాల నిర్వహణ, వనరుల పునర్వినియోగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం అవుతుంది. ఈ ప్రక్రి యలో

ప్రజావాక్కు

న్యాయమూర్తులకు మనుస్మృతులతో ఏమి పని?

న్యాయవ్యవస్థ మీద గౌరవం తగ్గుతుంది. నిన్న ఒక న్యాయమూర్తి మనుస్మృతిలా విద్యార్థులకు బోధించాలి అని చెప్పడం చట్ట వ్యతిరేకం. తీర్పులు త్వరగా ఇవ్వాల అన్న ఆలోచన రావాలి. కోర్టు విచారణలు ఇంత ఆలస్యం అయితే ఎలా..చనిపోయే లోపుగా తీర్పు వస్తది అన్న నమ్మకం కలగటంలేదు. ఇలా అయితే ఎలా? అన్ని వ్యవస్థల కంటే ఈరోజున్యాయవ్యవస్థ కొంచెం బాగుంది అనుకుంటున్నాము. అయితేకొంతమంది జడ్జీల వ్యాఖ్యలు తీర్పులు చూస్తుంటే , వాళ్ళు గతంలో ఇచ్చిన తీర్పులను తిరిగి విచారించాలి అన్న అలోచన వస్తుంది. మొన్న భోపాల్‌లోని ఒక జాతీయ లా కాలేజీ సభలో మద్రాస్ హైకోర్టుజస్టిస్ ఎస్ ఏధర్మాధికారిమాట్లాడుతూ,మనుస్మృతినులా విద్యార్థులకు బోధించాలి అనిచెప్పడం ఆయనకు ఉన్న మత దురభిమానాన్ని తెలియచేస్తుంది. ఒక న్యాయమూర్తి ఒక మతానికి చెందిన గ్రంథాన్ని విద్యార్థులకు బోధించాలని చెప్పడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం.

- నార్నెవెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

తగ్గిన మామిడి ఎగుమతులు

పశ్చిమాసియాలోని ఇతర దేశాలకు మామిడి పండ్లను లేదా దాని గుజ్జును ఎగుమతి చేయడంలో సంక్షోభం ఏర్పడడం ఆందోళన కలిగించే పరిస్థితి. 90 శాతం పల్ప్ స్టాక్‌లు గోడౌన్‌లు లేదాగోదాములలో ఉండిపోయినప్పుడు, ప్రాసెసింగ్ యూనిట్‌లు దిగుమతిదారుల నుండి చెల్లింపులను పొందలేకపోయాయి. చిత్తూరు జిల్లా దక్షిణ భారతదేశంలో మామిడి ఉత్పత్తికి గ్లోబల్ హబ్‌గా ఉంది. అయితే వ్యాపారంలో ముఖ్యంగా నిర్ణీత సెషన్‌లో లాభాలనుసాధించడానికి స్టాక్‌లకదలికలకు నివారణ చర్యలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తక్షణజోక్యం అవసరం.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

పట్టాలు ప్రదానం చేయాలి

ఆంధ్రయూనివర్సిటీ శతాబ్దిఉత్సవాలసందర్భంగా నగరం నడిబొడ్డు మీద యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు సినిమా పాటలకు డీజే పాటలకు డ్యాన్సులు వేయడం జుగుప్సా కరగా ఉన్నది. ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అధికారులు వివిధ కారణాలవల్ల యూనివర్సిటీలో చేరి వాకి విభాగాల్లో చేరి కోర్సు పూర్తి చేయలేని వారికి ఒకే ఒక ప్రత్యేక పరీక్ష సింగిల్ సిటింగ్ లో నిర్వహించి పట్టాలు ప్రదానం చేస్తే బాగుంటుంది.

- వీరగంట రూపవతి, బొబ్బిలి

ప్రజల ఆగ్రవేశాలకు గురికాక తప్పదు!

ఏయే దేశాల మధ్య యుద్ధం జరిగిన మొదటగా ప్రభావం అనేదిసామాన్య ప్రజల జీవితాలపై పడుతుంది. ఇప్పుడు అదే కథ పునరావృతమై ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం దాటికి దేశ వ్యాప్తంగా కూడా ఒకవైపు పెట్రోల్, డీజిల్ బ్యాంకుల దగ్గర పెట్రోల్, డీజల్ దొరక్క, మరో వైపు ఏటిఎం సెంటర్ల దగ్గర మనీ స్టాక్ లేక ప్రజలు తెగఇబ్బంది పడుతున్నారు. ఎందుకంటే సామాన్యుల రోజువారి జీవితాలలో ఏటిఎంలు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటాయి. ఎలాగంటే జీతాల దగ్గర నుంచి, ఎవరైనావారికి డబ్బులు ఇవ్వాలన్న ఏటిఎంలనే ఆశ్రయిస్తుండటం ఓ షరామాములైన విషయంగా మారిపోయింది. ఇక గృహాల్లో అయితే గృహిణులకు గ్యాస్ సిలిండర్ల రాక ఓ గగన కుసుమంగా మారి వారు గత్యంతరం లేక కట్టేల, కరెంటు పొయ్యి వంటి ప్రత్యామయ మార్గాలను వెతుకుంటున్నారు. ఇలా దేశ,ప్రపంచవ్యాప్తంగా అశేష ప్రజలు ఇంతగా సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోవడానికి ప్రధాన కారణం యుద్ధం.

- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా!

కలిసివుంటే కలదు సుఖం

ఒకప్పుడు ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాలు కళకళాడుతుండేవి. అన్ని వయస్సులవారి ఆప్యాయతలు బాల్యం నుంచి అందుతూ ఎదుగుదల హాయిగా సాగేది. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ, ఐకమత్యమే గొప్పబలం అని చాటిచెప్పేవారు. ఇళ్లతోపాటు మనస్సు కూడా విశాలంగా ఉండేది. ముఖ్యంగా భార్యాభర్తల బంధం గట్టి పునాది అంటే అతిశయోక్తికాదు. రిలేషన్స్‌లో ఉక్కులా ఉండే ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుంది. కాలక్రమేణా సమష్టి కుటుంబాలు చాలా వరకు తగ్గిపోయాయి. వారాంతం పండుగలు పబ్బాలు జాతర్లలో కలుస్తూ కలిసి వుంటే కలదు సుఖం అంటూ ఉల్లాసంగా గడుపుతుండడం శుభసూచకం.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

గురుకులాలలో వైరింగ్ చేయాలి

గురుకులాలలో వేసవి సెలవులలో తప్పనిసరిగా వైరింగ్ చేయాలి. గత పది సంవత్సరాల క్రితం చేసిన వైరింగ్ స్విచ్ బోర్డులు వైర్లు వేలాడి ఉంటున్నాయి. గదులలో కరెంటు రావడం లేదు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ప్రతి గురుకులంలో ప్రతి గదిలో తప్పనిసరిగా వైరింగ్ చేయించాలి. మరమ్మత్తులు చేయకపోతే విద్యార్థులు విద్యుత్ షాక్‌కు గురి అయ్యే ప్రమాదం ఉంది. కొత్త బోర్డులు పెట్టాలి.

- రాపాక రవీందర్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

30-4pg5.qxd:30-4pg5.qxd 1/1/02 6:38 AM Page 1

విపక్షాల వికృతరూపం బట్టబయలు

- మహిళా బిల్లు ఓటమికి వారే కారణం
- యుపి అభివృద్ధికి గంగా ఎక్స్‌ప్రెస్ వే జీవనాడి
- రూ. 36,230 కోట్ల గంగా ఎక్స్‌ప్రెస్ వే జాతికి అంకితం
- హార్దోయ్ బహిరంగసభలో ప్రధాని మోడీ

బుధవారం హార్దోయ్ బహిరంగసభలో అభివాదం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ, మంత్రులు

హార్దోయ్, ఏప్రిల్ 29: ఆధునిక ప్రగతి సాధిస్తున్న ఈ యుగంలో, గంగామాత సమీపంలో వెళ్లే ఈ ప్రాజెక్ట్ ఉత్తర ప్రదేశ్ అభివృద్ధికి 'కొత్త జీవనాడి'గా మారుతుందని ఆయన అన్నారు. దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని వివరించారు. రూ.36,230 కోట్లతో నిర్మించిన గంగా ఎక్స్‌ప్రెస్‌వేను బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించారు. అనంతరం హార్దోయ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, "నరసింహస్వామి యొక్క ఈ పవిత్ర భూమికి నేను నమస్కరిస్తున్నాను. ఇక్కడికి కొద్దిదూరంలోనే గంగామాత తన ఆశీస్సులను కురిపిస్తూ ప్రవహిస్తుంది, అందుకే ఈ ప్రాంతమంతా ఒక పుణ్యక్షేత్రం కంటే తక్కువ కాదు. యుపికి ఎక్స్‌ప్రెస్‌వేల వరం కూడా గంగామాత ఆశీస్సుల వల్లే లభించిందని నమ్ముతున్నా. ఇప్పుడు మీరు కేవలం కొన్ని గంటల్లోనే సంగమం చేరుకోవచ్చు. కాశీలోని బాబా ఆశీస్సులు పొందవచ్చు." అని అన్నారు. "మా గంగానది యుపికి, ఈ దేశానికి ఎలా జీవనాధారంగా ఉందో, అదే విధంగా ఈ ఆధునిక ప్రగతి యుగంలో, మా గంగానది సమీపంలోవెళ్లే ఈ ఎక్స్‌ప్రెస్‌వే యుపి అభివృద్ధికి ఒక కొత్త జీవనాధారంగా మారుతుంది," అని ఆయన అన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ (సవరణ) బిల్లు ఓటమిని 'వేడుకగా జరుపుకోవడంపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌తో సహా ఇతర ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ ఘటన ప్రతిపక్షాల "నిజస్వరూపాన్ని, వికృత ముఖాన్ని" బట్టబయలు చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. "సమాజ్‌వాదీ పార్టీ కేవలం అభివృద్ధి వ్యతిరేకి మాత్రమే కాదు, మహిళా వ్యతిరేకి కూడా" అని ఆయన అన్నారు. ఇటీవలి రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష పార్టీల "నిజస్వరూపాన్ని, వికృత ముఖాన్ని" దేశం మరోసారి చూసిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. "కేంద్రంలోని ఎన్‌డియే ప్రభుత్వం పార్లమెంటులో 'నారీశక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు)ను ప్రవేశపెట్టింది. ఈ సవరణ బిల్లు ఆమోదం పొంది ఉంటే, 2029 ఎన్నికల నుంచే రాష్ట్ర శాసనసభల్లోనూ, లోక్‌సభలోనూ మహిళలకు రిజర్వేషన్లు లభించి ఉండేవి" అని ఆయన తెలిపారు. "మన తల్లులు, సోదరీమణులలో గణనీయమైన సంఖ్యలో వారు పార్లమెంటు సభ్యులుగానూ, శాసనసభ్యులుగానూ ఢిల్లీకి, లక్నోకు చేరుకునేవారు. సమాజంలోని ఏ ఇతర వర్గానికి కేటాయించిన సీట్ల సంఖ్యను తగ్గించకుండానే ఈ పరిణామం సాధ్యమయ్యేది. అయినప్పటికీ, సమాజ్‌వాదీ పార్టీ ఈ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసింది" అని ప్రధానమంత్రి అన్నారు. ఉత్తరప్రదేశ్‌కు ఎక్కువ సీట్లు లభిస్తాయని భావించి డిఎంకె వంటి పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించాయని, ఆ పార్టీల భావనలకు ఎస్‌పి, కాంగ్రెస్ పార్టీలు "మద్దతు" తెలిపాయని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. "కొత్తగా నిర్మించిన ఎక్స్‌ప్రెస్‌వేలు వికసిత్ భారత్‌కు జీవనాధారాలుగా పనిచేస్తాయి. నేడు, ఈ ఆధునిక జీవనాధారాలు భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతున్నాయి," అని ఆయన నొక్కి చెప్పారు.

గంగామాత ఆశీస్సుల నుంచి ఆధునిక రహదారుల వరకు...

ఉత్తరప్రదేశ్‌లో "పరివర్తనాత్మక" గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి తన దార్శనిక నాయకత్వాన్ని ప్రదర్శించారు. దాదాపు 600 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న, నియంత్రిత ప్రవేశం గల ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ కేవలం ఒక రహదారి మాత్రమే కాదు. ఇది ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో దూసుకుపోతున్న తీరుకు ఒక ప్రతీక. ప్రధాని మోడీ నాయకత్వంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి అపూర్వమైన వేగాన్ని, స్థాయిని అందుకుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంత భారీ ప్రాజెక్టును ఐదేళ్లలోపే పూర్తిచేయడం విశేషం. ఇది ఆయన ప్రభుత్వ సామర్థ్యానికి, నిబద్ధతకు నిదర్శనమని విశ్లేషకులు అంటున్నారు. ఈ వేగమే నిర్ణయాత్మక, ఆశయాలు గల, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న 'నూతన భారతదేశాన్ని' నిర్వచిస్తుంది.

ప్రాణత్యాగానికైనా సిద్ధం..శత్రువులకు తలొగ్గం!

యుకెలో ఇరాన్ ఎంబసీ సంచలన పోస్టు

యుకె ఇరాన్ ఎంబసీ

లండన్, ఏప్రిల్ 29: యూకేలోని ఇరాన్ రాయబార కార్యాలయం, ఆ దేశంలో నివసిస్తున్న ఇరానీయులను ఉద్దేశించి చేసిన పోస్టు ఉద్రిక్తతలకు తావిచ్చింది. ఇరానీయులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న యుద్ధంలో శత్రువులకు తలొంచవద్దని, దేశాన్ని వారికి అప్పగించే బదులు మనమంతా ప్రాణాలను అర్పిద్దామని యూకేలో నివసిస్తున్న తమ పౌరులకు పిలుపునిచ్చింది. దేశంకోసం ఆత్మబలిదానానికి సిద్ధంగా ఉండాలని, అలాంటివారు తమను సంప్రదించాలని కోరింది. అయితే ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టుపై విమర్శలు వస్తున్నాయి. ఇరాన్ ఎంబసీ చేసిన పోస్టు అనుచితమైనదని, ఆందోళనకరమైనదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇరాన్ దౌత్య కార్యాలయం చేసిన పోస్టు, ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని యూకే అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పోస్టు చేసినందుకు ఆ దేశ రాయబారి సయ్యద్ అలీ మోసావినికి సమన్లు జారీ చేశారు. అయితే ఇరాన్ రాయబార కార్యాలయం తమ పోస్టును సమర్థించుకోవడం గమనార్హం. ఇది దేశభక్తికి, దేశంపై విధేయతకు సంబంధించినదని పేర్కొన్నారు. హింసను ప్రోత్సహిస్తున్నట్లు కాదని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇరానీయులు ఎల్లప్పుడూ తమ మాతృభూమి పరిరక్షణకు ముందుంటారని తెలిపింది. యుద్ధంలో ప్రాణత్యాగానికి తనతో సహా ఇరాన్ పౌరులు సిద్ధంగా ఉండాలని ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

బంగ్లాదేశ్‌లో మహమ్మారిగా మారిన మీజిల్స్!

ఢాకా, ఏప్రిల్ 29: బంగ్లాదేశ్‌లో మీజిల్స్ మహమ్మారి తీవ్రరూపం దాల్చింది. గతంలో ఎన్నడూ లేనంతగా విజృంభించి 250 మందికిపైగా ప్రాణాలను బలిగొంది. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులే ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అత్యంత వేగంగా వ్యాపించే ఈ వైరల్ వ్యాధి సరిహద్దులు దాటి భారత్, మయన్మార్ వంటి దేశాల్లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు జారీచేసింది. భారత్‌లో వ్యాక్సినేషన్ కవరేజ్ బలంగా ఉన్నప్పటికీ, ఏమాత్రం అజాగ్రత్తగా ఉండకూడదని నిపుణులు హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లోని 64 జిల్లాలకు 58 జిల్లాల్లో తట్టుకేసులు తీవ్రంగా ఉన్నాయని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదికల ప్రకారం నమోదైన కేసుల్లో 91 శాతం ఒకటి నుంచి 14 ఏళ్లలోపు పిల్లలే ఉన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అత్యవసర వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించినప్పటికీ, వ్యాధి వ్యాప్తి అదుపులోకి రాకపోవడంతో సరిహద్దు దేశాల్లో ఆందోళన నెలకొంది. భారత్‌లోని పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించే షోర్, నవాబ్‌గంజ్ వంటి సరిహద్దు రద్దీ ప్రాంతాలు బంగ్లాదేశ్‌లో ఉండటం, ఢాకా, చట్టోగ్రామ్ వంటి నగరాల నుంచి అంతర్జాతీయ రాక పోకలు ఎక్కువగా ఉండటంవల్ల వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌వో తన నివేదికలో పేర్కొంది.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ, భారత్‌లో మహమ్మారిగా మారే అవకాశాలు చాలా తక్కువని సీనియర్ వైరాలజిస్ట్, ఇండియా ఎక్స్‌పర్ట్ గ్రూప్ ఆన్ మీజిల్స్ రుబెల్లా కోఛైర్ డాక్టర్ జాకబ్‌జాన్ స్పష్టం చేశారు. 2026 చివరి నాటికి తట్టు, రుబెల్లా నిర్మూలనను భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం మీద భారత్‌లో అధిక వ్యాక్సినేషన్ కవరేజ్ రక్షణ కవచంలా ఉన్నప్పటికీ, పొరుగు దేశంలో పరిస్థితి తీవ్రంగా ఉన్నందున సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పటిష్ఠం చేసి, అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలు సూచిస్తున్నాయి.

హార్ముజ్ దీర్ఘకాలం దిగ్బంధనం!

కేబినెట్ సమావేశంలో సమీక్షించిన ట్రంప్

ట్రంప్ హార్ముజ్

వాషింగ్టన్, ఏప్రిల్ 29: హార్ముజ్ జలసంధిని సుదీర్ఘకాలం దిగ్బంధించాలన్న ఆలోచనలో ట్రంప్ ఇదే విషయాన్ని ఆయన తన క్యాబినెట్ మిత్రులకు చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్‌తో వార్ మూడో నెలలోకి ప్రవేశించింది. ఈ నేపథ్యంలో ఆ దేశంపై ఆర్థిక వత్తిడి తెచ్చే ఆలోచనలో అమెరికా ఉన్నది. ప్రభుత్వంలోని ముఖ్య, సన్నిహిత వ్యక్తులతో ట్రంప్ చర్చించారని, ఇరానీ ఇంధన ఎగుమతిపై ఆంక్షలు పొడిగించేందుకు నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఆ పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన తన బృందానికి చెప్పినట్లు తెలుస్తోంది. ఇరానీ పోర్టుల దిగ్బంధాన్ని మరింత కాలం పొడిగించాలని భావిస్తున్నట్లు ఆ మీటింగ్‌లో ట్రంప్ పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే ఇరాన్‌పై బాంబు దాడుల కన్నా.. హోర్ముజ్ జలసంధిని దీర్ఘకాలం దిగ్బంధించడమే తక్కువ రిస్క్‌తో కూడుకున్న అంశమని ట్రంప్ భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా తీసుకున్న నిర్ణయంతో దాదాపు ఇరాన్‌పై సైనిక చర్య ఆగినట్లే అవుతుంది. కానీ ఆ సంక్షోభానికి సంపూర్ణ పరిష్కారం దొరకనట్టు అవుతుంది. హోర్ముజ్ జలసంధిని సుదీర్ఘకాలం దిగ్బంధించడం వల్ల అక్కడ ఉన్న ట్రాఫిక్ సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోనున్నది. ఇరానీ పోర్టుల నుంచి హోర్ముజ్ ద్వారా ప్రయాణిస్తున్న షిప్‌లను అమెరికా అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. ఇరానీ ఇంధన ఆదాయాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతో అమెరికా ఆ చర్యకు పూనుకున్నది. హోర్ముజ్‌లో బ్లాకేడ్‌ను ఎత్తివేయాలని ఇరాన్ కోరుతున్నట్లు ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఆయిల్, గ్యాస్ షిప్‌మెంట్లను ఓపెన్ చేయాలని టెహ్రాన్ కోరుతున్నదన్నారు. అయితే హోర్ముజ్ అంశంలో అమెరికాతో ఇరాన్ తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయి.

బిజినెస్‌మేన్

మహిళను ఢీకొట్టాడని బిజినెస్‌మాన్‌పై దాడి

ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి

వారణాసి, ఏప్రిల్ 29: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఒక సాధారణ రోడ్డు ప్రమాదం హింసాత్మకంగా మారింది. ఒక వ్యాపారి ప్రాణాలను బలితీసుకున్నది. కారుతో ఒక మహిళను ఢీకొట్టాడన్న ఆగ్రహంతో స్థానికులు మూకదాడికి పాల్పడి 38 ఏళ్ల వ్యాపారిని కొట్టి చంపారు. ఈ అమానుష ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మనీశ్ కుమార్‌సింగ్ అనే వ్యాపారి ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో కారులో ఇంటికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కారు రోడ్డు పక్కన నడుస్తున్న ఒక మహిళను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన మహిళను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదం జరిగిన తర్వాత అక్కడి పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహంతో ఊగిపోయిన స్థానికులు మనీశ్ కుమార్‌ను కారులో నుంచి బయటకు లాగి అత్యంత కిరాతకంగా దాడిచేశారు. తీవ్ర గాయాలపాలైన అతడిని బెనారస్ హిందూ యూనివర్సిటీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనపై గోమతి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(డీసీపీ) నీతూ కద్యాన్ మాట్లాడుతూ రాత్రి ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వస్తుండగా మనీశ్ సింగ్ కారు ఒక మహిళను ఢీకొట్టింది. ఈ ఘటన తర్వాత పరిస్థితి ఉద్రిక్తంగా మారి, స్థానికుల దాడిలో మరణించాడని చెప్పారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఫూల్పూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో 8 మంది పేర్లను చేర్చగా మరో ఏడుగురిని గుర్తు తెలియని వ్యక్తులుగా పేర్కొన్నారు. పోలీసులు ఇప్పటివరకు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారని, మిగిలిన వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలుచేపట్టినట్లు డీసీపీ తెలిపారు.

హనీమూన్ హత్యకేసులో సోనమ్‌కు బెయిల్

పోలీసుల తప్పిదం వల్లే నిందితురాలికి బెయిల్

షిల్లాంగ్, ఏప్రిల్ 29: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘా లయ హనీమూన్ హత్య కేసులో నిందితురాలి గా ఉన్న సోనమ్ రఘువంశీకి బెయిల్ మంజు రైంది. ఆమెకు బెయిల్ మంజూరు కావడంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిందితు రాలికి బెయిల్ మంజూరు కావడానికి గల కారణం ఏమిటో తాజాగా బయటకు వచ్చింది. నిందితు రాలి అరెస్టు సమయంలో పోలీసులు చేసిన తప్పిదం కారణంగానే ఆమెకు బెయిల్ మంజూరైనట్లు తెలుస్తోంది. దీనిపై మృతుడు రఘువంశీ కుటుంబం మేఘాలయ హైకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతుంది. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ప్రకారం హత్యకు సంబంధించి నిందితులపై 103(1), 238(ఏ), 309(6) సెక్షన్‌లను విధించాలి. కానీ ఈ హనీమూన్ హత్య కేసుకు సంబంధించి సోనమ్ అరెస్టు ఎఫ్ఐఆర్‌లో సెక్షన్ 403(1) అని నమోదు చేశారు. బీఎన్ఎస్‌లో ఇలాంటి సెక్షనే లేకపోవడం గమనార్హం. సాంకేతిక తప్పిదంవల్ల ఇలా జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అరెస్టు మెమోలోనే కాకుండా కేసుకు సంబంధించిన అన్ని పత్రాల్లోనూ ఇదే సెక్షన్ ప్రస్తావించడాన్ని షిల్లాంగ్ కోర్టు గుర్తించింది. దీంతో సాంకేతిక తప్పిదమని పోలీసులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో సోనమ్ అరెస్టుకి సరైన కారణాలు లేవని పేర్కొంది. అదేవిధంగా సోనమ్‌ను అరెస్టు చేసి తొలిసారి ఘాజీపూర్‌లోని కోర్టులో హాజరుపరిచినప్పుడు న్యాయవాదిని కలిసేందుకు ఆమెకు అనుమతులు ఇచ్చినట్లు రికార్డుల్లో ఎక్కడా లేదని కోర్టు వెల్లడించింది. ఈ కారణంతోనే సోనమ్ మొదట్లోనే తన అరెస్టును సవాల్ చేయలేకపోయిందని కోర్టు గుర్తించింది. ఈ తప్పిదాలే నిందితురాలికి అనుకూలంగా మారాయి. ఇదే సమయంలో విహాన్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా 2025 కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రూ. 50వేల వ్యక్తిగత పూచీకత్తుపై సోనమ్‌కు షిల్లాంగ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనుమతి లేకుండా సోనమ్ షిల్లాంగ్ జిల్లాను విడిచివెళ్లకూడదని షరతు విధించింది.

విద్యుత్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తుకు హైకోర్టు ఆదేశం

చెన్నై, ఏప్రిల్ 29: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో జరిగిన 397 కోట్ల కుంభకోణం గురించి దర్యాప్తు చేపట్టాలని మద్రాసు హైకోర్టు బుధవారం సీబీఐని ఆదేశించింది. విద్యుత్తు శాఖ మంత్రిగా వీ సెంథిల్‌బాలాజీ ఉన్న సమయంలో ఈ స్కామ్ జరిగింది. అయితే దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, సీబీఐకి అన్ని రికార్డులు, డాక్యుమెంట్లను అందజేయాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొన్నది. కేసు విచారణకు సిట్ వేయాలని అరప్పోర్ ఇయ్యక్కమ్ పిటీషన్ వేశారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు జరగాలని అన్నాడీఎంకే అడ్వకేట్లు డిమాండ్ చేశారు. 2021 నుంచి 2023 వరకు విద్యుత్‌మంత్రిగా సెంథిల్‌బాలాజీ ఉన్నారు. ఆ సమయంలో 45 వేల ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు. కానీ 397 కోట్ల నష్టం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ స్కామ్ గురించి దర్యాప్తు చేపట్టాలని మద్రాసు హైకోర్టు సీబీఐని కోరింది. చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఈ కేసులో ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర సర్కారు అన్ని రకాలుగా సీబీఐకి సహ కరించాలని తన ఆదేశాల్లో కోర్టు స్పష్టంచేసింది. ఇన్వెస్టిగేషన్ ఇంచార్జ్ ఆఫీసర్‌కు అన్ని ఫైళ్లను ట్రాన్స్‌ఫర్ చేయాలని డీవీఏసీని కోర్టు ఆదేశించింది.

వర్చువల్ విచారణలో పోర్న్ విడియోలు హల్‌చల్

విచారణ నిలిపివేసిన హైకోర్టు న్యాయమూర్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ఢిల్లీ హైకోర్టులో షాకింగ్ ఘటన చోటుచేసుకున్నది. వర్చువల్‌గా వాదనలు జరుగుతున్న సమయంలో అకస్మాత్తుగా అశ్లీల వీడియో ప్లే అయ్యింది. చీఫ్ జస్టిస్ కోర్టురూమ్‌లోనే ఈ ఘటన చోటుచేసుకున్నది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు వింటున్న సమయంలో ఈ ఘటన జరిగింది. పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్ మధ్యలో పోర్న్ వీడియో ప్లే అయినట్లు తెలుస్తోంది. ఈ ఘటన పట్ల కోర్టు న్యాయమూర్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వర్చువల్ కోర్టు వాదనలను నిలిపివేశారు.

వర్చువల్ హియరింగ్ జరుగుతున్న సమయంలో రెండుసార్లు ఈ సమస్య ఎదురైనట్లు తెలిసింది. రెండుసార్లు అభ్యంతరకర పోర్న్ కాంటెంట్ ప్లే అయినట్లు చెప్పారు. అయితే వర్చువల్ ప్రోసీడింగ్స్‌ను కొనసాగించేందుకు వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను షట్‌డౌన్‌చేసి మళ్లీ స్టార్ట్ ఛేశారు. తొలిసారి సమస్య రాగానే సిస్టమ్‌ను రీస్టార్ట్ చేశారు. కాసేపు బాగానే వీడియో కాన్ఫరెన్స్ వాదనలు జరిగాయి. అయితే మళ్లీ పోర్న్ ప్లే కావడంతో వీసీ సిస్టమ్‌ను పూర్తిగా షట్‌డౌన్ చేశారు. పోర్న్ వీడియో ప్లే అవుతున్న సమయంలో మీ సిస్టమ్ హ్యాక్ అయినట్లు మెసేజ్ వచ్చింది. అయితే హ్యాక్ అయిన విషయాన్ని ఆటోమెటిక్ వాయిస్ ద్వారా కూడా వినిపించినట్లు చెబుతున్నారు. దీంతో ఢిల్లీ హైకోర్టు వీడియో కాన్ఫరెన్స్‌లో సైబర్ అటాక్ జరిగినట్లు పుకార్లు వ్యాపించాయి. నిందిత వ్యక్తి వీసీ స్క్రీన్‌ను షేర్ చేసుకుని, పోర్న్ వీడియోలు ప్లే చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. శ్రీధర్ సర్నాబాత్, షిట్‌జీత్ సింగ్ అకౌంట్ల నుంచి ఆ వీడియోలు ప్లే అయినట్లు అనుమానిస్తున్నారు.

ట్రంప్ చిత్రం, సంతకంతో అమెరికా పాస్‌పోర్టులు

ట్రంప్ పాస్‌పోర్టు

వాషింగ్టన్, ఏప్రిల్ 29: అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరో అసాధారణ నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. ప్రభుత్వ సంస్థలపై తనదైన ముద్ర వేస్తున్న ఆయన, ఇప్పుడు అమెరికన్ పాస్‌పోర్టులపైనా తన ఫొటో, సంతకాన్ని ముద్రించనున్నారు. ఈ చర్యతో దశాబ్దాలుగా పాటిస్తున్న ఓ సంప్రదాయానికి తెరదించినట్టయింది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటనకు 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక పాస్‌పోర్టులను విడుదల చేయనున్నట్టు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ధ్రువీకరించింది. ఈ కొత్త పాస్‌పోర్టు లోపలి పేజీల్లో రెండు చిత్రాలు ఉంటాయి. ఒక చిత్రంలో అమెరికా స్వాతంత్ర్య ప్రకటన పత్రంపై ట్రంప్ అధికారిక ఫొటో, దాని కింద బంగారు రంగులో ఆయన సంతకం ఉంటాయి. రెండో చిత్రంలో అమెరికా జాతిపితల చారిత్రక పెయింటింగ్ ఉంటుంది. జులైలో అమెరికా 250వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని పరిమిత సంఖ్యలో ఈ ప్రత్యేక పాస్‌పోర్టులను విడుదల చేస్తున్నట్టు స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి టామీ పిగోట్ తెలిపారు. ఈ లిమిటెడ్ ఎడిషన్ పాస్‌పోర్టులను అదనపు రుసుము లేకుండా కేవలం వాషింగ్టన్‌లో మాత్రమే అందుబాటులో ఉంచుతామని, స్టాక్ ఉన్నంతవరకే ఇవి లభిస్తాయని ఓ అధికారి వెల్లడించారు. ప్రజాస్వామ్య దేశాల్లో అధికారంలోఉన్న నేతల చిత్రాలను పాస్‌పోర్టులపై ముద్రించడం అత్యంత అరుదు. చాలా దేశాలు తమ చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి సౌందర్యం లేదా జాతీయ చిహ్నాలను ఉపయోగిస్తాయి. ప్రస్తుత అమెరికా పాస్‌పోర్టుల్లో కూడా స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, చంద్రుడిపై కాలు మోపిన చారిత్రక ఘట్టం వంటి చిత్రాలు ఉన్నాయి. గతేడాది అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్రంప్ ప్రభుత్వ సంస్థలపై తన వ్యక్తిగత ముద్రవేస్తున్నారు. రాజధానిలోని పలు ప్రభుత్వ భవనాలపై ఆయన బ్యానర్లు ఏర్పాటు చేశారు. కెన్నడీ సెంటర్‌కు కూడా ఆయన పేరును జోడించారు. గత నెలలో డాలర్ నోట్లపై ట్రంప్ సంతకం కూడా ముద్రించనున్నట్టు ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకటించడం సంచలనంగా మారింది.

వాణిజ్యప్రయోజనాలకు ఓపెన్ ఎఐ ఆసక్తి

ఓక్‌ల్యాండ్ కోర్టులో టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ఆరోపణలు

మస్క్ ఓపెన్ ఎఐ

ఓక్‌ల్యాండ్ (యుఎస్ఎ), ఏప్రిల్ 29: ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థ ఓపెన్ఏఐ, సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌పై టెస్లా, ఎక్స్ఏఐ సీఈవో ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓపెన్ఏఐ తన వ్యవస్థాపక లాభాపేక్ష రహిత లక్ష్యాన్ని విడిచిపెట్టి, పూర్తిగా వాణిజ్య ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికాలోని ఓక్‌లాండ్ ఫెడరల్‌కోర్టులో జరుగుతున్న ఈ కీలక విచారణలో మస్క్ తన వాంగ్మూలాన్ని వినిపించారు. మానవాళి ప్రయోజనాల కోసం సురక్షితమైన ఏఐని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఓపెన్ఏఐ ప్రారంభమైందని, అది ఇతర టెక్ దిగ్గజాలతో పోటీపడుతూ లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తోందని మస్క్ తన వాదనలో పేర్కొన్నారు. సంస్థ ప్రారంభ దశలో తాను ఆర్థికంగా మద్దతు ఇచ్చింది, అది ఒక లాభాపేక్ష రహిత సంస్థగా, పారదర్శకంగా ఉంటుందనే నమ్మకంతోనే అని ఆయన స్పష్టం చేశారు. ఒక స్వచ్ఛంద సంస్థను దోచుకోవడం సరైందేనని కోర్టు తీర్పు ఇస్తే, అది అమెరికాలోని దాతృత్వ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ భద్రతపై గూగుల్ పెద్దగా దృష్టి పెట్టడం లేదనే భావనతోనే తాను ఓపెన్ఏఐ ఏర్పాటులో పాలుపంచుకున్నట్లు వివరించారు. సంస్థ ప్రారంభంలో ప్రతిభావంతులను నియమించుకోవడంలో, ఇతర టెక్ భాగస్వాములతో సంబంధాలు నెలకొల్పడంలో తాను కీలక పాత్ర పోషించానని మస్క్ కోర్టుకు తెలిపారు. మరోవైపు ఓపెన్ఏఐ ఈ ఆరోపణలను ఖండించింది. అధునాతన ఏఐ పరిశోధనలకు అయ్యే భారీ ఖర్చులను భరించడానికే పరిమితలాభాల నమూనాకు మారాల్సి వచ్చిందని వివరించింది. సంస్థపై తుది నియంత్రణ ఇప్పటికీ లాభాపేక్ష రహితవిభాగం చేతిలోనే ఉందని స్పష్టం చేసింది. 2015లో ఓపెన్ఏఐ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న మస్క్, 2018లో సంస్థ నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాతే ఓపెన్ఏఐ వాణిజ్య విభాగాన్ని ఏర్పాటు చేసి మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల నుంచి భారీగా పెట్టుబడులు ఆకర్షించింది. చాట్‌జీపీటీ విజయంతో ప్రపంచ ఏఐ రంగంలో అగ్రగామిగా నిలిచింది. ఓపెన్ఏఐతో విభేదించిన తర్వాత మస్క్ సొంతంగా మరో ఏఐ సంస్థను ప్రారంభించారు. ఈ కేసులో తనకు ఎలాంటి ఆర్థిక పరిహారం అవసరం లేదని, ఓపెన్ఏఐలో కేవలం వ్యవస్థాగత మార్పులనే కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

30-4Pg6exHMNWJQE.qxd:30-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1

సిఎస్ కుమార్తె నిశ్చితార్థానికి సిఎం చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) జి. సాయిప్రసాద్ ఇంట జరిగిన శుభకార్యానికి బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. సాయిప్రసాద్ కుమార్తె త్రిలోక్య పావని, ప్రభాస్‌ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న సిఎం, 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన జి. సాయిప్రసాద్, ఈ ఏడాది ఫిబ్రవరి చివరిలో ఎపి ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమం ఇవాళ జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నిశ్చితార్థం అనంతరం కాబోయే వధువు, వరుడికి సిఎం పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

క్రమశిక్షణ, నిబద్ధత గల నేత లోకేష్

● తెలుగుదేశం పార్టీ నాకు పుట్టినిల్లు, జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటా: మంత్రి అనిత

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హోం మంత్రి అనిత హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు కార్యకర్తలపై ప్రేమాభి మానాలు కలిగిన నాయకుడని ఆమె పేర్కొన్నారు. యువగళం తో మొదలై, నవగళంగా విస్తరించి పార్టీ శ్రేణుల్లో చైతన్యాన్ని రగిల్చిందని, కార్యకర్తలను సైనికులుగా తీర్చిదిద్దిన తెలుగుదేశం సేనాని అని కొనియాడారు. మహిళలు, యువతకు పార్టీలో పెద్దపీట వేస్తూ,యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో లోకేష్ ముందున్నారని తెలిపారు. 44 సంవత్సరాల క్రితం పార్టీ ఉన్న విలువలను కొనసాగిస్తూ అదే దిశలో ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి లోకేష్ కృషి చేస్తున్నారని, తెలుగు జాతి ఉన్నంతవరకు పార్టీ కొనసాగుతుందన్నారు.
ఇదే సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాస్‌కు, పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తనకు రెండోసారి పొలిట్ బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు తన జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజుగా పేర్కొన్న ఆమె, తెలుగుదేశం పార్టీ తనకు పుట్టినిల్లు వంటిదని తెలిపారు. ఇలాంటి ఉన్నతమైన పదవి దక్కడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంటూ, జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి తన వంతు కృషి చేస్తానని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వినూత్న పథకం

● పకడ్బందీగా వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ రూపకల్పన ● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

సచివాలయం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల ద్వారా సాలీనా రూ.162.72కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికి 47రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఆమోదం తెలిపారు. ఎన్‌సిడి సర్వేలో వివిధ జబ్బుల పాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితోపాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56లక్షల 40వేల మందికి ఒక్కొక్కరికి 47రకాల పరీక్షలు చేస్తారు.

కొత్త పుంతలు తొక్కనున్న 104సేవలు: ఇప్పటివరకు 104సంచార వైద్య వాహనాల ద్వారా గ్రామస్థాయిలో 15రోజులకోకసారి 6రకాల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి. అవి ర్యాండమ్ బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్, హిమగ్లోబిన్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు ర్యాపిడ్ డయోగ్నస్టిక్ టెస్ట్, యూరిన్ అల్బుమిన్, గర్భధారణ నిర్ధారణకు మూత్ర పరీక్ష. ఇవి కూడా ఎక్కువ భాగం అంతగా ఖచ్చితమైన ఫలితాలివ్వని ర్యాపిడ్ కిట్స్ ద్వారా జరుగుతున్నాయి. దీంతోపాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీ కావడంలేదు. దీనికి భిన్నంగా నూతన 104సేవల అమల్లో భాగంగా 11అంశాలకు సంబంధించి గుర్తించిన ప్రతి వ్యక్తికి మొత్తం 47రకాల పరీక్షలు జరుగుతాయి. వీటి వివరాలు కాలేయ సంబంధిత పరీక్షలు-8, మూత్ర విశ్లేషణ-6, కొవ్వు సంబంధిత పరీక్షలు-5, తెల్లరక్తకణాల కౌంట్ -5,ఎర్ర రక్త కణాల కౌంట్-5,ఎలక్ట్రోలైట్ పరీక్షలు-4, మూత్ర పిండాల పరీక్షలు-3, గ్లూకోజ్ పరీక్షలు-3, కోయాగ్యులేషన్ పరీక్షలు-2, ఇఎస్ఆర్-1 తో పాటు 5ఇతర పరీక్షలు.

ప్రయోజనం: ఈ సమగ్ర వైద్య పరీక్షల ఫలితాల ఆధారంగా పౌరుల ఆరోగ్య స్థితికి సంబంధించి వ్యక్తిగత స్థాయిలో డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందించి సంజీవని పథకం కింద ఆయా వ్యక్తులకు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముున్ముందు రోగాల నివారణకు చేపట్టాల్సిన విషయాలపై తగు సూచనలు అందించడం జరుగుతుంది. ఈ మేరకు ఈ సమగ్ర వైద్య పరీక్షల ప్రారంభం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ దిశగా ఎంతో ప్రాముఖ్యమైన చర్య అని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

సత్వర ప్రారంభించాలి: విస్తృత ప్రయోజనాల లక్ష్యంగా రూపొందించిన ఈ పథకాన్ని అతి త్వరలో ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా శాఖా ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రెండు నెలల్లో ఈ సేవల్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

తిరుమలలో సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ వివాహం

తిరుమల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలలో బుధవారం రాత్రి తెలుగు సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ వివాహం వేడుకగా జరిగింది. యువనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ తన ప్రేయసి కావ్య రెడ్డిని పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడు అయ్యాడు. కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. కావ్యరెడ్డి మెడలో మూడుముళ్ళు వేశారు. పలువురు అధికారులు, సినీ ప్రముఖులు, అగ్రగణ్యులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. బెల్లంకొండ శ్రీనివాస్‌ను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. మే 1న హైదరాబాద్లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

తెలుగు అకాడమీ నిధులు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాలి

సిఎం రేవంత్‌కు విల్సన్ విజ్ఞాపన

గుంటూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌కి రావాల్సిన తెలుగు అకాడమీ నిధులు కోర్టు ఆదేశాలు వున్నా తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేదని ఎపి తెలుగు అకాడమీ చైర్మన్ విల్సన్ అన్నారు. తెలంగాణ అకాడమీ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎఫ్‌డీల తాలూకు వడ్డీ, స్థిర చర ఆస్తుల, వాహనాల పంపిణీ జరగలేదని అన్నారు. ఉమ్మడిగా ముద్రించిన పుస్తకాలు, పర్నీచర్ కూడా పంపిణీ జరగలేదని అన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంకు లోనవుతున్నదన్నారు. అదే సమయంలో అకాడమీ నుండి వేసే ఇంటర్ ఫ్రీ బుక్ బకాయిలు ప్రస్తుత సంవత్సరంకు కలుపు కొని రూ.50 కోట్ల పై చిలుకు రావాలి అన్నారు. ఈ విషయమై సమగ్ర శిక్షా పిడిని కలిసి కూడా మాట్లాడమని, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులు కేశవ్‌కు కూడా లేఖ రాశామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నిధులు విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని విల్సన్ విజ్ఞప్తి చేశారు. బకాయిలు పేరుకు పోతే అకాడమీ అస్థిత్వమే దెబ్బతింటుంది అన్నారు.
తమిళనాడు తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు వర్చువల్ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ మేరకు విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేస్తున్నాం అన్నారు. తెలుగు భాషను ధ్వంసం చేసిన గత ప్రభుత్వంలో కూడా తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్‌కి కేబినెట్ క్యాడర్ ఇచ్చినప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా కేబినెట్ క్యాడర్ ఇస్తే తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందన్నారు. ప్రయివేటు విద్యా సంస్థలు ఈ ఏడాదైనా అకాడమీ పుస్తకాలు కొనుగోలు చేసేలా తమ విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వాలని విల్సన్ కోరారు. తెలుగు అకాడమి భవన నిర్మాణానికి రూ.15 కోట్లు నిధులు కేటాయించామని అన్నారు. అకాడమీలో 13 పోస్టులు సత్వరం భర్తీ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు.

టిడిపిలోనే బిసిలకు పెద్దపీట

● మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ● 102 ప్రాజెక్టులను ఆపేసింది వైసిపినే: పరిటాల శ్రీరామ్

● ఏటా రూ.15 వేల కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుదే: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అంతపురం క్రైమ్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: బిసిలకు అన్ని విధాల అభివృద్ధి చేసే పెద్దపీట వేసింది టిడిపి ప్రభుత్వమేనని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్పష్టం చేశారు. బుధవారం రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో బిసిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినేనన్నారు. పార్టీ పరంగా, అధికారికంగా అయినా బిసిలకు పెద్దపీట వేసింది టిడిపియేనన్నారు. అధికారంలో ఉండగా వైసిపి నాయకులను పూర్తిగా విస్మరించారని ఇప్పుడు రాయలసీమపై ప్రేమ ఉన్నట్టుగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అనంత పురంలో జరిగిన సమావేశంలో 15నిమిషాలు కూడా జనం లేరు. అందులో పుట్టపర్తిలోని ఇళ్లనే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సరైన అనుమతులు డిపిఆర్‌లు లేకుండా ప్రారంభించారన్నారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం కేసులు వేస్త 2021లోనే ఆగిపోయిందన్నారన్నారు. దీనిపై సరైన కౌంటర్ కూడా వేయలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఆగిపోయినట్టు ప్రచారం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టుల కోసం ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చు చేశారన్నారు. దీనిపై చర్చించడానికి ఎక్కడైనా సిద్ధమన్నారు. పోలవరం నుంచి హంద్రీ-నీవా వరకు ఏ ప్రాజెక్టు గురించి చర్చించడానికైనా సిద్ధమన్నారు.

ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడటానికి వైసిపికి కనీస అర్హత లేదు. రాయలసీమ గురించి మాట్లాడే అర్హత అంతకన్నా లేదు. 356జీఓ రాష్ట్ర వ్యాప్తంగా 102ప్రాజెక్టులను అర్థాంతరంగా ఆపేసింది వైసిపినన్నారు. ఇద్దరు సీఎంలు మాట్లాడారని, ఈ రోజు యాగీ చేస్తున్నారు. అప్పుడు 102ప్రాజెక్టుల గురించి మాట్లాడి ఉంటే.. మీకు విలువ ఉండేదన్నారు. ఇప్పుడు చంద్రబాబు మీద బురద జల్లాలని చూస్తున్నారు. పేరూరు, బిటిపి, జిల్లేడుబండ ప్రాజెక్టులను ఆపేశారనన్నారు. టిడిపి హయాంలో గ్రావిటీతోనే చాలా చెరువులకు నీరిచ్చాం. మీ ఐదేళ్ల పాలనలో కనీసం వాటిని పట్టించుకోకుండా బద్ధకించారు. మీరు ఇలానే వ్యవహరిస్తే ప్రజలు, రైతులు పరిగెత్తించి కొడుతారన్నారని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు.
పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ ప్రాజెక్టును కూడా వైసిపి పట్టించుకోలేదన్నారు. కనీసం నిర్వహణ, మరమ్మతులు కూడా సరిగా చేయలేక నష్టం చేకూర్చారని ఆరోపించారు. ఏ ప్రాజెక్టు అయినా ప్రారంభించింది ఎన్టీఆరే నని, అయితే పూర్తి చేసింది చంద్రబాబు మాత్రమేనన్నారు. ప్రతి బడ్జెట్ లో 14 నుంచి 15వేల కోట్లు చంద్రబాబు కేటాయించారన్నారు. ఈ రెండేళ్లలో 8వేల కోట్లు కేటాయించారన్నారు. కృష్ణాజలాల మాకు వద్దని లేఖ రాసింది ఎవరికో తెలుసనన్నారు. పట్టిసీమ కడితే కృష్ణ, గోదావరి ప్రాంతాల వారిని రెచ్చగొట్టిందీ జగనేనన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు మరమ్మతు చేయకపోవడం వలన ఎంతో మంది చనిపోయారన్నారు. రాయలసీమ ప్రాజెక్టు వారి హయాంలోనే ఆగిపోతే ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

ఆకివీడు రామాలయం పిల్ డిస్మిస్

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఆకివీడు రామాలయంపై దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్)ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కోర్టు బుధవారం డిస్మిస్ చేసింది. రామాలయానికి సంబంధించిన అన్ని అనుమతులు తీసుకున్నామని ఆలయ వర్గాలు కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళాయి. హైకోర్టులో ఇదే అంశంపై మరో బెంచి వద్ద పిటిషన్ విచారణ పరిధిలో ఉన్నట్లు సమాచారం. న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వేసిన పిల్‌లో అనుమతులు లేవని చేసిన ఆరోపణలను కోర్టు పరిగణనలోకి

తీసుకోరాదని, ఈ కేసులో ఆలయ సమితి తరపున ప్రముఖ సీనియర్ న్యాయవాది వై.వి. రవిప్రసాద్ బలమైన వాదనలు వినిపించారు. ఈ క్రమంలో ఒకే విషయంలో న్యాయస్థానంలో పిటిషన్ విచారణలో ఉన్నందున పిల్‌ను డిస్మిస్ చేస్తామని న్యాయవాది జడ శ్రవణ్ కుమార్‌కు ప్రధాన న్యాయమూర్తి లీసా గిల్ వెల్లడించారు.

మాజీ మంత్రి అప్పల నరసింహారాజు ఇకలేరు

విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అప్పల నరసింహా రాజు కన్నుమూశారు. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలోని తన నివాసం లో బుధవారం తెల్లవారు జామున ఆయన కన్నుమూశారు. 82 ఏళ్ల వయసులో అనారోగ్య కారణాలతో ఆయన తుదిశ్వాస విడిచారు. భీమునిపట్నం కోటలో అజేయమైన నాయకుడిగా ఆయనకు పేరుంది. 1985 నుంచి 1999 వరకు వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి, భీమిలి అంటే అప్పల నరసింహారాజు అన్నంతగా గుర్తింపు పొందారు. ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా పనిచేసిన ఆయన, నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన చెరగని ముద్ర వేశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు విషాదంలో మునిగిపోయాయి. చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

'ఆపరేషన్ స్వర్ణ'కు అడ్డంకులేనా!?

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త బృందం: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహానగరంలో "హైడ్రా" తరహాలో తిరుపతి జిల్లాలో ప్రధానమైన "స్వర్ణముఖినది" ప్రక్షాళనకు చేపట్టిన "ఆపరేషన్ స్వర్ణ"కు అడుగడుగునా అడ్డంకులేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడ) కార్యాలయంలో చైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అట్టహాసంగా పాకిస్థాన్‌పై భారత్ చేసిన ఆపరేషన్ సింధు తరహాలో స్వర్ణముఖి నదీ పరీవాహక ప్రాంతాల అభివృద్ధికి ఆపరేషన్ స్వర్ణ ప్రకటించారు. ఈ ఆపరేషన్ గత ఎనిమిదినెలలుగా ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు తయారైందనే విమర్శలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో దక్షిణకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి కొలువైన పట్టణం వరకు ఈ స్వర్ణముఖీనది విస్తరించింది. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గంలోని తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్ర స్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జిఓ తీసుకువచ్చామని అప్పట్లో వెల్లడించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ ఎంతవరకు ముందుకు సాగలేదనేది రాజకీయ విశ్లేషకుల వాదన. ఆపరేషన్ స్వర్ణతో స్వర్ణముఖి నదికి పూర్వవైభవం తీసుకువస్తామనేది తొలిరోజుల్లో ఆర్భటంగా ప్రకటన. 130కిలోమీటర్లు పొడవున్న స్వర్ణముఖి వెంబడి భారీగా ఆక్రమణలు జరిగాయని, నదికి ఇరువైపులా భూములు కబ్జాచేసి అమ్మేశారని ఆరోపణలు కూడా లేకపోలేదు. దీంతో తుడ చైర్మన్ దివాకర్ రెడ్డి "ఆపరేషన్

ఆదిలోనే పడకేసిన ప్రక్షాళన

స్వర్ణ" పేరున చేపట్టిన స్వర్ణముఖి ప్రక్షాళన ఆదిలోనే పడకేసిందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీనివెనుక రాజకీయ నేతల మోకాలడ్డుకూడా లేకపోలేదనది విమర్శలు. హైడ్రా తరహాలో స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించడానికి ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అయితే చంద్రగిరి నియోజక వర్గంలోనే ఈ కార్యక్రమానికి అక్కడి ప్రజాప్రతినిధి అడ్డుపడినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తనకు తెలియకుండా తన నియోజక వర్గంలో ఇలాంటి పనులు చేపట్టడం ఏమిటని ఆయన మండిపడుతున్నట్టు తెలిసింది. కళ్యాణి డ్యాం నుంచి రేణిగుంట వరకు ఈ నది చంద్రగిరి నియోజక వర్గంలో పారుతుంది. ఇక్కడ నదీ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించుకున్న వారు చాలా మంది ఓ పార్టీకి చెందిన నాయకుల బంధువులు, పార్టీ కార్యకర్తలు ఉన్నందున చెడ్డపేరు వస్తుందని ఆయన అంటున్నట్టు తెలిసింది. ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి ప్రక్షాళన, పరిరక్షణకు ముందుకు వెళ్ళడం కూడా క్లిష్టంగా మారింది. 130 కిలోమీటర్ల పొడవున్న స్వర్ణముఖి నదికి ఇరువైపులా వైసిపి హయాంలో భారీగా భూములు కబ్జాచేసి అమ్మేశారని, చివరకు వంకలు, చెరువులను తప్పుడు పత్రాలతో దోచుకున్నారనేది గత ఏడాది ఆపరేషన్ గురించి వెల్లడించిన సందర్భంలో తెలిపారు. ఈ క్రమంలో నదికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలు, ఆక్రమణలను తొలగించడానికి ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని, స్వర్ణముఖి బఫర్‌జోన్లలో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆరోజు చైర్మన్ స్పష్టంగా వెల్లడించారు. అయితే ఇప్పటికీ స్వర్ణముఖి ప్రక్షాళనకు మాత్రం ముహూర్తం కుదరలేదనది విస్మయం. ఈ నేపథ్యంలో కొందరి స్వార్ధ ప్రయోజనాలతో స్వర్ణముఖి ప్రక్షాళనకు అడ్డు పడుతున్నారని విమర్శిస్తున్నారు. ఇంతకీ ప్రజల నుంచి భారీ స్థాయిలో వసూళ్ల చేయడమే దీనివెనుక ఆంతర్యమా? అనేది కూడా ఆరోపణలు.

రీజెన్సీ అధినేత జిఎన్ నాయుడు కన్నుమూత

యానం, ఏప్రిల్ 29 ప్రభాత వార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: యానంలో 1983లో ఇటలీ దేశ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కోట్లాది రూపాయల పెట్టుబడితో రీజెన్సీ సిరామిక్స్ లిమిటెడ్ పరిశ్రమను స్థాపించిన జిఎన్ నాయుడు (87) హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. రీజెన్సీ పరిశ్రమ స్థాపించి యానంకు ఖండాంతర ఖ్యాతి తీసుకురావడంతో పాటు, యానాంలో పలు విద్యాసంస్థలను స్థాపించి తద్వారా విద్యా సేవలు అందించిన మహా విద్యావేత్త. రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీ స్థాపించిన తర్వాత కార్మికుల పిల్లల కోసం రీజెన్సీ పబ్లిక్ స్కూల్, రీజెన్సీ జూనియర్ కళాశాల నెలకొల్పారు. రీజెన్సీ ఫ్యాక్టరీ చెంతనే మహిళల ఉపాధి కోసం రిగ్గా అట్టల ఫ్యాక్టరీని స్థాపించారు. వరకట్న దురాచారాన్ని అరికట్టడానికి మహిళా కార్మికులను కట్నం లేకుండా వివాహం చేసుకుంటే ఫ్యాక్టరీలో ఉద్యోగం ఇచ్చేలా కృషి చేసిన సంస్కరణ వాది డాక్టర్ జి ఎన్ నాయుడు. ఆయన మృతికి బుధవారం యానాంలో పలుచోట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం పలువురు ఘన నివాళులర్పించారు.

హథీరాంజీ మఠం భూములను కాపాడండి

● రక్షణ కోసం పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయండి ● సిఎంకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య లేఖ

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో వేల కోట్ల విలువైన హథీరాంజీ మఠం భూములు కళ్ల ముందే కరిగిపోతున్నా, అక్రమార్కులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడు తున్నా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాం నుంచి నేటి వరకు ఈ ఆస్తుల దోపిడీ నిరంత రాయంగా సాగుతోందని, అధికార యంత్రాంగం ఉదాసీనత వల్లే భూమాఫియా రెచ్చిపోతోందని ఆయన ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం సిఎం చంద్రబాబుకు ఒక లేఖ రాశారు. వేల కోట్ల రూపాయల విలువైన మఠం భూములు హారతి కర్పూరంలా కరిగిపోతుంటే దేవాదాయ శాఖ కనీసం పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేయాల్సిన మఠం సిబ్బంది, కస్టోడియన్లు కబ్జాదారులకు భయపడి లేదా వారితో చేతులు కలిపి మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. మఠం భూముల్లో కబ్జాదారులు బోర్డులను తొలగించినా పోలీసులకు ఫిర్యాదు చేసే ధైర్యం మఠం అధికారులకు లేకపోవడం మఠం ఏ స్థాయిలో నిర్వీర్యమైందో స్పష్టం చేస్తోందన్నారు. మఠానికి చెందిన సుమారు రూ.2,562 కోట్ల విలువైన 244 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు తాము గుర్తించామని ఈశ్వరయ్య పేర్కొన్నారు. తుమ్మలగుంటలో దశాబ్దాలుగా రికార్డుల్లో నమోదు కాకపోవడంతో ఇక్కడ అక్రమ నిర్మాణాలు వెలిశాయన్నారు. అవిలాల (చెంచులక్ష్మి కాలనీ)లో 26 ఎకరాలు, 6.56 ఎకరాలు, 36.60 ఎకరాలు కబ్జాలో ఉన్నాయన్నారు.
తిరుచానూరు రోడ్డులో 11 ఎకరాల విలువైన భూమి అన్యాక్రాంతమైందన్నారు. తిరుపతి బైరాగిపట్టెడలో 9.89 ఎకరాల భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయన్నారు. పేరూరులో సర్వే నంబరు 4.46 ఎకరాల భూమి (విలువ రూ.20 కోట్లు) లేఅవుట్ల కోసం చదును చేయబడిందన్నారు. మఠం భూముల నిర్వహణ ఎంత అస్తవ్యస్తంగా ఉందో చెప్పడానికి అవిలాలలోని 2.16 ఎకరాల భూమి ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.
గత వైసిపి ప్రభుత్వం హయాంలో మఠం భూములను అక్రమార్కులు పంచుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ అదే తీరు కొనసాగడం దురదృష్టకరమని ఈశ్వరయ్య అన్నారు. 244 ఎకరాల మఠం భూముల్లో సాగుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలని.. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ, స్టేటస్ కో పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మఠం భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కొంతమంది వ్యక్తులు వందల కోట్లు సంపాదించుకోవడానికి వనరుగా మార్చుకోవడాన్ని సిపిఐ సహించబోదని ఈశ్వరయ్య హెచ్చరించారు.

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడుగా రావులపల్లి రవీంద్రనాథ్

ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య ఎన్నిక

తిరుపతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతిలో మూడురోజులు జరిగిన ఎఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలు బుధవారం ముగిశాయి. ఈ మహాసభల్లో రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా రావులపల్లి రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వెంకటసుబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 191 మంది సభ్యులతో రాష్ట్ర సమితిని, 23 మంది ఆఫీస్ బేరర్లను మహాసభ ఎంపిక చేసింది. ఈ మహాసభలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా, కార్మిక గర్జనను తలపించాయి. ఈ నెల 26న ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇందిరా మైదానం వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించి, అనంతరం బహిరంగ సభను చేపట్టారు. 27, 28 తేదీల్లో కచ్చపి ఆడిటోరియంలో ప్రతినిధుల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్మిక కళా ఉత్సవాలను ప్రముఖ సినీ నటుడు మాదాల రవి ప్రారంభించి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. మహాసభలను ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్ ప్రారంభించగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వారు తీవ్రంగా ఎండగట్టారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరముందని వారు దిశానిర్దేశం చేశారు.

కీలక తీర్మానాలు: రాబోయే మూడు సంవత్సరాల కాలానికి కార్యాచరణను నిర్దేశిస్తూ మహాసభ 43 తీర్మానాలను ఆమోదించింది. "కార్మికుల కనీస వేతనాన్ని రూ.35 వేలుగా నిర్ణయించాలి. కార్మిక చట్టాల రద్దును అడ్డుకోవాలి, కొత్త లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలి, 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' పోరాటాన్ని బలోపేతం చేయాలి. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలి, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. రాబోయే మే డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ ర్యాలీలు నిర్వహించి కార్మిక వర్గాన్ని పోరాటాలకు సన్నద్ధం చేయాలి" అని మహాసభ పిలుపునిచ్చింది.

-7_-7.qxd 4/29/2026 11:46 PM Page 1

నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన హోం మంత్రి" అనిత"

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హోం మంత్రి అనిత కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు కార్యకర్తలపై ప్రేమాభిమానాలు కలిగిన నాయకుడని ఆమె పేర్కొన్నారు. యువగళంతో మొదలై,నవగళంగా విస్తరించి పార్టీ శ్రేణుల్లో చైతన్యాన్ని రగిల్చిందని,కార్యకర్తలను సైనికులుగా తీర్చిదిద్దిన తెలుగుదేశం సేనాని అని కొనియాడారు. మహిళలు, యువతకు పార్టీలో పెద్దపీట వేస్తూ,యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో లోకేష్ ముందున్నారని తెలిపారు. 44 సంవత్సరాల క్రితం పార్టీ ఉన్న విలువలను కొనసాగిస్తూ అదే దిశలో ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి లోకేష్ కృషి చేస్తున్నారని, తెలుగు జాతి ఉన్నంతవరకు పార్టీ కొనసాగుతుందన్నారు. ఇదే సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాస్ కు, అలాగే పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తనకు రెండోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు తన జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజుగా పేర్కొన్న ఆమె, తెలుగుదేశం పార్టీ తనకు పుట్టినిల్లు వంటిదని తెలిపారు. ఇలాంటి ఉన్నతమైన పదవి దక్కడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంటూ, జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటానన్నారు. పార్టీ బలోపేతం కావడానికి తన వంతు కృషి చేస్తానని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు 26 వార్త

ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు

సింహాద్రి అప్పన్న అంతరాలయ దర్శనాలు రద్దు

- *మే 1న సుప్రభాతంతో సహా అన్ని రకాల ఆర్జిత సేవలను రద్దు*
- *సమన్వయ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్ష*
- *వైశాఖ పౌర్ణమి (మే 1) పురస్కరించుకుని ఆలయ ఇఓ నిర్ణయం*

సింహాచలం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

సింహగిరిపై కొలువైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో మే 1వ తేదీన వైశాఖ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు దేవస్థానం అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏప్రిల్ 30వ తేదీ నుండి మే 3వ తేదీ వరకు స్వామివారి అంతరాలయ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు వెల్లడించారు. మే 1 (వైశాఖ పౌర్ణమి) పర్వదినం సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున 2గంటలకు సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం స్వామివారికి చందన సమర్పణ, ఆరాధన, రాజభోగం వంటి విశేష సేవలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

దర్శన సమయాలు:

సర్వదర్శనం: ఉదయం 06:30 గంటల నుండి భక్తులకు అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 02:30 నుండి 03:30 వరకు (పవళింపు సేవ), రాత్రి 07:00 నుండి 08:30 వరకు (ఆరాధన) సమయంలో దర్శనాలు నిలిపివేయబడతాయి. రాత్రి 09:00 గంటలకు కవాటబంధనంతో దర్శనాలు ముగుస్తాయి.వైశాఖ పౌర్ణమి మరియు రెండవ విడత చందన సమర్పణ ఉన్నందున, మే 1న సుప్రభాతంతో సహా అన్ని రకాల ఆర్జిత సేవలను రద్దు చేయడం జరిగింది. భక్తులు ఈ మార్పును గమనించి, తదనుగుణంగా తమ దర్శన సమయాలను ప్లాన్ చేసుకోవాలని మరియు దేవస్థాన సిబ్బందికి సహకరించాలని కోరారు. ఏర్పాట్లపై సమన్వయ సమావేశం: వైశాఖ పౌర్ణమి ఏర్పాట్లపై ఆలయ ఇఓ జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్.డి.సి మధులత, స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాంబాబు, వెంకట రమణ, ఏఈఓ రమణమూర్తి, పంతం శ్రీనివాస్,డిప్యూటీ ఇంజినీర్ రామరాజు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు. పోలీస్, ఆర్.టి.సి, మెడికల్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో చర్చించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

మాజీ మంత్రి రాజు పార్థీవ దేహానికి గంటా నివాళి

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

మాజీ మంత్రి, సీనియర్ టీడీపీ నాయకుడు ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు పార్థీవ దేహానికి పద్మనాభం మండలం పాండ్రంగిలోని నివాసంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఉదయం నివాళులర్పించారు. నిజాయతీ రాజకీయాలకు నిలువుటద్దంగా నిలిచిన అప్పల నరసింహరాజు ప్రజలకు, పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఆయన కుమారుడు పృధ్వీని, కుటుంబ సభ్యులను గంటా ఓదార్చి.. ధైర్యం చెప్పారు.

సృష్టి క్షేత్రం పనులకు మాజీ ఎమ్మెల్యే అడ్డంకులు? భక్తుల ఆగ్రహం

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సృష్టి క్షేత్రం పనులను మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఎందుకు అడ్డుకుంటున్నారనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. సృష్టి క్షేత్రం వద్ద పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల పనుల కోసం వెళ్తున్న లారీని మాజీ ఎమ్మెల్యే అడ్డుకోవడంతో అక్కడ ఉన్న భక్తులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవ కార్యానికి ఆటంకం కలిగిస్తున్నారనే ఆగ్రహంతో కొందరు భక్తులు మాజీ ఎమ్మెల్యేపై చేయి చేయి చేసుకోవడంతో, ఆయన వెంటనే తన కారులో అక్కడి నుంచి వెనుదిరిగారు అని సర్వత్ర చర్చ. సృష్టి క్షేత్రం విగ్రహ నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే ఏఉద్దేశంతో ఆపుతున్నారనే అంశంపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఈ నిర్మాణాన్ని అడ్డుకోవడం సరికాదని భక్తులు మండిపడుతున్నారు. దైవ కార్యానికి అడ్డంకులు సృష్టించడంపై స్థానికంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

మాజీ మంత్రి అప్పల నరసింహరాజు భౌతికకాయానికి స్పీకర్ అయ్యన్న ఘన నివాళి

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు ఆర్.ఎస్.డి.పి అప్పల నరసింహరాజు మరణవార్త తెలుసుకున్న ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అక్కడికి చేరుకుని ఆయన పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పల నరసింహరాజుతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని స్పీకర్ గుర్తుచేసుకున్నారు. 82 ఏళ్ల అప్పల నరసింహరాజు అనారోగ్య కారణాలతో విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగిలో ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. భీమునిపట్నం (భీమిలి) నియోజకవర్గం నుంచి 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించిన ఆయన, ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

వందేళ్ల ఘనత నేలమట్టం..

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

- ***శతాబ్ది వేడుకల బండారం బట్టబయలు***
- ***ప్రముఖులతో హడావిడి మేకప్ నా..***
- ***స్పందన లేని ఉత్సవాలు ఎవరి మెప్పు కోసం ఈ వేడుకలో..?***

వందేళ్ల చరిత్రను ఘనంగా జరుపుకోవాల్సిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు, నిర్వాహకుల నిర్లక్ష్యం, అసమర్థతతో ఖాళీ కుర్చీల మధ్యే పరువు పోయే కార్యక్రమంగా మిగిలిపోయాయి. దేశంలో పేరెన్నికగన్న ఈ ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం ఏప్రిల్ 26తో శతాబ్దాన్ని పూర్తి చేసుకున్నా, ఆ ఘనతను ప్రతిబింబించే స్థాయిలో ఉత్సవాలను నిర్వహించడంలో పరిపాలన పూర్తిగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 27వ తేదిన నిర్వహించిన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి, గవర్నర్, సీఎంతో పాటు పలువురు ప్రముఖలను ఇక్కడ జరిగే కార్యక్రమానికి తీసుకొని వచ్చారు. తప్పును కప్పిపుచ్చే మేకప్ లో భాగంగా.. అతిధుల రూపంలో పేరొందిన ముఖ్యులను రప్పించినా.. అనుకున్న స్థాయిలో ఫలితాన్ని సాధించలేకపోయారు. హడావిడి తప్ప ఎయూలో ఏమి కనిపించలేదనే వాదన వినిపిస్తోంది. కాగా, గత ఐదారు రోజులుగా నిర్వహించిన అధికారిక కార్యక్రమం రూపకల్పన, అమలు రెండింటిలోనూ లోపాలు స్పష్టంగా బయటపడ్డాయి. 1000 మంది కూర్చునే సామర్థం ఉన్న హాల్స్ లో జరిగిన కొన్ని కార్యక్రమాల్లో పెద్దగా స్పందన కూడా రాకపోవడం తీవ్ర నిరాశ కలిగించింది. ఈ నెల 26న జరిగిన కార్యక్రమంలో ఓ ప్రముఖుడు ప్రసంగిస్తుండగానే.. హాల్‌లో పట్టుమని 300 మంది మాత్రమే ఉండటం, శతాబ్ది ఉత్సవాల స్థాయిని ఎంతవరకు దిగజార్చిందో స్పష్టంగా చూపించింది. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిన ఈ వేడుకలకు వారి హాజరు లేకపోవడం అత్యంత గమనార్హం. ముఖ్యంగా విద్యార్థుల పూర్తిస్థాయి గైర్హాజరు, అధ్యాపకుల నిరాసక్తత విశ్వవిద్యాలయ పరిపాలనపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. కార్యక్రమాన్ని నింపేందుకు నాన్‌టీచింగ్ సిబ్బందిని బలవంతంగా కూర్చోబెట్టినట్లు వినిపిస్తున్న ఆరోపణలు పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మార్చాయి. మరోపక్క సోమవారం ప్రముఖులు హాజరైన కార్యక్రమంలో పలు కాలేజీల నుంచి బలవంతంగా భగభగ మండే ఎండలో విద్యార్థులను తీసుకొచ్చినా.. వారికి కనీస సదుపాయాలు కల్పించ లేదని వాదన బలం వినిపిస్తుంది. ఎంతో చారిత్రాత్మక సందర్భాన్ని సైతం సమర్థంగా నిర్వహించలేకపోవడంపై వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు ప్రణాళిక లేకపోవడం, సమన్వయం లోపించడం, ఆహ్వానాల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలు ఈ వైఫల్యానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఉత్సవాల పేరిట నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారీగా ఖర్చులు చేసినప్పటికీ ఫలితం కనిపించకపోవడం, కార్యక్రమం స్థాయి తక్కువగా ఉండటం వంటి అంశాలు నిధుల దుర్వినియోగంపై ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఈ శతాబ్ది ఉత్సవాలు ఎవరికి నిర్వహించారనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు మచ్చతెచ్చేలా జరిగిన ఈ కార్యక్రమంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

నర్సీపట్నం పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం పట్టణంలోని పెద్ద చెరువును హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ తరహాలో సుందరంగా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. బుధవారం ఆయన పెద్ద చెరువు వద్ద ఆర్ అండ్ బి (ఆ తీ) అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే ఈ చెరువును అభివృద్ధి చేయాలని భావించినప్పటికీ, ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి, ఈ రోడ్డు అభివృద్ధి కోసం 3 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయించామని చెప్పారు.

ఈ పనులను ఏప్రిల్, మే నెలల్లోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. సుమారు ఒక కిలోమీటర్ మేర రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని, ఇందులో భాగంగా మధ్యలో బ్లాక్ రోడ్డు, ప్రజలు నడవడానికి ఫుట్ పాత్, చెరువు వైపు కూర్చునేందుకు వీలుగా ప్రత్యేక ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేస్తామని

మిగతా 8..లో

అప్పల నరసింహరాజు ఇకలేరు

- మాజీ మంత్రి అప్పల నరసింహరాజు మృతి

భీమిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

భీమిలిలో ఎమ్మెల్యే ఒకప్పటి రారాజు అప్పల నరసింహరాజు బుధవారం తుది శ్వాస విడిచారు. అప్పలనరసింహరాజుకు భీమిలి నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన మంత్రిగా కూడా పని చేశారు. అప్పల నరసింహరాజు నిజాయితీ పరుడిగా ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా మంచి పేరున్న వ్యక్తి. అయన ఎక్సజ్ శాఖ మంత్రి గా కూడా పనిచేసారు.

వీఎంఆర్‌డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్‌గా కె.దివ్యలత నియామకం

- ఏపీసీఆర్‌డీఏలో జేడిగా వి.శిల్ప బదిలీ

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఏపీసీఆర్‌డీఏ ప్లానింగ్ విభాగంలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె. దివ్య లతను వీఎంఆర్‌డీఏలో చీఫ్ అర్బన్ ప్లానర్‌గా డిప్యూటేషన్‌పై నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో చీఫ్ అర్బన్ ప్లానర్‌గా పనిచేస్తున్న వి.శిల్పను అమరావతిలోని ఏపీసీఆర్‌డీఏలో జాయింట్ డైరెక్టర్‌గా డిప్యూటేషన్‌పై నియమించారు. ఈ బదిలీలకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రణాళిక డైరెక్టర్, ఏపీసీఆర్‌డీఏ కమిషనర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్‌లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

జనగణన 2027 ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలి

- *స్వీయ గణన ప్రక్రియ 100 శాతం అయ్యేలా దృష్టి సారించాలి*
- *అధికారులతో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్*

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జనగణన2027 ప్రక్రియను సమర్థవంతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు అంశాలపై సూచనలు చేశారు. మార్చి 16 నుంచి ప్రారంభమైన స్వీయ గణన ప్రక్రియ జిల్లాలో ఇప్పటివరకు 86.49 శాతం మాత్రమే పూర్తయిందని గుర్తుచేస్తూ, ఇది 100 శాతానికి చేరుకోవాల్సిందిగా అభిప్రాయపడ్డారు. ఇక నుంచి ప్రతి రోజూ జనగణన పురోగతిని ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి పర్యవేక్షించాలని, అదనపు సెన్సస్ అధికారి కూడా సమన్వయంతో బాధ్యత వహించాలని సూచించారు. మే 1 నుంచి ప్రారంభమయ్యే జనగణన2027 ప్రధాన ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ సమన్వయం వహించాలని పేర్కొన్నారు. సమావేశాలకు అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని, అవసరం లేని సిబ్బందిని తీసుకురావద్దని స్పష్టం చేశారు. జనగణనకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,శిక్షణ,ఛార్జ్,స్పెషల్ ఛార్జ్ అధికారుల నియామకంపై సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు. సెన్సస్ కోసం ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేసి, ప్రతిరోజూ సమాచారాన్ని, నివేదికలను అప్డేట్ చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖుల స్వీయ గణన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం ఉపాధి హామీ కార్మికులు, పోలీసు శాఖ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా స్వీయ గణనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వీయ గణన ఎంతవరకు పూర్తయ్యిందో వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులు, ఇతర పౌరులతో ప్రత్యేక స్వీయ గణన డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఒక్కరూ జనగణనలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని చెప్పారు.ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమ కిట్లు, మొబైల్ అప్లికేషన్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సంసిద్ధం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు సమన్వయంతో పని చేసి జనగణన ప్రక్రియను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జనగణన విధుల్లో ఎవరికి మినహాయింపు లేదని, సిఫార్సులకు తావులేదని స్పష్టం చేసిన కలెక్టర్, విశాఖపట్నం అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు రమణమూర్తి, ఆర్డీవోలు, సీపీవో శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయిలు

నర్సీపట్నం పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం: స్పీకర్ అయ్యన్న

వివరించారు. పర్యాటక శాఖ ద్వారా మరో 6 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ ప్రముఖ గాయకులైన ఘంటసాల, సుశీల వంటి వారి విగ్రహాలను ఇక్కడ ప్రతిష్టిస్తామని తెలిపారు. అలాగే శివపార్వతుల విగ్రహానికి ఎదురుగా వెంకటేశ్వర స్వామి శంఖు చక్ర నామాల విగ్రహాలు, మూడు సుందరమైన వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సందర్శకుల సౌకర్యార్థం టీ స్టాల్స్, ఇతర చిన్న దుకాణాలతో పాటు రోడ్డు పొడవునా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నర్సీపట్నం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే తమ సంకల్పమని, ఈ అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని స్పీకర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

42 ఏళ్ల వ్యక్తి కిడ్నీ నుంచి అర కిలోకు పైగా రాళ్ల తొలగింపు

- వైజాగ్ ఐను వైద్యుల అరుదైన ఘనత

విశాఖపట్నం, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. 42 ఏళ్ల ఓ వ్యక్తి మూత్రనాళం నుంచి ఏకంగా 600 గ్రాముల బరువున్న భారీ రాళ్లను తొలగించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. ఇందులో టెన్నిస్ బాల్ పరిమాణంలో ఉన్న ఒక పెద్ద రాయితో పాటు మరికొన్ని చిన్న రాళ్లు ఉండటం విశేషం. నరకయాతన నుంచి విముక్తి: శ్రీకాకుళం జిల్లాకు చెందిన జి. రాజు గత కొన్ని నెలలుగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మూత్రవిసర్జన సమయంలో మంటతో మొదలైన సమస్య, క్రమంగా పొత్తికడుపులో భరించలేని నొప్పిగా మారింది. రాత్రుళ్లు నిద్రలేని స్థితి, మూత్రం సరిగ్గా రాకపోవడంతో ఆయన శారీరకంగా, మానసికంగా కుంగిపోయారు. గతంలో (2019లో) ఆయన కిడ్నీలో రాళ్ల కోసం శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ, మళ్లీ ఇలాంటి సమస్య ఎదురవుతుందని ఊహించలేదు.నొప్పి భరించలేక ఆయన వైజాగ్‌లోని ఏఐఎన్‌యూ ఆసుపత్రిని సంప్రదించగా, మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్, యూరోఆంకాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ మరియు రోబోటిక్ సర్జన్ డాక్టర్ జి. రవీంద్ర వర్మ నేతృత్వంలోని బృందం సీటీ స్కాన్ నిర్వహించింది. అందులో మూత్రనాళంలో స్కూటర్ బాల్ పరిమాణంలో ఉన్న ఒక భారీ రాయితో పాటు మొత్తం ఐదు రాళ్లు ఉన్నట్లు గుర్తించి వైద్యులు ఆశ్చర్యపోయారు. రాళ్ల పరిమాణం చాలా పెద్దదిగా ఉండటంతో సాధారణ పద్ధతుల్లో (కీహోల్ వంటి) తొలగించడం సాధ్యం కాదని భావించిన డాక్టర్ రవీంద్ర వర్మ బృందం ఓపెన్ సర్జరీ నిర్వహించాలని నిర్ణయించింది. అత్యంత జాగ్రత్తగా మూత్రనాళాన్ని తెరిచి, అర కిలోకు పైగా బరువున్న ఆ రాళ్లను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నారని, లక్షణాల నుండి పూర్తి ఉపశమనం లభించిందని వైద్యులు తెలిపారు.నిర్లక్ష్యం వద్దు: డాక్టర్ రవీంద్ర వర్మ సూచన సందర్భంగా డాక్టర్ రవీంద్ర వర్మ మాట్లాడుతూ.. "చాలామంది మూత్రవిసర్జనలో మంట లేదా చిన్నపాటి నొప్పిని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఇలాంటి ప్రాథమిక సంకేతాలను వదిలేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి. మూత్రంలో ఇన్ఫెక్షన్లు, పొత్తికడుపు నొప్పి వంటివి ఉంటే వెంటనే నిపుణులను సంప్రదించాలి. ముందుగా గుర్తిస్తే పెద్ద సర్జరీల అవసరం లేకుండానే చికిత్స అందించవచ్చు" అని సూచించారు.ఈ శస్త్రచికిత్సలో యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ మరియు ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సప్లే తో పాటు యూరాలజీ విభాగం కన్సల్టెంట్ డాక్టర్ పి. శ్రీధర్ పాల్గొన్నారు.సంక్లిష్టమైన కేసులను డీల్ చేయడంలో తమ బృందం మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

పల్లా ఎన్నిక హర్షణీయంచదరం తులసీరామ్

గాజువాక, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు (శ్రీను) రెండోసారి ఎన్నికవ్వడం పట్ల గాజువాక నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం 86వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు చదరం తులసీరామ్ మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించిన గాజువాక ముద్దుబిడ్డ పల్లా శ్రీనివాసరావుకు పార్టీ పగ్గాలను మరోసారి అప్పగించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ.. "గాజువాక ప్రజల తరఫున, పార్టీ కార్యకర్తల తరఫున అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నాం. శ్రీనన్న నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అప్పలనర్సింహరాజు పార్థివ దేహానికి అశ్రునయాల అంజలి ఘటించిన నాయకులు

పద్మనాభం, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త



నిరంతర ప్రజా సేవకుడు, రాజకీయ దురందరుడు ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాండ్రంగి గ్రామానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు,భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ పి రఘువర్మ,భీమిలి వైసీపీ ఇంచార్జి మజ్జి చిన్నశ్రీను, ఎంపీపీ కె.రాంబాబు, నాయకులు దాము, లీలావతి, కృష్ణంరాజు,ఎంబాబు,అధిక సంఖ్యలో కార్యకర్తలు రాజు పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్పీకర్ అయ్యన్న అప్పలనర్సింహరాజు మధ్య ఆనాడు జరిగిన కొన్ని జ్ఞాపకాలను నెమరువేసుకొని అయ్యన్న కన్నీటి పర్యంతమయ్యారు.

భీమిలి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అప్పలనర్సింహరాజు కన్నుమూత

పద్మనాభం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి,భీమిలి మాజీ ఎమ్మెల్యే ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు(80) బుధవారం పాండ్రంగి గ్రామంలో ఉన్న స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూసారు.దీంతో భీమునిపట్నం రాజకీయ చరిత్రలో ఒక శకం ముగిసింది. రాజు మరణవార్త వినగానే నాయకులు, కార్యకర్తలు గొంతులు మూగబోయాయి. ఈ మరణవార్త నాయకులను, కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈయనకు భార్య ఉమాదేవి, కుమారుడు పద్మనాభరాజు, కుమార్తె ఉన్నారు. ఆయితే 1946 జనవరి 23 న పాండ్రంగిలో జన్మించి, డిగ్రీవరకు పొంది మొదటిసారిగా గ్రామంలో ఉన్న పి ఎ సి ఎస్ అధ్యక్షుడుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభమై 1985 లో టీడీపీ తరుపున భీమిలి ఎమ్మెల్యేగా గెలిచి,అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ మంత్రి వర్గంలో అబ్కారీ శాఖ మంత్రిగా పనిచేసారు. ఆయితే 1985 నుండి 2004వ వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రారాజుగా నిలిచారు. అజాత శత్రువుగా, నీతి నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన అప్పలనర్సింహరాజు రాజకీయ చరిత్ర నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుంది. విప్లవ వీరుడు అల్లూరి జయంతి ఉత్సవాలను, ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన పద్మనాభంలో అమరులైన రాజుల వీరత్వానికి గుర్తుగా నిర్వహించే రెండవ విజయరామరాజు యుద్ధం వంటి చారిత్రక ఘట్టాలను వెలికి తీసిన ఘనత రాజుకే దక్కుతుంది. అలాగే భీమిలి పర్యాటకంగా అభివృద్ధి చెందాలని భీమిలి ఉత్సవాలను అమలు చేసి,తొట్లకొండ బౌద్ధ ఆరామాలను అభివృద్ధి చేసారు. పలు గ్రామాలను కలుపుతూ వివిధ రోడ్లను అనుసంధానం చేసారు.అలాగే పలు పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేసారు.అప్పలనర్సింహరాజు ఆత్మకు శాంతికలగాలని పలువురు శ్రద్ధాంజలి ఘటించారు.

విద్యార్థుల భద్రత, అవగాహన సదస్సులు

- కలెక్టర్‌ను అనుమతి కోరిన వీసీఎస్సీ

విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల భద్రత, అవగాహన సదస్సులు నిర్వహించడానికి అనుమతి కావాలని నగర భద్రతా మండలి (వీసీఎస్సీ) కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ కలిసి కోరారు. వీసీఎస్సీ తరఫున, మాదక ద్రవ్యాల నిరోధక వేదిక సంయుక్త కార్యదర్శి పవన్ కార్తీక్, అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్ జగ్గుమంత్రి హాజరయ్యారు. ఈ సమావేశంలో, కలెక్టర్ ఈ చొరవను అభినందించి, తన మద్దతును హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరంలో దీనిని అమలు చేయడానికి వీసీఎస్సీతో సమన్వయం చేసుకోవాలని జిల్లా విద్యాధికారికి (డీఈఓ) అవసరమైన ఆదేశాలు జారీ చేస్తానని ఆయన తెలిపారు. సెకండరీ పాఠశాలలు లో మాదకద్రవ్యాల నిరోధం, సైబర్ భద్రత పోక్సో పై అవగాహన కార్యక్రమం చేపట్టడం. ప్రభుత్వ కళాశాలలు (ఇంటర్ , డిగ్రీ) సైబర్ భద్రత మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహనఈ సెషన్ల ముఖ్య ఉద్దేశ్యం, విద్యార్థులకు భద్రత, బాధ్యతాయుత ప్రవర్తన, మరియు చట్టపరమైన అవగాహనపై అవసరమైన జ్ఞానాన్ని అందించి, వారి సంపూర్ణ శ్రేయస్సు మరియు అభివృద్ధికి దోహదపడటం వారు తెలియజేశారు.

భాజపా రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యురాలిగా యువశ్రీ

గాజువాక, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యురాలిగా గాజువాక 69వ వార్డుకు చెందిన ఈగలపాటి యువశ్రీ నియమితులయ్యారు. ఈ మేరకు అధిష్టానం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్షేత్రస్థాయిలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. యువశ్రీ నియామకంపై గాజువాక నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువశ్రీ నియామకంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతమోతుందని ధీమా వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా యువశ్రీ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్ట్ అచ్చిరాజు వర్ధంతి సందర్భంగా అన్నదానం,వస్త్రదానం

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్ట్ మడిపల్లి అచ్చిరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం వన్ టౌన్‌లోని వివేకానంద ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే అక్కడ నివసిస్తున్న వృద్ధులకు వస్త్రదానం చేశారు. ముందుగా అచ్చిరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ, అచ్చిరాజు వర్ధంతి సందర్భంగా సుమారు 200 మందికి అన్నదానం నిర్వహించడంతో పాటు ఆశ్రమంలోని వృద్ధులకు వస్త్రదానం చేయడం జరిగిందన్నారు. అచ్చిరాజు జర్నలిస్ట్‌గా, వివేకానంద సంస్థ సభ్యునిగా అనేక సేవలు అందించారని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో పెళ్లి... పెళ్ళికొడుకు ఆత్మహత్య

ఆరిలోవ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

రెండు రోజుల్లో పెళ్లి జరగవలసిన ఆ ఇంట్లో పెళ్ళికొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే... మారికి వలస ప్రాంతానికి చెంది నతాడేలా చంద్రశేఖర్ (26) సాగర్ నగర్ వద్ద గల చిత్రలహరి స్టూడియోలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మరో రెండు రోజుల్లో అంటే శుక్రవారం ఇతనికి పెళ్లి జరగవలసి ఉంది. కానీ ఏం జరిగిందో ఏమో గాని మంగళవారం అర్ధరాత్రి చంద్రశేఖర్ పురుగులు మందు త్రాగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రెండు రోజుల్లో పెళ్లి జరగవలసి ఉండగా ఇంతటి ఘోరం జరిగేసరికి ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు. ఈ కేసు ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాకారమవుతున్న రైల్వే స్వప్నం..

- విశాఖకు కొత్త వెలుగులు!
- జూన్ 1న దక్షిణ కోస్తా జోన్ నోటిఫికేషన్
- కేంద్ర రైల్వే మంత్రి ప్రకటనపై హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడబోతోంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. జూన్ ఒకటిన ఈ జోన్‌ను అధికారికంగా నోటిఫై చేయబోతున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ చేసిన ప్రకటనపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చారిత్రక నిర్ణయంపై గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. అమరావతి నుంచి హైదరాబాద్‌కు కేవలం 70 నిమిషాల్లోనే చేరుకునేలా బుల్లెట్ రైలు ప్రాజెక్టును పట్టాలెక్కించడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. కలకత్తా చెన్నై మధ్య ప్రస్తుతం ఉన్న రెండు రైల్వే లైన్లను నాలుగు లైన్లుగా విస్తరించాలన్న నిర్ణయంతో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ విశాఖ వేదికగా రానుండటం ఈ ప్రాంత యువత భవిష్యత్తును మార్చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రధాని మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేశ్‌ల సమన్వయంతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతోంది. ఏపీ బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుల కృషి ఫలితంగానే రైల్వే జోన్ కల నిజమైంది. త్వరలోనే విశాఖ నగరం ప్రపంచ పటంలో కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది" అని నరసింగరావు ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

- మే 31 లోపు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలి
- వైజాగ్ విమానాశ్రయం మూసివేత ప్రతిపాదన విరమించుకోవాలి
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్

విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు కష్టాల్లో , కన్నీళ్లతో అప్పుల్లో ఉన్నారని రెండు మూడు రూపాయలకు వడ్డీలకు తెచ్చి బిడ్డలను చదివించుకుంటున్నారని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ ఇవ్వకపోవడం దారుణమని చెప్పారు. మే 31 లోపు 30 వేల కోట్ల రూపాయలు బకాయిలు ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. 1958లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పిఆర్సి అమలు చేశామని. గత ఎనిమిది సంవత్సరాలుగా పీఆర్సీ, నాలుగు డిఏలు పెండింగ్ లో పెట్టడం వలన కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లిస్తున్నారు కష్టపడి పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు, ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని ఆయన తెలిపారు ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు కష్టాలు, నష్టాలు, కన్నీళ్లను గుర్తించి వారి సమస్యలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లాలో జర్నలిస్టు హత్యకు గురికావడం అత్యంత బాధాకరమని జర్నలిస్టు కుటుంబానికి కుటుంబానికి 25 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించి జీవిత ఖైదు పడేలా పోలీసు యంత్రాంగం కృషి చెయ్యాలని ఆయన అన్నారు. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పటికే రెండుసార్లు టెండర్లు పిలిచి భోగాపురం ఎయిర్ పోర్టు రావడం మంచిదే కానీ అంతర్జాతీయ గుర్తింపు పొంది, మంచి సేవలు అందిస్తున్న వైజాగ్ విమానాశ్రయాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ప్రధాని నరేంద్ర మోడీ నోటి నుంచి ప్రకటన రావాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి రావాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ కొరతను అధిగమించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం తో ప్రజలు అష్ట, కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చిత్రకళా బ్రహ్మ రాజా రవివర్మకు ఘన నివాళి

గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త

ఆధునిక భారతీయ చిత్రకళా పితామహుడు రాజా రవివర్మ జయంతి వేడుకలను మల్కాపురం శాఖా గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం చిత్రకళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవివర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాజువాక లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సత్యాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. భారతీయ చిత్రకళను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడు రవివర్మ అని కొనియాడారు. అనంతరం కళారత్న సుంకర చలపతి రావు మాట్లాడుతూ.. రవివర్మ జీవిత విశేషాలను కొనియాడారు. హిందూ దేవతలకు మానవ రూపాలను అద్భుతంగా సృష్టించి, సామాన్యుల ఇళ్లకు సైతం కళను పరిచయం చేసిన ఖచిత్రకళా బ్రహ్మఖి ఆయనని పేర్కొన్నారు. ఈ వేడుకలో చిత్రకారులు శ్రీనివాస్, మనోహర్, బాలు, మహేష్, శంకర్షణ తదితరులు పాల్గొని తమ నివాళులు అర్పించారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** సెక్షన్ 13(4) క్రింద సర్ఫేసి యాక్ట్, 2002 (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత/లుకు దిగువ పేర్కొనబడిన బకాయి సొమ్ములు, తదుపరి వడ్డీ / వ్యయాలు మొ॥నవి సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

1. ఋణగ్రహీత పేరు : శ్రీ శ్రీనివాస్ యర్రంశెట్టి, R/o ఫ్లాట్ నెం.101, గ్రౌండ్ ఫ్లోర్, అర్బన్ హోమ్స్, డి నెం.31-45-16/20, ప్రశాంతి నగర్ లేఅవుట్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం. లోన్ అకౌంట్ నెం : 711700004505 & 711700005985, ఏరియా ఆఫీస్ : గాజువాక, డిమాండ్ నోటీసు తేది : 15.12.2025, బకాయి మొత్తం : తేది.15.12.2025 నాటికి రూ.3,60,194.12/- (అక్షరాల మూడు లక్షల అరవై వేల నూట తొంభై నాలుగు రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) + తేది.16.12.2025 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 28.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక మండలం, కుర్మన్నపాలెం, సర్వే నెం.35/4, 35/5, 35/9 మరియు 35/14 భాగం నందు మొత్తం విస్తీర్ణం 400 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల స్థలం నందు "అర్బన్ హోమ్స్" గ్రౌండ్ ఫ్లోర్ నందు ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101 డోర్ నెం.31-45-16/20, ప్లాట్ నెం.26 & 27, మున్సిపల్ పన్ను అసెస్‌మెంట్ నెం.520100 1088208645, ఎలక్ట్రికల్ SE నెం.11133000 K300237 తో మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల విస్తీర్ణం గల కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.47 & 48, పడమర: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.96 లోని ఖాళీ స్థలం, దక్షిణం: హరిత ఎన్క్లేవ్. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

2. ఋణగ్రహీత పేరు : శ్రీ బాల్జీ బోదపాటి, నివాస ఫ్లాట్ నెం.503, 4వ అంతస్తు, డి నెం.2-109/58, ప్రశాంతి నిలయం, బింద్రా నగర్, పిఎస్‌ఆర్ లే-అవుట్, మిథిలాపురి వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం. లోన్ అకౌంట్ నెం : 711500004201 & 7115000071525, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, డిమాండ్ నోటీసు తేది : 21.12.2024, బకాయి మొత్తం : తేది.21.12.2025 నాటికి రూ.12,10,836.65/- (అక్షరాల పన్నెండు లక్షల పది వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే) + తేది.22.12.2025 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 28.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, విశాఖపట్నం జిల్లా పరిధిలోని మధురవాడ గ్రామం, పట్టా నెం.2659 (పాత సర్వే నెం.318/2) మరియు కొత్త సర్వే నెం.284/2 నందు విస్తీర్ణం 747 చ॥గ॥లు లేదా 624.429 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 37.35 చ॥గ॥లు లేదా 31.22 చ॥మీ॥ల స్థలం నందు "ప్రశాంతి నిలయం" నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1035 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) స్లాబ్ లెవెల్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.503 (వెస్ట్ ఫేసింగ్) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.15 స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.20 స్థలం, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు గల రోడ్డు. నాలుగవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.503 (వెస్ట్ ఫేసింగ్) హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం: ఫ్లాట్ నెం.504, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

3. ఋణగ్రహీత పేరు : శ్రీమతి దొక్కు సత్యశ్రీ మరియు శ్రీ డి.డి.ఎస్. శ్రీనివాస రావు. లోన్ అకౌంట్ నెం : 711700007418 & 711700011224, ఏరియా ఆఫీస్ : గాజువాక, డిమాండ్ నోటీసు తేది : 09.01.2026 (డిమాండ్ నోటీసును తేది.24.02.2026 న ఆంధ్రప్రభ మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికలలో ప్రచురించడమైనది.) బకాయి మొత్తం : రూ.26,46,963.50/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయల యాభై పైసలు మాత్రమే) + తేది.10.01.2026 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 28.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క అధికార పరిధి, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి. గాజువాక మండలం, తుంగ్లాం గ్రామం, సర్వే నెంలు.61/16, 61/17, 78/13, 78/14, 78/15, 78/16, 78/17, 78/18, 78/19 నందు మొత్తం విస్తీర్ణం 14924.4 చ॥గ॥లు లేదా 12478.738 చ॥మీ॥లులోని స్థలం కలదు. హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర: 60 అ॥ల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: బ్లూమ్స్ ఫీల్డ్స్ లే-అవుట్, దక్షిణం: ఇతరుల భవనములు మరియు విక్రేత నెం.1కి చెందిన స్థలం.
పైన పేర్కొన్న మొత్తం స్థలం నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా విస్తీర్ణం 36 చ॥గ॥లు లేదా 30.100 చ॥మీ॥లులోని "సువర్ణ శ్రీనివాసం" యొక్క "నారాయణాద్రి" అను పేరు గల బ్లాక్-F నందు నాలుగవ అంతస్తులోని విస్తీర్ణం 965 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.504 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.504 హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు & ఓపెన్ టు స్కై.

4. ఋణగ్రహీత పేరు : శ్రీ దెంకాడ అనంద్ కుమార్, నివాస డి.నెం.12-175, లక్ష్మీ నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం. లోన్ అకౌంట్ నెం: 711700003999 & 711700004000, ఏరియా ఆఫీస్ : గాజువాక, డిమాండ్ నోటీసు తేది : 19.12.2024, బకాయి మొత్తం : తేది.19.12.2024 నాటికి రూ. 6,33,024.62/- (అక్షరాల ఆరు లక్షల ముప్పై మూడు వేల ఇరవై నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేది.20.12.2024 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 28.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం, గోపాలపట్నం, లక్ష్మీ నగర్, బ్లాక్-C, పాత సర్వే నెం.1, కొత్త సర్వే నెం.1/4, డి నెం. 12-175 నందు స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 12 అ॥ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: వేదుల రామారావు గారి ఆస్తి, పడమర: సూర్యనారాయణ గారి ఆస్తి, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు గల రోడ్డు.

5. ఋణగ్రహీత పేరు : శ్రీ జొన్నాడ రాజా రావు మరియు శ్రీమతి జొన్నాడ కోట తులసి, నివాస ఫ్లాట్ నెం.22, డి.నెం.18-465, కో-ఆపరేటివ్ కాలనీ, చోడవరం. లోన్ అకౌంట్ నెం: 711500006432 & 711500009054, ఏరియా ఆఫీస్ : విశాఖపట్నం, డిమాండ్ నోటీసు తేది : 27.05.2025, బకాయి మొత్తం : తేది.27.05.2025 నాటికి రూ.13,94,179.27/- (అక్షరాల పదమూడు లక్షల తొంభై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + తేది.28.05.2025 నాటి నుండి వర్తించు తదుపరి వడ్డీతో కలిపి. లాంఛనాత్మక స్వాధీనత తేది: 28.04.2026.
షెడ్యూల్ ఆస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, చోడవరం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, చోడవరం మండలం, చోడవరం గ్రామ పంచాయతీ, వార్డు నెం.18, బ్లాక్ నెం.18, సర్వే నెంలు.16/3, 24/1 నుండి 24/19, చోడవరం నుండి లక్ష్మీపురం వెళ్ళు రోడ్డుకి తూర్పు వైపున, డోర్ నెం.18-465 దగ్గర, చోడవరం గ్రామ పంచాయతీచే ఆమోదించబడిన, కో-ఆపరేటివ్ కాలనీ, ప్లాట్ నెం.22 నందు విస్తీర్ణం 157 చ॥గ॥లు లేదా 131.880 చ॥మీ॥ల స్థలం నందు నిర్మించిన RCC రూఫ్ రెసిడెన్షియల్ భవనం డోర్ నెం.22, 18-465 తో కలదు. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.23లోని ఖాళీ స్థలం, పడమర: ప్లాట్ నెం. 21లోని ఖాళీ స్థలం, ఉత్తరం: లక్ష్మీపురం నుండి చీడికాడ వెళ్ళు రోడ్డు, దక్షిణం: 20 అ॥ల వెడల్పు గల రోడ్డు.

ఇప్పటి నుండి "సెక్యూర్డ్ ఆస్తులు" అని పిలువబడును.

పైన పేర్కొన్న ఋణగ్రహీతలు, సదరు బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ పైన తెలిపిన ఆస్తిని పైన పేర్కొన్న తేదీలో లాంఛనాత్మకంగా స్వాధీనపరచుకున్నారని తెలియచేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన పైన పేర్కొనబడిన బకాయి మరియు వడ్డీ కలిపి మొత్తమునకు లోబడి వుంటాయి. సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీతలు తమ యొక్క తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

తేది.28.04.2026 న నా స్వహస్తములతో కంపెనీ ముద్రతో జారీచేయబడినది.

తేది.28.04.2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

మోసయ్యాపేట అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీకారం...

రోడ్లు, డ్రైనేజీకి రూ.30 లక్షల మంజూరు

అచ్చుతాపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం మోసయ్యాపేట పంచాయితీ లో అభివృద్ధి పనులకు ఊపిరి పోస్తూ స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ ప్రజల దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపుతూ స్మశానం రోడ్డుతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయడం గ్రామంలో హర్షం నింపింది. గ్రామంలో కొత్త మోసయ్యాపేట స్మశానం రహదారి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయగా, దీర్ఘకాలంగా ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యను స్వయంగా పరిశీలించి పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోకి వచ్చి పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారులతో కలిసి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయించారు. డ్రైనేజీ పనులను రెండు దశల్లో చేపట్టేలా నిర్ణయించారు. ఫేస్-1లో ఈగల అప్పలనాయుడు ఇంటి నుంచి అనకాపల్లి మెయిన్ రోడ్ వరకు కాలువ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. ఫేస్-2లో ఎంపీపీ స్కూల్ నుంచి కమ్మోజి రమణ ఇంటి పక్కగా, రాజన్న భాస్కర్ ఇంటి ముందు నుంచి ఎలమంచిలి మెయిన్ రోడ్ వరకు డ్రైనేజీ పనులకు మరో రూ.10 లక్షలు కేటాయించారు. ఈ పనులకు సంబంధించి అవసరమైన పంచాయతీ తీర్మానాలు కూడా పూర్తి చేయించగా, అధికారులతో కలిసి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అయితే, ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులపై అనవసర రాజకీయాలు చేయాలని కొందరు ప్రయత్నించడం విచారకరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గతంలో గ్రామానికి నిధులు సమకూర్చని వారు ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే తీసుకుంటున్న అభివృద్ధి చర్యలు మోసయ్యాపేటను మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మోసయ్యపేటలో కొత్త డ్రెయిన్ నిర్మాణంపై గ్రామస్తుల ఆందోళన

అచ్చుతాపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం, మోసయ్యపేట గ్రామంలో ప్రతిపాదిత డ్రెయిన్ నిర్మాణంపై స్థానిక గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలోని సుమారు 30 కుటుంబాలు తమ సొంత జిరాయితి స్థలాల గుండా డ్రెయిన్ నిర్మించేందుకు అధికారులు సిద్ధపడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని వినాయకుని ఆలయం నుంచి బ్యాంక్ వరకు ఉన్న రహదారి మరియు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్‌ను గ్రామస్తులే తమ ఖర్చులతో నిర్మించుకున్నట్లు వారు తెలిపారు. అయితే ప్రస్తుతం హాస్టల్ మార్గంలోని సీసీ రోడ్డు సమీపం నుంచి పాత కొండ గెడ్డ మార్గాన్ని పక్కనపెట్టి, నివాస ప్రాంతం గుండా కొత్త డ్రెయిన్ నిర్మించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పాత గెడ్డ మార్గం ద్వారా కాలువ నిర్మిస్తే గ్రామానికి మేలు జరుగుతుందని, కానీ ఇళ్ల మధ్యగా మురుగు కాలువ నిర్మిస్తే పైభాగం నుంచి వచ్చే మురుగు నీరు తమ ప్రాంతంలో చేరి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల అభిప్రాయం లేకుండా చేపడుతున్న ఈ పనులను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, పూర్వపు గెడ్డ మార్గం ద్వారానే డ్రెయిన్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై గ్రామస్తులు ఎంపీడీవో చిన్నారావు కి వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మండలంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు

సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, రూరల్ ఎస్సై ఉపేంద్ర

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని పిఎన్ఆర్ పేట, బయ్యవరం గ్రామాలలో గ్రామ పెద్దలు యువత సహకారంతో నేరాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావులను ప్రారంభించారు. సిఐ ధనుంజయరావు మాట్లాడుతూ మండలం పరిధిలో గల మిగతా గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాలు అరికట్టడమే కాకుండా గ్రామాలలో భద్రత పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రజల సహకారమే సమాజ భద్రతకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం

100 రోజుల యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని పిఎన్ఆర్ పేట, బయ్యవరం గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వందరోజుల యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే తీవ్ర అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, సామాజిక ప్రభావాల గురించి వివరంగా తెలియజేశారు. డ్రగ్స్ వినియోగించే వ్యక్తులపై పోలీసులు తీసుకునే కఠిన చర్యల గురించి కూడా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పాటించవలసిన ట్రాఫిక్ నియమాలు, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలు వ్యక్తిగత కుటుంబ స్థాయిలో తీవ్రమైన నష్టాలు కలిగిస్తాయని హెచ్చరించారు. యువత ఇలాంటి చెడు అలవాటుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

పాడి రైతులకు స్టీల్ క్యాన్‌లు పంపిణీ

ఆనందపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బోని పాల సేకరణ కేంద్రంలో బుధవారం పాడి రైతులకు స్టీల్ క్యాన్ లను పంపిణి చేశారు. 2025-2026 సంవత్సర కాలంలో సుఖీభవ కార్డు కలిగిన 68 మంది పాడి రైతులకు ప్రోత్సాహకంగా విశాఖ డెయిరీ విజయ నగరం యూనిట్ మేనేజరు కె.వేణుగోపాల్ స్టీలు క్యాన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విశాఖ డెయిరికి పాలను అందిస్తున్న పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. సంఘ అధ్యక్షుడు దొకర శ్రీను, మాజీ సర్పంచ్ సురాల సత్యవర ప్రసాద్ రావు, విశాఖ డెయిరీ వెటర్నరీ డాక్టర్ అప్పలనాయుడు, వేతన కార్యదర్శి బోని అప్పలరాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

మధ్యతరగతి మనసుల మర్మాన్ని ముద్రించిన 'ఆమె కథ'

నాటిక నుంచి డిజిటల్ తెరకు -రచయిత పి.టి.మాధవ్ ప్రతిభకు మరో ముద్ర

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విశాఖకు చెందిన ప్రముఖ న్యాయవాది, సినీ--నాటక రచయిత, గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత పి.టి.మాధవ్ రచించిన "చెరిగిపోని చిరునామా" నాటిక ఆధారంగా రూపొందిన "ఆమె కథ" ప్రస్తుతం ఈటీవీ విన్ 'కథాసుధ'లో ప్రసారం అవుతూ ప్రేక్షకుల హృదయాలను కదిలిస్తోంది. ఈ నెల 26 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ కథ భావోద్వేగాలకు అద్దం పట్టే మధ్యతరగతి జీవితాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తోంది. ఓ సాధారణ గృహిణి చిన్న కోరిక చుట్టూ తిరిగే ఈ కథలో జీవన వాస్తవాలు స్పష్టంగా ప్రతిబిం బిస్తాయి. జీవితాంతం తన ఇంట్లో ఒక ఎయిర్ కండీషనర్ (ఏసీ) పెట్టించుకోవాలని కలగన్న ఆమె ఆశ, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల నెరవేరదు. కుటుంబ అవసరాలకే ప్రాధాన్యత ఇస్తూ భర్త ఆ కోరికను వాయిదా వేస్తూ వస్తాడు. కానీ విధి వింతగా ఆ కల నెరవేరేలోపే ఆ ఇల్లాలు కన్నుమూస్తుంది.ఇక్కడే కథ హృదయాన్ని తాకుతుంది. మరణించిన భార్యను రెండు రోజుల పాటు ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచిన భర్త, ఊరికి వెళ్లిన కుమారుడిని ఆలస్యంగా రావాలని కోరే సన్నివేశం ప్రేక్షకులను కదిలిస్తోంది. "నువ్వు వస్తే వెంటనే తీసుకెళ్తారు. కనీసం ఐస్ బాక్స్‌లో అయినా మీ అమ్మని అలాఉండనివ్వు" అనే భావోద్వేగ సంభాషణ ప్రతి ఒక్కరినీ ఆలోచనలో ముంచెత్తుతోంది. ఈ కథలో గృహిణిగా ఆమని అద్భుతమైన నటనతో మెప్పించగా, భర్త పాత్రలో దేవి ప్రసాద్ సహజత్వాన్ని ప్రతిబింబించారు. పి.టి.మాధవ్ అందించిన కథకు ప్రముఖ సినీ రచయిత దివాకర్ బాబు మాటలు అందించారు. గాత్రెడ్డి హరి ప్రసాద్ దర్శకత్వం వహించగా, నిర్మాతగా నవీన్ యాతగారు వ్యవహరించారు. ఇక మూల నాటిక "చెరిగిపోని చిరునామా" పలు వేదికలపై ప్రదర్శింపబడి ప్రేక్షకుల ప్రశంసలతో పాటు అనేక బహుమతులు అందుకుంది. ఇప్పుడు అదే కథ ఆధారంగా వచ్చిన "ఆమె కథ" డిజిటల్ వేదికపై విశేష స్పందన సాధిస్తూ మధ్యతరగతి భావోద్వేగాలను ప్రతిధ్వనింపజేస్తోంది.

అన్నవరం సత్యదేవుని సేవలో మోడేకుర్తి

గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త

అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో విశాఖకు చెందిన రచ యిత, రేడియో ఆర్టిస్టు మోడేకుర్తి వీరవెంకట సత్య నారాయణ తన గళంతో భక్తులకు సేవలందిస్తున్నారు. ఈ నెల 26న ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా కొండపై గల పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సెంటర్ ద్వారా ఆయన స్వచ్ఛందంగా విధులు నిర్వహిస్తున్నారు. మైక్ ద్వారా భక్తులకు స్వామివారి విశిష్టతను వివరిస్తూనే రద్దీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు అందజేస్తున్నారు. ఆయన సేవలను దేవస్థానం అధికారులు అభినందిం చారు. అన్నవరానికి చెందిన సత్యనారాయణ ఉద్యోగ రీత్యా విశాఖలో స్థిరపడ్డారు. గత మూడేళ్లుగా సత్యదేవుని ఉత్సవాల్లో, అలాగే ఐదేళ్లుగా సింహాచలం చందనోత్సవం, గిరిప్రదక్షిణ సమయాల్లో అనౌన్సర్‌గా సేవలందిస్తున్నారు. వీటితో పాటు అరసవిల్లి, శాలిహుండం, విశాఖ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం, అనకాపల్లి నూకాంబికా అమ్మవారి దేవస్థానం, అప్పికొండ సోమేశ్వర స్వామి ఉత్సవాల్లోనూ పబ్లిక్ అనౌన్స్‌మెంట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ల ద్వారా భక్తులకు మార్గనిర్దేశం చేస్తూ పోలీస్, దేవస్థాన అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు.

సమన్వయంతోనే ఒత్తిడి లేని జీవితం

గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త

వ్యక్తిగత ఇష్టాలు, కుటుంబ బాధ్యతలు, వృత్తిగత లక్ష్యాల మధ్య సమన్వయం ఉన్నప్పుడే ఒత్తిడి లేని జీవితం సాధ్యమని వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫాదర్ డాక్టర్ విజయ్ జోసెఫ్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భావోద్వేగాలను నియంత్రించుకుంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. ఒత్తిడిని అధిగమించడం, విద్యార్థులను ప్రోత్సహించడం, కుటుంబానికి సమయం కేటాయించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అరట్లకోటలో "స్వచ్ఛ పథం" కార్యక్రమం

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని అరట్లకోటలో బుధవారం "స్వచ్ఛ పథం" కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను సమర్థవంతగా చేపట్టాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని పాయకరావు పేట మండలంలో అరట్లకోట గ్రామం నుంచే ప్రారం భించామని డిప్యూటీ ఎంపిడిఓ వైవి సత్యనారాయణ తెలిపారు. ప్రతీ బుధవారం ఈ "స్వచ్ఛ పథం" కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరట్లకోటలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లతో తొలగించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధూళి రమేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్, హరిత రాయబారులు జిగటాల నాని, జిగటాల ఆదియ్య పాల్గొన్నారు.

విశాఖలో పెట్రోల్, డీజిల్ కొరతపై అపోహలు నమ్మొద్దు

రేసపువానిపాలెం వద్ద హెచ్.పి. పెట్రోల్ బంకు తనిఖీలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



విశాఖపట్టణం నగరంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే ప్రచారం పూర్తిగా అసత్యమని, ప్రజలు అపోహలకు లోనవ కుండా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ స్పష్టం చేశారు. బుధవారం రేసువాని పాలెం పరిధిలోని రామాటాకీస్ సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. సివిల్ సప్లైస్, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. స్టాక్ బుక్ ను తనిఖీ చేసి పలు అంశాలపై అధికారులను, బంకు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 123 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, ఎక్కడా ఇంధన కొరత లేదని పేర్కొన్నారు. గత వారం రోజులుగా రాష్ట్రమంతటా డ్రై అవుట్ ఘటనలు చాలా తక్కువగా ఉన్నప్పటికీ, ఒకటి రెండు బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ లేకపోవడం వల్ల కొరత ఉందనే అపోహలు వ్యాపించాయని గుర్తు చేశారు. తప్పుడు ప్రచారాల కారణంగా సాధారణ స్థాయి కంటే అధికంగా ఇంధన విక్రయాలు జరుగుతున్నాయని, దీంతో కొన్ని బంకుల వద్ద క్యూలు కనిపిస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ అయిపోతుందనే భయంతో ప్రజలు పానిక్ బైయింగ్‌కు దిగకూడదని సూచించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి అన్ని ఆయిల్ కంపెనీల వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే ఇంధనం తీసుకోవాలని, అనవసరంగా నిల్వ చేసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పానిక్ బైయింగ్ వల్ల అనవసర రద్దీ పెరగడమే కాకుండా ఇతరులకు ఇబ్బందులు కలుగుతా యన్నారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణంగానే ఉందని, ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయనతో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు, ఏఎస్వో కళ్యాణి, లీగల్ మెట్రాలజీ అధికారులు అప్పలరాజు, దామోదర్ నాయుడు, హెచ్.పి. సేల్స్ ఆఫీసర్ యామిని తదితరులు ఉన్నారు.

పోలమాంబ ఆలయం వద్ద బంకును తనిఖీ చేసిన జేసీ

పోలమాంబ ఆలయం వద్దనున్న హెచ్.పి. పెట్రోల్ బంకును జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. స్టాక్ బుక్కులను పరిశీలించటంతో పాటు నిర్వాహకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని ఈ సందర్భంగా చెప్పారు.

డీఆర్‌డీవో-నేవీ సంయుక్తంగా నౌక వ్యతిరేక క్షిపణి విజయవంత పరీక్ష

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

భారత రక్షణ పరిశోధన సంస్థ (డిఆర్‌డిఓ), భారత నౌకాదళం కలిసి నావల్ యాంటీ-షిప్ మిసైల్- షార్ట్ రేంజ్ తొలి సాల్వో ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించాయి. ఒడిశా తీరంలోని బంగాళాఖాతంలో నేవీ హెలికాప్టర్ వేదిక నుంచి ఈ ప్రయోగాలు చేపట్టారు. ఈ పరీక్షలో ఒకే హెలికాప్టర్ నుంచి వరుసగా రెండు క్షిపణులను ప్రయోగించడం విశేషం. ఈ సందర్భంగా అన్ని లక్ష్యాలు విజయవంతంగా సాధించబడినట్లు అధికారులు తెలిపారు. రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ సిస్టమ్, టెలిమెట్రీ వంటి ఆధునిక పరికరాలతో పరీక్ష వివరాలను నమోదు చేశారు. ఈ క్షిపణి నీటి ఉపరితలాన్ని ఖచ్చితంగా తాకే సామర్థ్యాన్ని కూడా ప్రదర్శించింది. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలు, ఫైబర్-ఆప్టిక్ జైరోస్కోప్ ఆధారిత ఇనర్షియల్ నావిగేషన్ సిస్టమ్ వంటి కీలక భాగాలు ఇందులో వినియోగించబడ్డాయి. ఈ మిసైల్‌ను హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ నేతృత్వంలో, డీఆర్‌డీవోకు చెందిన ఇతర ప్రయోగశాలలు కలిసి అభివృద్ధి చేశాయి. ఈ విజయంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో, నౌకాదళం, వైమానిక దళం మరియు పరిశ్రమ భాగస్వాములను అభినందించారు. ఈ మిసైల్ అభివృద్ధి భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారు. డీఆర్‌డీవో చైర్మన్ డా. సమీర్ వి. కామత్ కూడా ఈ విజయంపై శాస్త్రవేత్తల బృందాలను అభినందించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఇంటర్ డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళా-2026

ఇంజినీరింగ్ విభాగం ఓవరాల్ ఛాంపియన్

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్, వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ మేళా-2026 ఉత్సాహ భరితంగా ముగిసింది. ఈ కార్యక్రమా నికి డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షు రాలు జ్యోత్స్నా బోహ్రా గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రీడా మేళాలో వివిధ విభాగాల నుంచి ఉద్యోగులు పాల్గొని క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్ వంటి క్రీడల్లో తమ ప్రతిభను చాటారు. ఓవరాల్ ఛాంపియన్‌గా ఇంజినీరింగ్ విభాగం 34 పాయింట్లతో విజేతగా నిలిచింది. మెకానికల్ (సీ అండ్ డబ్ల్యూ) విభాగం 32 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచి పోటీ తీవ్రతను ప్రతిబింబించింది.

జట్టు పోటీల ముఖ్యాంశాలు

మహిళల క్రికెట్‌లో ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ జట్టు విజేతగా నిలిచింది. ఆపరేటింగ్ జట్టు బాల్ బ్యాడ్మింటన్, పురుషుల క్రికెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఎలక్ట్రికల్ (ఓపి) జట్టు మహిళల క్యారమ్స్, పురుషుల చెస్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. మెకానికల్ (సీ అండ్ డబ్ల్యూ) జట్టు పురుషుల వాలీబాల్, ఫుట్‌బాల్‌లో విజయం సాధించింది. కమర్షియల్ జట్టు టేబుల్ టెన్నిస్ (పురుషులు అండ్ మహిళలు)లో అద్భుత ప్రతిభ చూపింది. డిఎల్ఎస్ జట్టు మహిళల షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఎస్ అండ్ టీ జట్టు పురుషుల టెన్నిస్‌లో విజయం సాధించింది. బుధవారం జరిగిన పోటీల్లో... మహిళల తాడు లాగుడు పోటీలో ఇంజినీరింగ్ జట్టు విజేతగా నిలిచింది. పురుషుల తాడు లాగుడు పోటీలో మెకానికల్ (సీ అండ్ డబ్ల్యూ) జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా డిఆర్ఎం లలిత్ బోహ్రా మాట్లాడుతూ ఈ క్రీడా మేళా ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని బలపరిచిందన్నారు. వాల్తేర్ డివిజన్ ఉద్యోగుల సమగ్ర అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

విశాఖలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

బాలల సంరక్షణ, సంక్షేమంపై విశాఖపట్నం జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుల ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో బాలల హక్కులు, రక్షణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. "పరిరక్షణ కోసమే నిర్బంధం, యూనిట్ ద్వారా విచారణ" అంశంపై అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. బాలలపై జరిగే అక్రమాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జువెనైల్ జస్టిస్ బోర్డు, ప్రత్యేక బాలుర గృహం నిర్వహణ, బాలల భద్రత, పునరావాసంపై తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. బాలల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్‌గా కె.దివ్యలత నియామకం

-ఏపీసీఆర్‌డీఏలో జాయింట్ డైరెక్టర్‌గా వి.శిల్ప బదిలీ

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:

ఏపీసీఆర్‌డీఏ ప్లానింగ్ విభాగంలో జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె. దివ్య లతను వీఎంఆర్‌డీఏ లో చీఫ్ అర్బన్ ప్లానర్‌గా డిప్యూటేషన్‌పై నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో చీఫ్ అర్బన్ ప్లానర్‌గా పనిచేస్తున్న వి.శిల్పను అమరావతిలోని ఏపీసీఆర్‌డీఏలో జాయింట్ డైరెక్టర్‌గా డిప్యూటేషన్‌పై నియమించారు. ఈ బదిలీలకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని పట్టణ, గ్రామీణ ప్రణాళిక డైరెక్టర్, ఏపీసీఆర్‌డీఏ కమిషనర్, వీఎంఆర్‌డీఏ కమిషనర్‌లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

విశాఖలో "స్వచ్ఛ పథం" కార్యక్రమానికి శ్రీకారం

-గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ విశాఖపట్నం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పి. నారాయణమూర్తి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం పరిధిలో రాజయ్యపేట, పినగడి గ్రామ పంచాయతీలు, పెందుర్తి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ విధానం, రోడ్ల పరిశుభ్రత, కాలువల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి బుధవారం "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం అమలులో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ కార్యక్రమ అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం, చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోంది. "స్వచ్ఛ గ్రామం - ఆరోగ్యకర జీవనం" లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు

అనకాపల్లి ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం బుధవారం లెక్కించారు. ఈనెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు మొత్తం 19రోజులలో భక్తులు అమ్మవారికి సమర్పించిన ముడుపులు, మొక్కుబడులను మండపంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుగా రూ 53, 24,668లు, బంగారం 6 గ్రాములు 950 మిల్లీగ్రాములు, వెండి 400 గ్రాములు వచ్చినట్లుగా దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ పాల్గొనగా హుండీల లెక్కింపునకు దేవస్థానము సిబ్బంది, పూజారులు, శ్రీవారిసేవ సభ్యులతోను, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ పదం.. స్వచ్ఛ ఆంధ్ర మన అందరి బాధ్యత

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ఏప్రిల్ 29, ప్రభాతవార్త

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆ గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఇందుకు ప్రతి ఒక్కరూ గ్రామాల పరిశుభ్రతకు కృషి చేయాలని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మంగా చేపడుతున్న స్వచ్ఛ పదం.. స్వచ్ఛ ఆంధ్ర- సురక్షిత ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి బుధవారం ప్రతి గ్రామపంచాయతీలు శుభ్రపరుచుకునే విధిగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం చింతనిప్పుల అగ్రహారం లో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రోజు పరిశుభ్రత మన బాధ్యత గా తీసుకోవాలని మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తే ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని తెలిపారు. మన గ్రామాలు స్వచ్ఛంగా ఉంచి మొక్కలు నాటి మన గ్రామం మోడల్ విలేజ్గా తీసుకుని వచ్చే బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో భారీ పరిశ్రమలు వస్తున్నాయని, మీ పిల్లలు అందర్నీ మంచి చదువులు చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎంపీడీవో, ఆర్ డబ్ల్యు, ఎమ్మార్వో, ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నారపాక జంక్షన్లో ఘోర ప్రమాదం- ట్రిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

అచ్చుతాపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం నారపాక జంక్షన్ వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆవరాజ గ్రామానికి చెందిన కొల్లి వరహాలరావు (52) అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వరహాలరావు నారపాక రహదారి పక్కగా నడుచుకుంటూ వెళుతుండగా, అచ్చుతాపురం నుంచి విశాఖపట్నం వైపు వేగంగా దూసుకొచ్చిన బొగ్గు ట్రిప్పర్ ఆయనను బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో ఆయన సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే అక్కడికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు. ఈ మార్గంలో తరచూ టిప్పర్లు, లారీలు అదుపు లేకుండా వేగంగా వెళుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు కొంతసేపు రహదారిపై ఆందోళన చేపట్టి వాహన రాకపోకలను అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

గ్రంథాలయం భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

అనకాపల్లి ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కేంద్రంగా త్వరలో ప్రారంభం కాబోతున్న అనకాపల్లి, కొత్తూరు పంచాయతీ, కొత్తూరు జంక్షన్ వద్ద, నూతన జిల్లా గ్రంథాలయం నిర్మాణ పనులు పూర్తి కావచ్చిన సందర్భంగా గురువారం మాజీ మంత్రివర్యుల అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధిపై అవగాహన

గొలుగొండ ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మహిళలు స్వయ శక్తిగా ఎదిగేందుకు అనువైన మార్గాలను ఎంచుకోవాలని వెలుగు ఏపిఎం కరుణానిధి అన్నారు. చీడిగుమ్మల గ్రామంలో మహిళలు స్వయం ఉపాధిపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి చొరవతో స్టేట్ బ్యాంక్ యాజమాన్యంతో మాట్లాడి ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వయం ఉపాధి శిక్షణ లో భాగం గా జ్యూట్ బ్యాగులు తయారి విధానంపై అవగాహన కల్పించారు. ఇందుకు అనువైన బ్యాంకు రుణాలతో ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం నుండి ప్రతినిధులు వచ్చి మహిళలకు జ్యూస్ తయారీ బ్యాగులు తయారు చేయు విధానంపై వివరించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవిందా, సిసి మణికుమార్ తో పాటు సభ్యులు 40 శిక్షణలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రతి బుధవారం స్వచ్ఛ పదం...

గోల్కొండ ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పారిశుధ్యం మరింత మెరుగ్గా స్వచ్ఛమైన గ్రామాల కోసం ఇక ప్రతి బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అదనపు ఈవోపీఆర్డి రమణమూర్తి అన్నారు. మండల కేంద్రం గొలుగొండలో బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమంలో రోడ్ల వెంట ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి పౌరుడు ఆరోగ్యవంతమైన జీవితం, ప్రతి గ్రామం స్వచ్ఛమైన గ్రామం, స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రోడ్లన్నీ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి బుధవారం పారిశుధ్యం పనులు చేపడతామని అన్నారు. బండ్ల కేంద్రంతో పాటు పంచాయతీ కేంద్రాల ప్రధాన రహదారులను ఈ కార్యక్రమంలో శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో పలు పంచాయతీల నుండి క్లాప్ మిత్రులను పెంచి వారి ద్వారా కార్యదర్శిల పర్యవేక్షణలో ప్రతి బుధవారం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ, పప్పు శెట్టిపాలెం జోగుంపేట క్లాప్మిత్రాలతో పాటు, కార్యదర్శులు కుమార్, కోఆర్డినేటర్ మాధవ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి నుండి 17 మంది బాధితులకు 8.48 లక్షల రూపాయల చెక్కులు
పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతులమీదుగా 17 మంది బాధితులకు ఎనిమిది లక్షల 48 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య విషయమే శాస్త్ర చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసిన వెంటనే కొద్ది రోజుల్లోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అది ఒక్క కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, ఎంపీపీ రాజాన శేషు, పిఎసిఎస్ చైర్మన్ గోపి, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, జనసేన నాయకులు కోటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, లంకా ఉదయ్, కోటారు నరేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి నాయకుల ఐక్యత...

రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా పునర్నియామకంపై హర్షం

అచ్చుతాపురం ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అచ్చుతాపురం, ఆంధ్రప్రదేశ్లో పల్లా శ్రీనివాసరావు మరొకసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులవడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. గాజువాక శాసన సభ్యుడిగా ప్రజాభిమానాన్ని చాటుకున్న ఆయనకు మరోసారి కీలక బాధ్యతలు అప్పగించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎంపిక కావడం కూడా పార్టీ లోపలి శక్తి సమీకరణాలకు సంకేతంగా మారింది. పార్టీ వ్యూహాత్మక నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించే ఈ నియామకాలు, రాబోయే ఎన్నికల దిశగా టీడీపీ మరింత దూకుడు ప్రదర్శించనుందని విశ్లేషకులు చెబుతున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యుడు మరియు ఎపి యూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలు కలిసి పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “పార్టీ కేడర్ను సమీకరించడం, గ్రామ స్థాయిలో నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయడం” పల్లా నాయకత్వంలో సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్షుడిగా ఆయనకు ఉన్న అనుభవం, నాయకత్వ నైపుణ్యం టీడీపీకి కొత్త దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీడీపీకి ప్రజాదరణ పెరుగుతోందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ విధానాలు రూపుదిద్దుకుంటున్నాయని నాయకులు అన్నారు. ప్రభుత్వ భావజాలాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ నియామకాలతో పార్టీ శ్రేణుల్లో ఐక్యత మరింత బలపడిందని, భవిష్యత్ ఎన్నికల్లో విజయానికి ఇది బాటలు వేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్ను చైతన్యపరచడంలో ఈ నిర్ణయాలు కీలక మలుపు కావచ్చని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

నేషనల్ హైవే రోడ్డు ప్రమాదాలపై అనకాపల్లి పోలీస్ హై ఎలర్ట్

రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా

అనకాపల్లి, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎడిషనల్ ఎస్పి ఎల్ మోహన్ రావు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా పోలీసులకు, హైవే మొబైల్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను ఉద్దేశించి అదనపు ఎస్పి మోహన్ రావు మాట్లాడుతూ హైవే రోడ్డుపై విధులు నిర్వర్తించేటప్పుడు, హైవే మొబైల్ వాహనాలతో సైరన్ మోగించి, రేడియం జాకెట్లు ధరించి, బార్ లైట్స్ వేసి ప్రతి ఒక్క వాహనాలకు విజిల్ కొడుతూ అలర్ట్ చేయాలనీ సూచించారు. రాత్రి 10 నుండి ఉదయం 5 గంటల మధ్యలో ఫేస్ వాస్లు చేయించి, సురక్షిత డ్రైవింగ్తో గమ్యస్థానాలకు చేరుకునే విధంగా వాహనదారులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హైవే లో ఓవర్ టేక్ వల్ల ఎక్కువ ప్రమాదం ఉంది గనుక జాగ్రత్తలు వహించమన్నారు. హైవే కలిగిన పోలీస్ స్టేషన్ అధికారులతో కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ వారు, హైవే మొబైల్ సిబ్బందితో ఏకీభవించి సమన్వయశీతో కలిసి పని చేయాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న తొమ్మిది పాయింట్లులో ఫేస్ వాస్ చేయించమని హైవే సిబ్బందికి సూచించారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు, ద్విచక్ర వాహనాలు, పాదచారుల భద్రత కోసం తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేశారు. అడిషనల్ ఎస్పీ క్రైమ్, ఎస్బి సిఐ లక్ష్మి మాట్లాడుతూ ఒక ప్రమాదశీ ఒక కుటుంబాన్ని నష్టపోయేలా చేస్తుందన్నారు. పోలీస్ సిబ్బంది రాత్రి పగలు కష్టపడినా వాహనదారులు నిర్లక్ష్యం, వల్ల గాని, నిద్రమత్తు, అతివేగం మూలంగా, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పోలీసులపై మరింత బాధ్యత పెరిగిందని భావించి, బాధ్యతగా విధులు నిర్వర్తించవలసి ఉందన్నారు. ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా ఎస్పీ సూచనల మేరకు, హైవేపై ప్రయాణించే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు.

ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న తీవ్రమైన ఎండలు వడగాల్పుల దృష్ట్యా, పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టడానికి, కార్మికుల భద్రతను కాపాడడానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్తో కలిసి పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రత్యేక భద్రతా తనిఖీలు నిర్వహించాలని పారిశ్రామిక భద్రతా ఆడిట్ బృందాన్ని ఆదేశించారు. ముఖ్యంగా మండే స్వభావం గల పదార్థాలు, పేలుడు పదార్థాలు, ఇతర ప్రమాదకర రసాయనాలతో పనిచేసే కెమికల్, ఫార్మాస్యూటికల్, పెట్రోలియం, గ్యాస్ ఆధారిత పరిశ్రమలపై ఈ తనిఖీ బృందం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫైర్ హైడ్రంట్లు, ఎక్స్టింగ్యుషర్లు అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థల పనితీరు, కార్మికుల కోసం తాగునీరు, తగిన విశ్రాంతి సమయాలు, రక్షణ పరికరాల లభ్యత, బాయిలర్లు, ప్రెజర్ వెసల్స్, పైప్లైన్లు, ఎలక్ట్రికల్ సిస్టమ్స్ యొక్క భద్రత, మాక్ డ్రిల్స్ నిర్వహణ, తరలింపు ప్రణాళికలు ఆసుపత్రులతో సమన్వయం తదితర అంశాలపై తనిఖీ బృందం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి కాలంలో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, పారిశ్రామిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పరిశ్రమలు అప్రమత్తంగా ఉంటూ కార్మికుల, స్థానిక ప్రజల భద్రతను కాపాడాలని సూచించారు. పరిశ్రమల శాఖ జీఎం పి.కె.పి ప్రసాద్, జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వెంకటరమణ, బాయిలర్ల జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు, ఎపిపిసిబి ఏఈ సూర్యబాల, జిల్లా కార్మిక శాఖ అధికారి సుజాత డ్రగ్ కంట్రోల్ అధికారి ఇంద్రాణి, సీఈఐజి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలతో పిల్లల భవిష్యత్ నాశనం

తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి : సీఐ మురళీ

నక్కపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల పిల్లల జీవితాలు నాశనమవుతాయని, మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పోతాయని నక్కపల్లి సీఐ జె.మురళీ, ఎస్ఐ సాహిబా అంజుమ్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని దేవవరం గ్రామంలో సైబర్ నేరాలు, డ్రగ్స్పై ఆయన అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు వయస్సున్న బాలికల పట్ల తల్లిదండ్రులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. బాలికలకు వివాహ వయస్సు రాకుండా బాల్య వివాహాలు చేయకూడదని, ఇది నేరమని దాని వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. బెట్టింగులు,ఇతర చెడు వ్యసనాలకు యువత బానిసలైతే జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్య నారాయణ, గ్రామ పెద్ద గొర్ల నర్సింహమూర్తి, కె.సూర్య గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా...

సీఎం రిలీఫ్ ఫండ్తో రూ.2 లక్షల సహాయం

అచ్చుతాపురం ఏప్రిల్ 29 ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం ఎం. జగన్నాధపురం గ్రామంలో మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచే విధంగా ప్రభుత్వం అందించిన సహాయం స్థానిక ప్రజల్లో హర్షం నింపింది. గత ఏడాది కరణం నాగేశ్వర రావు (కాంతారావు) మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోగా, వారి భార్యకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయడంతో, ఆ సహాయ చెక్కును స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సహాయాలు కేవలం ఆర్థిక పరంగానే కాకుండా, బాధిత కుటుంబాలకు నైతిక బలాన్నీ అందిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, బాధలో ఉన్న ప్రతి కుటుంబానికి చేయూతనందించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలోనూ ఈ విధమైన సహాయాలు అందడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎం.జే.పురం మాజీ సర్పంచ్ కరెడ్ల సూర్య ప్రకాష్, మోటూరు శ్రీ వేణి, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, బాధిత కుటుంబానికి తమ సంఘీభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన ఈ సహాయం ద్వారా ఆ కుటుంబానికి కొంత ఊరటనిచ్చినందుకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ప్రజా అనుకూల కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుకున్నారు.

నేడు ప్రజా వేదిక

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం 2024-2025 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక గురువారం ఉదయం శ్రీ శక్తి ఉపాధి కార్యాలయం ఆవరణలో జరుగుతుందని ఎంపిడిఓ కే.చలపతిరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజా వేదిక సభను జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

నక్కపల్లి రూరల్ /అడ్డురోడ్డు ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో బుధవారం పీపుల్స్ హెల్త్ సొసైటీ ప్రజా ఆరోగ్య వేదిక ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు వేంపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మండల పరిషత్ ఏవో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి దెందుకూరు సీతారామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే మధు, మాజీ సర్పంచ్ ఏడిద నూక రత్నం, మాజీ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, గ్రామ టిడిపి నాయకులు కల్లేపల్లి వెంకటపతి రాజు, గ్రామ కార్యదర్శి కిరణ్ అంగన్వాడి, టీచర్లు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తుపాలమ్మ ఆలయ 9వ వార్షికోత్సవం

కసింకోట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని అచ్చర్ల గ్రామంలో గల శ్రీ తుంపాలమ్మ ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు నయనం శెట్టి రమణారావు దంపతులు, దొడ్డి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.

హిందూ సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పట్టణములోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతోత్సవాల్లో భాగంగా బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ని ఆర్యవైశ్య సంఘం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బండారు సత్య బంగారు శెట్టి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడాన్ని అమ్మవారి జన్మస్థలమైన పెనుగొండ వాసవి పెనుగొండ గా మార్చడం , ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కొత్త రాజధాని అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు గారి విగ్రహావిష్కరణ చేయడం ఆర్యవైశ్యులను గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుందరపు విజయకుమార్ ని ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కట్ట వెంకట సత్యనారాయణ, కట్టమూరు బసవరాజు, దాచేపల్లి రాజు కుసుమంచి గుప్తా, కొనగల రాజారావు, చెక్క శ్యామ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ఎస్.రాయవరం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

అడ్డరోడ్డు నుండి ఎలమంచిలి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం హ్యాండిల్ లారీకి తగిలి వాహనం అదుపుతప్పి ఎలమంచిలి మండలం ములకలపల్లి గ్రామం కు చెందిన షణ్ముఖేశ్వరరావు 16 సంవత్సరాల రోడ్డుపై పడటంతో బలమైన గాయాలు కావడంతో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించారని ఎస్ ఐ రమేష్ తెలియజేశారు. వాహనం నడుపుతున్న దువాసి రాజు, అతని కుమారుడు ఓంకారేశ్ ఎటువంటి గాయాలు కాలేదన్నారు. కేసు నమో చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టిడ్కో కాలనీవాసులకు మంచినీరు, రోడ్డు సదుపాయం కల్పించాలంటూ ఎమ్మెల్యేకు అర్జీ

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గస్థాయి జనవాని కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడ్కో కాలనీవాసు లు జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు వినతిపత్రాన్ని సమర్పించారు. టిడ్కో కాలనీలో ప్రధానంగా మంచినీటి సదుపాయం రోడ్డు సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యేకు అర్జీ పెట్టుకున్నారు. తక్షణమే ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ నానాజీని పిలిచి మంచినీటి సదుపాయం రోడ్డు సదుపాయం వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీవాసులు ప్రసాద్, హాయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు టైరు క్రింద పడి మహిళ మృతి

ఎస్రాయవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పాయకరావుపేట నుండి అనకాపల్లి వైపు వెళ్లే పల్లె వెలుగు బస్సు అడ్డ రోడ్డు వచ్చేసరికి అదే బస్సులో పాయకరావుపేట నుంచి అడ్డరోడ్డు ప్రయాణిస్తున్న గుతుకూరి కాసులమ్మ (55)ఆమె కుమార్తె ఉటుకూరి వీరలక్ష్మి ప్రయాణిస్తూ ఉండగా అడ్డు రోడ్డు జంక్షన్కి వచ్చేసరికి గుతుకూరి కాసులమ్మ బస్సు దిగి ఆమె కుమార్తె కోసం ఊటుకూరు వరలక్ష్మి బస్సులో ఉండిపోవడంతో ఆమె కూతురిని బస్సులో నుంచి దించే ఉద్దేశంతో బస్సు కొంచెం ముందుకు వెళ్ళగా బస్సు ఎక్కి మెట్లు మీద నిలబడగా వెంటనే జారీ పడిపోవడంతో బస్సు టైర్ కుడి కాలుపై ఎక్కడం తో కాలుకు బలమైన గాయం అవ్వడంతో మహిళను నక్కపల్లి ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందిందని ఎస్ఐ రమేష్ బాబు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత అత్యవసర వైద్య సేవలు : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు, ఏప్రిల్29, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ప్రభుత్వం, ఆరోగ్య శాఖ సమన్వయంతో సరికొత్త అత్యవసర చికిత్స పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి పేర్కొన్నారు. బుధవారం పీఎం రహత్ పథకం- రోడ్డు ప్రమాదం బాధితులకు అభయ హస్తం గోడ పత్రికను ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, వైద్య అధికారులతో కలిసి కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ టి.నిశాంతి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పథకానికి సంబంధించిన ముఖ్య అంశాలు వివరించారు. అత్యవసర సహాయం ప్రమాదం జరిగిన వెంటనే తక్షణ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ "112కు కాల్ చేయవచ్చని ఆమె తెలిపారు. ప్రమాద బాధితులకు 1.5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స అందించబడుతుందన్నారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, నర్సీపట్నం జిల్లాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అనేక గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చేరిన మొదటి 7 రోజుల వరకు అత్యవసర చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తారని ఆమె తెలిపారు. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు అవసరమైన అన్ని వైద్య సేవలు పథకంలో పర్యవేక్షించబడతాయిని పేర్కొన్నారు. ప్రతి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కోసం ప్రత్యేక 'ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్' సిద్ధంగా ఉంటాయినీ తెలియజేశారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడి, ఆసుపత్రిలో చేర్పించి, డిశ్చార్జ్ వరకు బాధ్యతగా చూసుకున్న వ్యక్తికి రూ.25,000 వరకు నగదు బహుమతి అందించ బడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రమాద సమయంలో సమయం వృధా చేయ కుండా బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడాలని ప్రజలకు అధికారులకుఆమె ఆదేశించారు. జిల్లా వైద్య అధికారి డా.డి.కృష్ణమూర్తి నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డా.కే.కృష్ణారావు, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ డేవిడ్, ఎడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ టి ప్రతాప్, మాతా శిశు హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా. టి.నర్సింగరావు, డాక్టర్లు వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

నేడు పాడేరు మండల సర్వసభ్య సమావేశం

పాడేరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:

ఈ నెల29వ తేదీ గురువారం పాడేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని పాడేరు ఎంపీడీఓ తేజ్ రతన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించనున్నా మన్నాడు. కావున, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమావేశానికి సకాలంలో హాజరై, తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ తేజ్ రతన్ కోరారు.

ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుదల, ప్రజలకు మరింత పాదర్శకంగా సేవలు అందించాలి

ఈ ఆఫీస్‌లోనే కార్యక్రమాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖలు 100శాతం లక్ష్యాల సాధనకు మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి కార్యక్రమాలన్నీ ఈ ఆఫీసులోనే నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ఈ ఆఫీస్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమమన్నారు. నిర్వహించిన శిక్షణల వల్ల శాఖల పనితీరులో ఎంత మార్పు వచ్చిందనే అంశంపై అధికారులతో ముఖాముఖి చర్చించారు. ఈ ఆఫీసులో కార్యక్రమాలు శిక్షణ తర్వాత శాఖల పనితీరు 100 శాతం మెరుగుపడాలన్నా రు. కీలక శాఖల అధికారులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు మరింత వేగంగా చేర్చాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు తమ వంతు కృషిని నిరంతరం కొనసాగించాలని, లక్ష్యాల సాధనలో వెనకడుగు వేయకూడదని సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఒక విభాగం బాధ్యతగా పనిచేస్తున్నప్పుడు వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యతని, అందరూ సమన్వయంతో పనిచేసినప్పుడే జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సమయ పాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చన్నారు. వచ్చే నెలలో మరొక రిఫ్రెషర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉంటుందని, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవాల న్నారు. ఈ ఆఫీసులో సందేహాలు ఉంటే శిక్షకులను సంప్రదించాలన్నారు. ఎడిషనల్ జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి కే.శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.కె సలీం, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ రాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, జూనియర్ అసిస్టెంట్ లో సీనియర్ అసిస్టెంట్లు, సూపర్ ఇండియన్స్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు భిక్షాటన

అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అరకులోయలో పెదలబుడు పంచాయతీ కార్మికులు బుధవారం బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికులు చేపట్టిన సమ్మెబాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అరకులోయ ప్రధాన అర్ధారిలో కార్మికులు వినూత్న రీతిలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బకాయి వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు. దీనిలో భాగంగానే భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. బకాయి వేతనాలు చెల్లించే వరకు కార్మికుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్మికుల పోరాటానికి సిఐటియు ఎల్లవేళలా మద్దతుగా నిలుస్తుందని అన్నారు. పంచాయితీలో పనుల పేరుతో లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని అన్నారు. గత రెండు రోజులుగా అరకులోయలో చెత్తా చెదారాలు పేరుకుపోయి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని, మరో రెండు రోజులు పరిస్థితి ఈ విధంగానే ఉంటే రోగాలు వచ్చే పరిస్థితి ఉంటుందని దీనికి పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని కార్మికులకు అండగా నిలవాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్ధించెలకు బకాయి పడ్డ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా అరకలోయిలో ప్రస్తుతం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు జరుగుతుండడంతో పేరుకు పోయిన చెత్తాచెదారాలు వలన స్థానికులు, వెంకన్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జున్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో అధికారులు తనిఖీలు

అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో బుధవారం స్థానిక తహసీల్దార్ కుమార స్వామి, అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి తమ బృందంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా అధికారుల బృందం బంకుల్లో ఉన్న ఆయిల్ నిల్వలను పరిశీలించారు. అలాగే వాహనదారులతో మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. అధికారులు మాట్లాడుతూ అరకులోయలో ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఆర్ఐ శంకరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పదం కార్యక్రమంలో పాల్గొన్న ధూళి రంగనాయకులు

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



నియోజకవర్గం రాంబిల్లి మండలంలో స్వచ్ఛ పదం కార్యక్రమంలో పాల్గొన్న యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం చెత్త నుంచి సంపదలను సృష్టించడంలో భాగంగా రూపొందించినటువంటి కార్యక్రమాన్ని స్వచ్ఛ పదం ఈ కార్యక్రమం ప్రతి బుధవారం ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమం ఉద్దేశం గ్రామాలలో ఉన్న రహదారులు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి డ్రైనేజీలను శుభ్రపరచడం అని దీనివలన పరిసరాలు అన్ని శుభ్రంగా ఉండే ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉంటారనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రతి బుధవారం తమ గ్రామాన్ని శుభ్రపరచుకోవాలని అన్నారు. అదేవిధంగా మండలానికి ఒక స్వచ్ఛ రథాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి బుధవారం స్వచ్ఛ రథానికి మన వద్ద పేరుకుపోయిన పాత సామాన్లు ఇవ్వడం ద్వారా దానికి సమాన బరువు కలగా నిత్యవసర వస్తువులను మనం తీసుకోవచ్చునని ఇది కూడా ప్రజలందరూ ఉపయోగించుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ,సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు ఊరేగింపు

ఆకట్టుకున్న వేషధారణలు

అరకులోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అరకులోయలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు సందర్భంగా బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవ మూర్తుల ఊరేగింపు అంగ రంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో స్వామివారి దేవాలయము నుండి అరకులోయ మీదుగా యండపల్లివలస వరకు తిరిగి అక్కడినుండి అరకులోయ గ్రామ పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు ఘనంగా జరిగింది. స్వామి వారి ఊరేగింపులో ప్రదర్శించిన వివిధ వేషధారణలు ప్రజలను, భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగే ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. కాగా శ్రీ వెంకన్న ఆలయంలో ఉత్సవాలు జరిగిన మూడు రోజుల పాటు ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, భాను గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజాభిప్రాయంతోనే క్వారీకి అనుమతి

డుంబ్రిగుడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ నిభంధనల మేరకు ప్రజాభిప్రాయం తోనే క్వారీ అనుమతికి జారీ చేయబడుతుందని తహసీల్దార్ త్రివేణి, ఎంపీడీఓ విశ్వనాథ్‌లు అన్నారు. మండలంలోని అరమ పంచాయతీ బడిముల గ్రామ సమీపంలోని తుంద్రుంగుడలో ముసిరి గ్రామంలోని సర్వే నంబరు 53లో 3.498 హెక్టార్ల ప్రభుత్వ భూమిలో కంకర క్వారీ అనుమతుల మంజూరుకు గ్రామసభను బుధవారం నిర్వహించారు. క్వారీ చుట్టూ పక్కల గిరిజన గ్రామాల గిరిజనులు హాజరయ్యారు. మెజారిటీ గిరిజనుల అభిప్రాయాలను పరిగణనలో తీసుకుని ఉన్నత అధికారులకు నివేదిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రవంతి, రెవెన్యూ సిబ్బంది, గిరిజనులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లమ్మతల్లి గృహ జాతర మహోత్సవాలు

డుంబ్రిగుడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిశా రాష్ట్రాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ మల్లమ్మతల్లి గుహ జాతర మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగింది. జాతర మహోత్స వాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలను నిర్వహించగా, మధ్యాహ్న అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయల కమిటీ ప్రతినిధులు చేపట్టారు. గిరిజన సాంప్రదాయ నృత్యం రింసాతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి: గిరిజనుల రద్దీతో ఎండుగ వాతావరణం నెలకొంది.

ఎలుగురాతిబంద రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

గూడెం కొత్తవీధి ఏప్రిల్ 29, ప్రభాతవార్త

దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదన్న చందంగా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికా రుల తీరు కనిపిస్తోందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి లకే ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో ఎలుగురాతిబంద గ్రామానికి చెందిన కానిస్టేబుల్ లకే బాబురావు అమరావతిలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును తమ గ్రామానికి రోడ్డు కావాలని అడగగా తక్షణమే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. వెంటనే రోడ్డు వేస్తామని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి స్టేజీపై ప్రకటించారని దీనిపైన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జికేవీధి ఏఈ, చింతపల్లి డీఈఈ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రోడ్డు మంజూరు చేసి నిధులు అందజేసినా నిర్మాణాలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే గ్రామస్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కంకర రోడ్డుతో ప్రమాదాలు.. తారు వేయాలని డిమాండ్..

గూడెం కొత్త వీధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

చింతపల్లి మండలం పెంటపాడు గ్రామంలోని నేషనల్ హైవే నుంచి దామనాపల్లి పంచాయతీకి వెళ్లే రహదారి నిర్లక్ష్యానికి గురై ప్రమాదాలకు కారణమవుతోంది. రోడ్డును విస్తరించాలనే ఉద్దేశంతో కంకర వేసి వదిలేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో కూరగాయలు విక్రయిస్తున్న ఇద్దరు మహిళలు రహదారి పక్కన వ్యాపారం చేసేవారని, ఆ సమయంలో జరిగిన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందిన ఘటన కూడా చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అయినప్పటికీ సంబంధిత నేషనల్ హైవే అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంకర రహదారి కారణంగా ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దామనాపల్లి వైపు వెళ్లే రహదారికి తారు వేయించి సురక్షితంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి బాధ్యతలు స్వీకరించిన కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,ఏప్రిల్29, ప్రభాతవార్త

విజయవాడ మంగళగిరి జాతీయ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో, రాష్ట్ర కమిటీ కార్యదర్శులు,వివిధ పార్టీ కేడర్లకు సంబంధించిన పార్టీ శ్రేణుల పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుదవారం అట్టహాసంగా టీడీపీ అధిష్టానం నిర్వహించింది. ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించిన నూతన జాతీయ, రాష్ట్ర కమిటీలతో పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొట్టగుల్లి సుబ్బారావుచే రెండవ సారి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఏం.వి.వి.ప్రసాద్ పదవీ ప్రమాణ స్వీకారం చేసారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ పదవీ ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధినాయకత్యం పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు పాడేరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పాడేరు డివిజన్‌లోని పాడేరు సెక్షన్ పరిధిలో 11కెవి పాడేరు టౌన్ ఫీడర్ మరియు 11కెవి తలారిసింగి ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మలు తొలగించడం, ఇతర లైన్ మరమ్మత్తులు నిమ్మిత్తం కలెక్టర్ ఆఫీస్ ఏరియా, మెడికల్ కాలేజీ ఏరియా, కుమ్మరిపుట్టు, తలారిసంగి,పీఎం అర్ సి, రేకులకాలనీ, సిల్వర్ నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని కావునా వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా ఈ ఈ వేణుగోపాల్ కోరారు.

గూడెంకాలనీ గిరిజన సంక్షేమ పారశాల ప్రధానోపాధ్యాయుడు ఆకస్మిక మృతి

గూడెం కొత్తవీధి ఏప్రిల్ 28,ప్రభాతవార్త

మండలంలోని గూడెం కాలనీ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కిముడు రాజంనాయుడు ఆకస్మికంగా మృతి చెందారు. పాడేరు మండలం గొండెలి గ్రామానికి చెందిన ఆయన జీకే విధి మండలం గూడెం కాలనీలో పీజీ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో ఆయన స్వగ్రామమైన గొండెలి వెళ్లారు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా అస్వస్థకు గురైన ఆయన కొద్ది సమయానికి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామమైన గొండెలిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. విద్యావంతుడైన రాజంనాయుడు ఆకస్మికంగా మృతి చెందడం పై ఆయన సన్నిహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతికి మండల విద్యాశాఖ అధికారులు నర్సింగరావు, రామన్న, సహచర ప్రధానోపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు విచారం వ్యక్తం చేశారు. రాజం నాయుడు కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

జిల్లాలో వైద్య సేవల బలోపేతానికి ప్రాధాన్యత

గిరిజనులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త

గిరిజనులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీ. నీషాశీతి స్పష్టం చేశారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా కేసుల తీవ్రతను పై ఆరా తీశారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి ప్రభావిత ప్రాంతాల్లో దోమతెరల పంపిణీ ప్రక్రియ ను వేగవంతం చేయాలని మలేరియా అధికారులను ఆదేశించారు. డోలిమోత జరిగిన ఘటనపై వార్తాపత్రిక లలో వచ్చిన కథనాల పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకూడదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే ఏడాదిలో జిల్లాలో మాతా శిశు మరణాల రేటును 'సున్నా'కు తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఫిజియోథెరపీ యూనిట్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా, అరకు బ్లడ్ బ్యాంక్ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి, గడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. గ్యారేజీలో నిలిచిపోయిన ఐటిడిఎ అంబులెన్స్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాటి స్థితిగతులపై సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీనివాసరావు, ఎడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ టి.ప్రతాప్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డేవిడ్, మాతా శిశు హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా.టి.నర్సింగరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్ఎస్‌సి పరీక్షల ఫలితాల విడుదల

పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి మార్చి 2026 పబ్లిక్ పరీక్షల ఫలితాలు మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రిచే ఈ నెల 30 తేదీ ఉదయం 11గంటలకు విడుదల కానున్నాయనీ అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి కె.రామకృష్ణారావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫలితాలను ఈ క్రింది మార్గాల ద్వారా పొందవచ్చు. మన మిత్ర వాట్స్ ఆప్ ద్వారా (9552300009 నంబర్కు 'హాయ్' అని పంపుట ద్వారా) లీప్ మొబైల్ యాప్ ద్వారా, యాప్, వెబ్సైట్) ద్వారా ఫలితాలు విడుదలైన వెంటనే, ప్రధానోపాధ్యాయులు తమ సంబంధిత పాఠశాల లాగిన్ల ద్వారా ఫలితాలను నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చునీ డిఈఓ సూచించారు. ఈ సందర్భంగా ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు తెలియచేయునది ఏమనగా వెంటనే అనగా కేవలం ఒక నెల లోగానే సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు. 10వ తరగతి అనేది కేవలం ఒక మైలురాయి మాత్రమే తప్ప అంతిమ గమ్యం కాదని గుర్తుంచుకోండి. మీపై, అలాగే మీ సొంత సామర్థ్యాలపై నమ్మకం ఉంచి, మనో ధైర్యంతో, పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అని విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు పేర్కొన్నారు. పాస్ అయిన విద్యార్థులకు వారి తల్లితండ్రులు కెరీర్ కౌన్సిలింగ్ తీసుకొనుట ద్వారా ఇంజనీరింగ్, మెడికల్ రంగాలతో పాటూ అందుబాటులో గల అనేక ఉన్నత అవకాశాలపై అవగాహన పెంచుకుని తదనుగుణంగా ముందుకు వెళ్ళాలనీ డిఈఓ .కృష్ణారావు సూచించారు.

స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

పాడేరు,ఏప్రిల్29,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా రెండవ సారి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కొట్టగుల్లి సుబ్బారావు, ఏంవివి ప్రసాద్ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం వద్దకు వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

లైన్ కొత్తూరు గ్రామంలో స్వచ్ఛ పదం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రాజాన శేషు

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని లైన్ కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ పదం కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజాన శేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రధాన కారణం గ్రామాలలో శుభ్రత పాటించాలనే ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరు కలిగించే విధంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. లైన్ కొత్తూరు స్విమ్మింగ్ పూల్ నుండి రేగుపాలెం ఆర్ అండ్ బి రోడ్డు వరకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో వివిధ పంచాయతీల అభివృద్ధి అధికారులు జనసేన నాయకులు, పాల్గొన్నారు.

కొనసాగిన వేసవి శిక్షణ శిబిరం

నర్సీపట్నం,ఏప్రిల్ 29,ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా కొనసాగింది. గ్రంధాలయాధికారి పీ.దమయంతి వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతిని స్మరించు కుంటూ, గోపాలకృష్ణయ్య గ్రంథాలయ ములకు చేసిన సేవలను వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు వివ రించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యా యుడు పీ.ప్రభాకర్ ఈరోజు ప్రపంచ డాన్స్ దినోత్సవం కోసం వివరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం గురించి పాటల రూపంలో వివరించారు. పిల్లల చేత కొన్ని తెలుగు పదాలు రాయించారు. పిల్లలందరూ డౌట్స్ అడిగి తెలుసుకున్నారు.

నారా లోకేష్‌కు అభినందనలు తెలిపిన నాగ జగదీష్

అనకాపల్లి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుధవారం మంగళగిరిలో ప్రమాణ స్వీకారం చేసిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అభినందనలు తెలియ జేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాగ జగదీష్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

మే 1న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: మే 1వ తేదీన శుక్రవారం, వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ జరుగుతుందని భక్తులు పాల్గొనాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. శుక్రవారం ఉదయం 5:55 గంటలకు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్) వద్ద గిరి ప్రదక్షిణ ప్రారంభించి శ్రీకామధేను అమ్మవారి ఆలయం కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్‌ల మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకున్నాక అక్కడ ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తామన్నారు.

దుర్గమ్మవారిని నేషనల్ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ రామ సుబ్ర మన్యయన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఇఓ వీకే శీనా నాయక్ వారికి దుర్గమ్మ వారి చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రం అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు.



ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తి జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల కుటుంబసమేతంగా బుధవారం శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం మరియు శేషవస్త్రాన్ని బహుకరించారు.

తెలంగాణ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శ్రీచైతన్య రికార్డు స్థాయి ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: తెలంగాణ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శ్రీ చైతన్య రికార్డు స్థాయి ఫలితాలు సాధించిందని యాజమాన్యం ప్రకటించింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో, శ్రీచైతన్య స్కూల్ అద్భుతమైన 597 మార్కులతో అగ్రస్థానంలో నిలిచిందని శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థుల సంఖ్యను కూడా ఆమె ప్రకటించారు. 580 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 829 మంది, 570 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 2,303 మంది, 560 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 3,954 మంది, 550 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 5,521 మంది అని తెలిపారు. శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు సాధించిన సబ్జెక్టుల వారీ ఏ గ్రేడ్ల సంఖ్య .. ఫస్ట్ లాంగ్వేజ్ ఏ గ్రేడ్లు: 11,302, సెకండ్ లాంగ్వేజ్ ఏ గ్రేడ్లు: 12,380, ఇంగ్లీష్‌లో ఏ గ్రేడ్లు : 13,821, గణితంలో ఏ గ్రేడ్లు: 12,226, సైన్స్‌లో ఏ గ్రేడ్లు: 13,273, సోషల్‌లో ఏ గ్రేడ్లు: 14,737, మొత్తం ఏ గ్రేడ్‌లు : 77,739. గరిష్టంగా 600 మార్కుల్లో శ్రీ చైతన్య స్కూల్ సుమారు సగటు మార్కులు 532 సాధించిందని, మొత్తం ఉత్తీర్ణత శాతం 99.7 శాతంగా నమోదైందని ఆమె తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్‌కి చెందిన 132 బ్రాంచ్‌లు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయని పేర్కొన్నారు. సబ్జెక్టుల వారీగా 100/100 మార్కులు సాధించిన వారి సంఖ్య మాథ్స్ 1,647, సోషల్ 357, ఫస్ట్ లాంగ్వేజ్ 259, సెకండ్ లాంగ్వేజ్ 105, వివిధ సబ్జెక్టులలో 2,441 మంది 100/100 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ.. శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్‌లు ఉన్న మెజారిటీ జిల్లాల్లో, మండలాల్లో, పట్టణాలు/నగరాల్లో శ్రీ చైతన్య స్కూల్ టాప్ మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కూడా ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 100 లోపు 12 ర్యాంకులు, 1000 లోపు 77 ర్యాంకులు సాధించారని తెలిపారు. అలాగే ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో, శ్రీ చైతన్య స్కూల్‌కి చెందిన ఇద్దరు విద్యార్థులు 499/500 మార్కులు సాధించారని, మెజారిటీ రాష్ట్రాల్లో టాప్ మార్కులతో పాటు, ఓవరాల్ గా 100 శాతం పాస్ సాధించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి భారీ విజయానికి మరే ఇతర విద్యాసంస్థ కూడా సమీపంలో లేదన్నారు. ఈ గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనా సిబ్బందిని ఆమె అభినందించారు.

తెలంగాణ ఎస్.ఎస్.సి-2026 ఫలితాల్లో మరోసారి టాప్ మార్క్‌తో చరిత్ర సృష్టించిన నారాయణ!

హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: తెలంగాణ ఎస్.ఎస్.సి- 2026 ఫలితాల్లో నారాయణ హవా కొనసాగింది. ఎప్పటిలాగే నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో పైచేయి సాధించారు. స్టేట్‌లోనే టాప్ మార్కులతో నారాయణ విద్యార్థి మేథాన్ శ్రీరామ 597 మార్కులతో చరిత్ర సృష్టించాడు. అదేవిధంగా శోభిత కొప్పారపు 596 మార్కులు, మన్నె చంద్రహాస్ 596 మార్కులు, తూముల నిశ్చయ్ ప్రణవ్ 596 మార్కులు, కిలారి లలిత్ 596 వంటి టాప్ మార్కులతో సంపూర్ణ ఆధిపత్యం కొనసాగించారు. అలాగే 595 మార్కులు ఆరుగురు విద్యార్థులు, 594 మార్కులు 8 మంది విద్యార్థులు, 593 మార్కులు 8 మంది విద్యార్థులు, 592 మార్కులు 19 మంది విద్యార్థులు, 591 మార్కులు 30 మంది విద్యార్థులు, 590 మార్కులు 40 మంది విద్యార్థులు సాధించగా, 590 ఆపైన 116 మంది విద్యార్థులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి.శరణి నారాయణ, నారాయణ విద్యాసంస్థల కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ తెలిపారు. మ్యాథ్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 7334, సైన్స్ సబ్జెక్టులో ఎ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 7558, సోషల్ సబ్జెక్టులో ఎ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 8022, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎ గ్రేడ్స్ సాధించిన విద్యార్థులు 7475, ఫస్ట్ లాంగ్వేజ్‌లో ఏ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 6574, సెకండ్ లాంగ్వేజ్‌లో ఎ గ్రేడ్లు సాధించిన విద్యార్థులు 7259 మొత్తంగా ఏ గ్రేడ్‌లు 44222 విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.

నారాయణ మొత్తం విద్యార్థుల సగటు మార్కు 530.26గా ఉందన్నారు. తెలంగాణాలో 530.26 సగటు మార్కు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణలో 8935 మంది విద్యార్థులలో 99.66 శాతం ఉత్తీర్ణతా శాతం సాధింపజేసిన ఘనత ఒక్క నారాయణకే దక్కిందన్నారు. 80 బ్రాంచీలలో 100శాతం పాస్ పర్సంటేజ్ సాధించినట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీపరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను తమ రోజు వారి సిలబస్ భాగంగా బోధించటం ద్వారా నారాయణ విద్యార్థులు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. నారాయణ సిఓ-స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ ప్రోగ్రామ్స్‌తో బోధన చేయటం కారణంగానే ఘనవిజయాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

సైకో పార్టీ సినిమాకు శుభం కార్డు వేసేది పసుపు సైన్యమే

• తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సైకో పార్టీ సినిమాకు శుభం కార్డు వేసేది పసుపు సైన్యమేనని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మీలో ఒకడిని, మీ వాడిని, అన్నగారి కుటుంబంలో అతి చిన్నవాడిని కాబట్టి అంతా కలిసి తెలుగుదేశం పార్టీ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ కలసికట్టుగా ముందుకు సాగుదామని నేతలకు లోకేశ్ పిలుపునిచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని స్పష్టం చేశారు. ఒక్కడినేనే అహం లేకుండా కలసికట్టుగా పని చేద్దామని నాయకుల్ని కోరారు. మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ముగింపు కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలతో కలసి కట్టుగా పనిచేస్తూ ముందుకు సాగుదామని నాయకులకు పిలుపునిచ్చారు. ఢిల్లీ రాజకీయాలు, గల్లీ రాజకీయాలు రెండూ తెలుగుదేశం పార్టీకి తెలుసని వెల్లడించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటమే మన బలం అన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడుతూ వారి సమస్యలు తీర్చే బాధ్యత అంతా తీసుకోవాలని సూచించారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా, చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయనే విషయం గుర్తిద్దామన్నారు. రాష్ట్రంలో ఉన్న సైకో పార్టీ సినిమా విధ్వంసమైతే, తెలుగుదేశం సినిమా అభివృద్ధి అని లోకేశ్ స్పష్టం చేశారు. బెంగుళూరులో ఉంటున్న క్రెడిట్ చోరీ నాయకుడిది ఇక బెంతాహై అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. శిక్షణ తరగతుల్ని ప్రతీ ఒక్కరూ గౌరవించి హాజరు కావాలని లోకేశ్ కోరారు. అలక అనే జబ్బు వీడి సంస్కరణల కోసం కలసి పోరాడదామని పిలుపునిచ్చారు. నమ్మకున్న సిద్ధాంతాల కోసం అహర్నిశలూ కష్టపడాలని హితబోధ చేశారు. నాలుగు గోడల మధ్య ఎంతసేపైనా కూర్చుని ఒకరినొకరం కన్విన్స్ చేసుకుందామని కోరారు. పార్టీ నిర్ణయం తీసుకున్నాక అంతా దానికి కట్టుబడాల్సిందేనని స్పష్టం చేశారు. ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో ఒకే ప్రభుత్వం కొనసాగేలా అమలవుతున్న సక్సెస్ ఫార్ములా ఇక్కడా అమలు కావాలని తేల్చిచెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు, నేతలు లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులందరితోనూ లోకేశ్ ఫొటోలు దిగారు. కార్యక్రమం అనంతరం మహానాడు నిర్వహణపై నేతలతో సమావేశమయ్యారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

• ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: ఇసుక రవాణాలో అక్రమాలను సహించేదిలేదని ఎన్‌టిఆర్ జిల్లాలో ఇసుక అక్రమరవాణాను అరిట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ఆదేశించారు. విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళివెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్‌శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం 9రీచ్‌లలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని, మరో 5రీచ్‌లకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కృష్ణా మునేరు పరిధిలో జగ్గయ్యపేట మండలంలో రెండు, చందర్లపాడు మండలంలో రెండు, కంచికచర్ల మండలంలో 3కొత్తరీచ్‌లకు తిరిగి టెండర్లు పిలిచే ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. పట్టాభూముల్లో మేట వేసిన ఇసుక తొలగింపుకు రైతులకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మైన్స్ డిడి శ్రీనివాస్ కుమార్, ఏడి కె.వీరాస్వామి, డిపిఓ లావణ్యకుమారి, డిటిసి పురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి: రాష్ట్రంలోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినట్లు ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు రైజ్ కేంద్రం ద్వారా ఉపాధి అవకాశాలపై శిక్షణనిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు చేతివృత్తులపై శిక్షణనిచ్చి వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించాలని సూచించారు. ఈసందర్భంగా మహిళలు రూపొందించిన పచ్చళ్ళు, బ్యాంగిల్స్, మిల్లెట్ బిస్కెట్లు, కప్‌కేక్స్, పేపర్‌బ్యాగ్స్, ఆర్గానిక్ హెయిర్ ఆయిల్ ప్రదర్శించారు.

డ్వాక్రా మహిళల జీవనోపాధి కోసం రూ.207.03 కోట్లు మంజూరు

కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కొండపల్లి

విజయవాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: రాష్ట్రంలోని డ్వాక్రామహిళల జీవనోపాధిని మెరుగు పరచేందుకు కేంద్రప్రభుత్వం మొదటి విడతగా రూ.207.03కోట్ల నిధులు మంజూరు చేసింది. స్వయం సహాయకసంఘాల జీవనోపాధిని మెరుగు పరచేందుకు సెర్ప్ ద్వారా దీన్‌దయాళ్ అంత్యోదయా యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ పథకాన్ని అమలు చేయటం కోసం కేంద్రం తన వాటాగా ఈమొత్తాన్ని మంజూరు చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఎన్ఆర్ఎల్ఎం కింద స్వయం సహాయసంఘాలకు మొత్తం రూ.690కోట్లు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం మంజూరు చేసిన నిధులకు 40శాతం రాష్ట్రప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును కలిపి ఈమొత్తాన్ని విడుదల చేసు ్తంది. కేంద్రం నిధులు మంజూరు చేయటం పట్ల రాష్ట్ర యంఎ స్‌యంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబందాలశాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసారు. ఈనిధులు మంజూరుకు సహకరించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్‌ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈఏడాది రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈనిధులు మహిళల ఆర్థికాభివృద్ధికి వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చటానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

విద్వేష ప్రసంగాల కట్టడికి కొత్త చట్టాలు అవసరం లేదు

• తాము జోక్యం చేసుకునేంత శూన్యత లేదు
• ప్రస్తుత క్రిమినల్ చట్టాల వ్యవస్థ సరిపోతుంది
• సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: విద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టడానికి అదనపు ఆదేశాలు జారీ చేయడానికి భారత సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. ప్రస్తుత చట్టపరమైన వ్యవస్థ సరిపోతుం దని, సమస్య చట్టాలు లేకపోవడంలో కాకుండా వాటిని అమలు చేయడంలో ఉందని పేర్కొంది. విద్వేషపూరిత ప్రసంగాల కేసులపై తమ 2023 ఆదేశాలను పాటించలేదని ఆరోపిస్తూ దాఖలైన ధిక్కార పిటిషన్లను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం కొట్టి వేసింది. కొత్త క్రిమినల్ నేరాలను సృష్టించడం పూర్తిగా శాసనసభ పరిధిలోకి వస్తుందని కోర్టు నొక్కి చెప్పింది. రాజ్యాంగ న్యాయస్థానాలు చట్టాలను వ్యాఖ్యానించగలవని, ప్రాథమిక హక్కులను పరిరక్షి ంచగలవని, కానీ అవి చట్టాలను రూపొందించలేవని లేదా కొత్త నిబంధనలను తీసుకు రావాలని పార్లమెంటును, రాష్ట్ర శాసనసభలను బలవంతం చేయలేవని కోర్టు వ్యాఖ్యానించింది. ఇప్పటికే ఉన్న పరిష్కార మార్గాలను ప్రస్తావిస్తూ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), 2023 కింద ఉన్న చట్టపరమైన యంత్రాంగాలు ఇటువంటి నేరాలను పరిష్కరించడానికి ఇప్పటికే ఒక సమగ్ర వ్యవస్థను అందిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. విచారణార్హమైన నేరాలలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం పోలీసుల విధి అని, చర్య తీసుకోని పక్షంలో బాధితులు ఉన్నతాధికారులను లేదా మేజిస్ట్రేట్‌లను ఆశ్రయించవచ్చని సూచిం చింది. విద్వేషపూరిత ప్రసంగంపై ఎలాంటి శాసనపరమైన శూన్యత లేదని, అమలులో ఉన్న లోపాల వల్లే ఆందోళనలు తలెత్తుతున్నాయని కోర్టు స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్‌ల నమోదు లేదా ప్రాథమిక విచారణల సమయంలో కాకుండా, కేవలం నేరాన్ని పరిగణనలోకి తీసుకునే దశలో మాత్రమే ముందస్తు అనుమతి అవసరాలు వర్తిస్తాయని కూడా అది నొక్కి చెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేయడానికి నిరాకరిస్తూనే, విద్వేషపూరిత ప్రసంగం సామాజిక సామరస్యం, రాజ్యాం గ విలువలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ధర్మాసనం అంగీకరించింది. మారుతున్న సవాళ్ల దృష్ట్యా అదనపు చట్టపరమైన లేదా విధానపరమైన చర్యలు అవసరమవుతాయేమోనని పరిశీలించాలని అది శాసన అధికార వర్గాలను కోరింది.

హుబ్లీ-తిరుపతి ప్యాసింజర్ ట్రైన్‌పై మంటలు ఇంజన్ మూడోబాక్స్‌పై మృతదేహం

రైల్వేకోడూరు రూరల్ (తిరుపతి జిల్లా), ఏప్రిల్ 29 ప్రభాతవార్త: హుబ్లీ- తిరుపతి ప్యాసింజర్ ట్రైన్‌పై రైల్వేకోడూరు మండలం అనంతరాజుంపేట స్టేషన్ దాటుకుంటానే మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు. గుర్తించిన ఇంజన్ డ్రైవర్ ట్రైన్ స్లో చేశాడు. కానీ మబ్బులు ఏమీ కనిపించలేదు. రైల్వేకోడూరు స్టేషన్‌కి వచ్చిన తర్వాత ఆపి చూస్తే ఇంజన్ నుండి మూడో బాక్స్ పైన మనిషి శవం కనిపించింది. ఈ విషయమై ఇంజన్ డ్రైవర్ ఎప్పుడు జరిగిందో మాకు తెలియదని తెలిపారు. రైల్వే కోడూరు రైల్వే స్టేషన్లో సుమారు రైలు గంట పైనే ఆపివేశారు.

కన్నవారికే నిప్పు పెట్టిన కసాయి కూతురు

- ఆస్తికోసం అర్ధరాత్రి ఘాతుకం.. చిలకలూరిపేటలో కలకలం

గుంటూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రతినిధి: మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి. ఆస్తిపాస్తుల ముందు పేగు బంధం చిన్నబోతోంది. కన్నవారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన కూతురే.. ఆస్తి కోసం వారు నిద్రిస్తున్న ఇంట్లోనే పెట్రోల్ పోసి నిప్పంటించిన అమానుష ఘటన చిలకలూరిపేట పట్టణంలో సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని గుర్రాలచావిడి ప్రాంతంలో నివసిస్తున్న గౌడిశెట్టి సుకన్యకు ఇద్దరు కుమార్తెలు. అయితే, గత కొంతకాలంగా ఆస్తి విషయంలో తల్లిదండ్రులకు, కుమార్తె గౌడిశెట్టి చంద్రికకు మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఆస్తి మొత్తం తనకే చెందాలన్న దురాశతో చంద్రిక కన్నవారని కూడా చూడకుండా అత్యంత దారుణానికి ఒడిగట్టింది. అర్థరాత్రి అగ్నిప్రమాదం.. మంగళవారం అర్ధరాత్రి సమయంలో తల్లి సుకన్య, తండ్రి ఇంట్లో నిద్రిస్తుండగా, చంద్రిక ఇంటికి నిప్పు పెట్టింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రాణభయంతో వృద్ధ దంపతులు బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని ఫర్నిచర్ పూర్తిగా కాలి బూడిదయ్యింది. అదృష్టవశాత్తూ వారు తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు.

పోలీసుల రంగప్రవేశం: స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఈ అమానుష ఘటనపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "ఆస్తి కోసం కన్నవారిని చంపాలనుకోవడం కలికాలం కాకపోతే మరేమిటి?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తరుగు పేరిట నిలువు దోపిడి

అన్నదాతకు తప్పని తిప్పలు
క్వింటాకు 5 కిలోల దాకా కోత
ప్రశ్నిస్తే తూకం ఆలస్యం..
మిల్లుల్లో అన్‌లోడింగ్ కష్టం
ఎకరాకు క్వింటా పైగా నష్టం
మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల అక్రమ దందా

హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆరు గాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకుం దామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వస్తే మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల అక్రమాలు అన్నదాతలకు శాపంగా మారుతున్నాయి. వడ్లలో తేమ, తాలు, రాళ్లు ఉన్నాయనే సాకుతో క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారు. ఒక బస్తాకు 41 కేజీల వడ్లు తూకం వేయాల్సి ఉండగా, 44 -45 కేజీల వరకు జోకుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పక్షం రోజుల వరకు ఆరబెట్టి తేమ 17శాతం వరకు వచ్చాక తూకం వేసే క్రమంలో పాక్షి క నష్టం, గన్నీ బస్తాల బరువు పేరుతో అదనంగా 3 నుంచి 5 కిలోల మేర వడ్లను జోకుతుం డడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసంగానైనా క్వింటాల్‌కు అయిదు కేజీల వరకు తరుగు పేరిట తూకం అంటే ఎకరా ధాన్యం సాగు చేసిన రైతు 20 క్వింటాళ్లు పండించినా ఒక క్వింటా మేర తరుగు కిందనే నష్టపోతున్నాడు. అంటే ఎకరం ధాన్యం సాగు చేసిన రైతుకు క్వింటా ధాన్యంపైగా రూ.3000వరకుతరుగుపేరిట నష్టపోతున్నాడు. ధాన్యం నాణ్యత లేదని, రంగు మారిందని సాకులు చూపిస్తూ క్వింటాల్‌కు 3కిలోల వరకు కోత పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఒకబస్తా 41 కిలోల వరకు తూకం వేయాల్సి ఉండగా నిర్వహకులు 44కిలోలకు పైగా తూకం వేస్తున్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. తూకం అక్రమాలను ప్రశ్నిస్తే కేంద్రాల్లో తూకం వేసి మిల్లులకు చేరిన తరువాత అన్‌లోడింగ్ చేయకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంచలేక, ఆకాల వర్షం వస్తే తడిసిపోయే ప్రమాదం ఉండడంతో తప్పని పరిస్థితిలో క్వింటాల్‌కు రెండు నుంచి మూడు కిలోల కోత పెట్టినా ఒప్పుకోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. లారీలో 600 వరకు బస్తాలు తరలిస్తే కోతలతో మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులకు సుమారుగా రూ.25 వేల వరకు సంపాదించుకున్నట్టు రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. పంట పండించిన రైతు కంటే రైస్ మిల్లర్ల దందా బాగుందని, ఎలాంటి కష్టం లేకుండా లక్షల సంపాదిస్తున్నారని, అధికారుల కన్నుసన్నలో మిల్లర్లు మోసగిస్తున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా సాగు మొదలైనప్పటి నుంచి పంట తీసి మార్కెట్లో అమ్మే వరకు రైతుకు అన్ని కష్టాలే వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

కారు అతివేగానికి బొల్లవరం అడ్డరోడ్డు వద్ద ప్రమాదం

సత్తెనపల్లిటౌన్, ముప్పాళ్ళ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ప్రధాన రహదారి పై ఉన్న బొల్లవరం అడ్డరోడ్డు రక్తసిక్తమయ్యింది. అధికారుల నిరక్ష్యం, కనీస భద్రతా ప్రమాణాలు లేని రహదారి వెరసి ఇద్దరు యువ విద్యార్థులను బలితీసుకుంది. నరసరావుపేట నుండి వస్తున్న విద్యార్థులను, సత్తెనపల్లి నుండి అతివేగంతో దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. నరసరావుపేటలో తమ పనులు ముగించుకుని బైక్‌పై సత్తెనపల్లి వైపు వస్తున్న వేజెండ్ల ఇమేష్ (24), గంప ఆంజనేయ రాజు (26) అనే విద్యార్థులను సత్తెనపల్లి నుండి ముప్పాళ్ళ వైపు అతివేగంతో దూసుకొచ్చిన కారు బొల్లవరం అడ్డరోడ్డు, నార్నెపాడు కాలువ మధ్య బలంగా ఢీకొట్టింది. కారు వేగానికి బైక్ నుజ్జునుజ్జు అయ్యింది. యువకులు తీవ్ర రక్తస్రావంతో స్పాట్‌లోనే ప్రాణాలు విడిచారు. ఈ ప్రమాదానికి అతివేగం ఒక కారణమైతే, అధికారుల నిరక్ష్యం మరో ప్రధాన కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడ్డరోడ్ల వద్ద కనీసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం దారుణం. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేవని చెబుతున్నారు. కళ్లముందే ఎదుగుతున్న పిల్లలు శవాలై పడి ఉండటం చూసి ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడ్డాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి బొల్లవరం అడ్డరోడ్డు వద్ద రక్షణ చర్యలు చేపట్టకపోతే, మరింత మంది ప్రాణాలను మింగేసే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ముప్పాళ్ళ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు.

30-4Pg7exHMNWJQE.qxd OK:30-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1

30skl13:30skl13.qxd 30-04-2026 00:27 Page 1

పెట్రోల్ కొరత అవాస్తవం : కాళ్ల

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ఇచ్ఛాపురంలో పెట్రోల్, డీజిల్ సరిపడా నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని చోట్ల పెట్రోల్, డీజిల్‌పై ఆందోళన వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇచ్ఛాపురంలోని పలు పెట్రోల్ బంకులను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించినట్లు జయదేవ్ తెలిపారు. పట్టణంలో ఎక్కడా కొరత పరిస్థితి లేదని, పెట్రోల్, డీజిల్ సరిపడా నిల్వలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

శాఖా గ్రంథాలయానికి ఫ్యాన్ల వితరణ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శాఖా గ్రంథాలయానికి దాతలు రేకల లోకనాథం, కొన్న శివ రెండు సీలింగ్ ఫ్యాన్‌లను బుధవారం అందించారు. శాఖా గ్రంథాలయం సంతబొమ్మాలిలో సమ్మర్ క్యాంపులో భాగంగా గ్రంథాలయ అధికారి రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులచే జీకే బుక్స్ మరియు మోరల్ స్టోరీస్‌ను చదివించారు. కార్యక్రమంలో రీడర్స్ పప్పు భీమారావు, కొన్న ప్రసాద్, చైతన్య విద్యార్థులు సహాయకులు బాబురావు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ఒకరోజు ఖర్చు విరాళం

ఆముదాలవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ఆముదాలవలస పట్టణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌లో ఒక్కరోజు ఖర్చు విరాళాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ దంపతులు క్యాంటీన్ మేనేజర్ సనపల చంద్రకు బుధవారం అందజేశారు. వారి ముద్దుల మనవరాలు హనుమంతు తాక్షివి మానస పుట్టినరోజు సందర్భంగా ఒక్కరోజు ఖర్చు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే, పేదలకు మూడు పూటలా కడుపు నిండుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా మనసుకు సంతృప్తినిస్తుందన్నారు.

డయాలసిస్ రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా

సీతంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : సీతంపేట ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు అందుతున్న వైద్య సేవలపై రాష్ట్ర విజిలెన్స్ అధికారి బీసీ నాయక్ స్టేమి రాష్ట్ర నోడల్ అధికారి గాలి స్వప్న ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. సిబ్బంది విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేయాలని సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి వచ్చేది లేనిది హాజరు పరిశీలించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో సెమి వినియోగం పూర్తిస్థాయిలో నిర్వహించాలని స్పష్టం చేశారు. రోగులకు అసౌకర్యం కలగకుండా మందులు సక్రమంగా అందజేయాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని రోగులకు అందుతున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కొత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : సామాజిక సేవే లక్ష్యంగా జనసేన పార్టీ అడుగులు వేస్తోంది. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలే స్ఫూర్తిగా కొత్తూరు మండలంలో సేవా కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. పెరుగుతున్న ఎండల దృష్ట్యా, బాటసారుల దాహార్తిని తీర్చడమే ధ్యేయంగా కొరికాన రవికుమార్, కొరికాన భవాని ఆధ్వర్యంలో కొత్తూరు బత్తిలి రోడ్ సెంటర్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని జనసేన నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ వేసవిలో ప్రజలకు తాగునీరు అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కొత్తూరు మండల అధ్యక్షులు దొంపాక జయరాజుతో పాటు ముఖ్య నాయకులు కొత్తూరు శ్రీరాములు, లోతుగెడ్డ తిరుపతిరావు, లోతుగెడ్డ జనార్దన, లోపింటి రవి, చోడవరపు సింహాచలం, కిలారి గోవింద రావు, అల్లు సందీప్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : ప్రత్యేకాధికారి

సీతంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. బుధవారం ఆయన స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గొయిది గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మరమ్మత్తులకు గురైన రచ్చబండను పరిశీలించి రచ్చబండను పునర్నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రచ్చబండ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అదే విధంగా పాఠశాల పరిసరాలు, గ్రామంలోని ఇతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గొయిది గ్రామాన్ని ముస్తాబుగా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని అదే విధంగా స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా పులిపుట్టి, గుమడ గ్రామాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బిబి మిశ్రో, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌టీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

వీరఘట్టం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ప్రైవేటు విత్తనాల దుకాణాల్లో హెర్బిసైడ్ టాలరెంట్ (హెచ్.టి) పత్తి విత్తనాలు అమ్మకాలకు అనుమతి లేదని ఒకవేళ ఎవరైనా అమ్మితే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రత్యేక రాష్ట్ర స్థాయి బృంద సభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ ఏ.డి.ఏ ఆర్.శశిధర్ రెడ్డి, ఏ.వో కె.ఆంజనేయ కుమార్‌లు స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రం వీరఘట్టంలోని భోగి శ్రీధర్, శ్రీ వెంకటేశ్వర రైతు డిపో, పలు దుకాణాల్లో తనిఖీలను నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. హెచ్.టి విత్తనాలతో పండిస్తే పంట నష్టం ఇన్సూరెన్స్‌కు అనర్హులని చెప్పారు. దేశంలో ప్రస్తుతం బీటీ పత్తిక మాత్రమే అనుమతి ఉందన్నారు. హెచ్‌టి పత్తి వల్ల సూపర్ కలుపు మొక్కలు ఏర్పడి ఇతర పంటలు జీవన వైవిధ్యంపై ప్రభావం పడుతుందని గ్లైపోసిట్ వంటి రసాయనాల వల్ల మనుషులపైన హానికర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కొన్నిచోట్ల హెచ్‌డి పత్తి విత్తనాలు అక్రమంగా అమ్మకాలు జరుగుతున్నాయని అందుకే దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. పట్టుబడితే 5 ఏళ్ల వరకు జైలు శిక్ష, లక్షకు పైగా జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వీరఘట్టం మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, ఏఈఓ రాజేష్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో పంచాయతీలు ముందుండాలి : ఎంపీడీవో



వీరఘట్టం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : అభివృద్ధిలో పంచాయతీలు ముందుండాలని, దీనిపై ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని కిమ్మి స్వర్ణ గ్రామం కార్యాలయంలో కిమ్మి, గడగమ్మ, కొట్టు గుమ్మడ గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేల పురోగతి, స్వచ్ఛ పథం కార్యక్రమం, తాగునీటి సమస్యలు, జల ధార జల హారతి పనుల పురోగతిపై ఈ సమావేశంలో సమీక్షించారు.

ద్విచక్ర వాహన ప్రమాదంలో లైన్‌మెన్ మృతి

సీతంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : ద్విచక్ర వాహన ప్రమాదంలో కిసరజోడు గ్రామానికి చెందిన బిడ్డక శంకరరావు మృతి చెందాడు. సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు ఇచ్చిన వివరాల మేరకు బుధవారం సాయంకాలం పాలకొండ వైపు నుంచి రెండు ద్విచక్ర వాహనాలపై వస్తుండగా గోయిది సమీపంలో ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టెక్ చేస్తూ ముందుగా వెళుతుంది. ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి బలంగా ఢీకొట్టారు. ఈ సంఘటనలో చిన్న బగ్గా సచివాలయంలో విలేజ్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బిడ్డక శంకర్రావు కద్రక తులసిబాబు వీఆర్వో ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు తగలడంతో సీతంపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా బిడ్డక శంకర్రావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కద్రక తులసికి చిన్న చిన్న గాయాలు తగలడంతో ఆయనను చికిత్స అందించడంతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని అన్నారు.

నేటి నుంచి పనసనందివాడలో ఆలయ ప్రతిష్టమహోత్సవాలు

వీరఘట్టం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : పనస నందివాడ గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీరామ ఆలయ సమూహ ప్రతిష్టా మహోత్సవాలు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ భవాని దంపతుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ దేవాలయంలో రామనాథ స్వామి జ్యోతిర్లింగం, మల్లిఖార్జున జ్యోతిర్లింగం, భీమ శంకర జ్యోతిర్లింగం, ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం, త్రయంబంగేశ్వర జ్యోతిర్లింగం, సోమనాథ జ్యోతిర్లింగం, నాగేశ్వర జ్యోతిర్లింగం, ఓంకారేశ్వర జ్యోతిర్లింగం, మహా కాళేశ్వర జ్యోతిర్లింగం, వైద్యనాథ జ్యోతిర్లింగం, కాశీ విశ్వేశ్వర జ్యోతిర్లింగం, కేధారినాథ్ జ్యోతిర్లింగం, విఘ్నేశ్వర ఆలయం, శ్రీ సీతారామ ఆలయం, దేవి ఆలయం, ఆంజనేయ ఆలయం, అయ్యప్ప ఆలయం, నవగ్రహ మండపంలను అత్యంత సుందరంగా నిర్మించారు. ఈనెల 30వ తేదీ నుండి మే నెల 4 వ తేదీ వరకు అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుగునున్నాయి.

పాత్రికేయులను హత్య చేయడం అనాగరికం

ఆమదాలవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న పాత్రికేయులను రౌడీ మూకలు, విద్రోహక శక్తులు దాడులు జరపడం, హత్యలు చేయడం దారుణమని పలువురు అభిప్రాయపడ్డారు. చిత్తూరు జిల్లా ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా హత్య చేయడం బాధాకరమని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. పాత్రికేయుడు జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా ఆమదాలవలస ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మెయిన్ రోడ్‌లో గల గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజాసంఘాలు పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గురుగుబెల్లి వెంకటరావు, న్యాయవాది బొడ్డేపల్లి మోహన్‌రావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ్యుడు బొడ్డేపల్లి జనార్దన్ రావు మాజీ ఎంపీపీ గోవింద గోపాల్ ఎస్సీ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ టి ధనుంజయరావు ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోనెల అప్పారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గురువుబెల్లి రమణరావు మాట్లాడారు. కార్యక్రమంలో పాత్రికేయులు గురుగుబిల్లి ప్రసాదరావు పైడిశెట్టి శంకర్రావు కూన వెంకటరమణ మూర్తి, ఎ.మోహనరావు, పేడాడ వాసుదేవరావు, దుప్పల శ్రీనివాసరావు, జి.చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి మరో అడుగు.. సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం

కంచిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొన్నాయిపుట్టుగ పంచాయతీ గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదిన రామారావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని కోరారు. కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుధవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను చేపట్టిన నారా లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను నారా లోకేష్ అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

ఆక్రమణలో మహారాజా చెరువు

సంతకవిటి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండవకు రిటిలో మహారాజా చెరువులో గత రెండు రోజులుగా ఆక్రమణకు గురవుతున్నట్లు గ్రామస్తులు తహసిల్దార్ బి.సుదర్శనరావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. సురవరం గ్రామానికి చెందిన మాజీ సైనికుడుకు ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో కొంత భూమిని అప్పటి ప్రభుత్వం అందించింది. ఈ సైనికుడు కొద్ది సంవత్సరాల క్రితం మరణించారు. ఈయన కుమారుడు ప్రభుత్వం తమకు ఈ భూమిని ఇచ్చిందని చెరువులోకి బయటి నుంచి మట్టి తెచ్చి వేస్తున్నారు. దీంతో గ్రామస్తులు చెరువు ఆక్రమించుకుంటే ఎలా అని ఆయకట్టు రైతులు నష్టపోతామని బుధవారం తహసిల్దార్‌ను కలసి చెరువులో ఆక్రమణ అడ్డుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ చెరువు దాదాపు 300 ఎకరాలు విస్తీర్ణం కలిగి ఉంది. ఈ చెరువుకు మద్దువలస కాలువ ద్వారా గొలుసు కొట్టు ద్వారా సాగునీరు వస్తుంది. ఈ చెరువు ఆయకట్టు పరిధిలో దాదాపు 3వేల ఎకరాల ఆయకట్టు కలదు ఈ విషయమై తహసిల్దార్ మాట్లాడుతూ చెరువు ఆక్రమణ మా దృష్టికి వచ్చిందని అధికారులు పంపించి చెరువులో మట్టి పోయడం నిలిపివేశామని తెలిపారు. దీనిపై పూర్తిగా పరిశీలన చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మెట్టూరులో ఉచిత నేత్ర వైద్యశిబిరం

కొత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని మెట్టూరు బిట్1 పంచాయతీలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో, రాగోలు జేమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వందలాది మంది గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. జేమ్స్ ఆసుపత్రి సిబ్బంది మరియు ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో రోగులకు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు చేతుల మీదుగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల చెంతకే నాణ్యమైన వైద్య సేవలను తీసుకురావడంలో జేమ్స్ ఆసుపత్రి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,జేమ్స్ ఆసుపత్రి పీఆర్ఓ రాము, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు.

ఘనంగా నాగదేవత 23వ వార్షికోత్సవం

జలుమూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండలంలోని చిన్నదూగాం గ్రామంలో మాతా మానసాదేవి (నాగదేవత) 23వ వార్షికోత్సవం, పవిత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గరీబ్ గైడ్ (స్వచ్ఛంద సంస్థ) డివి రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది. విఘ్నేశ్వర పూజ, పుణ్యవచనం, అఖండ దీపారా ధన, శాంతి హోమం, యంత్ర స్థాపన, విగ్రహ, ప్రాణ ప్రతిష్ట, పూర్ణ ఆహుతి, దర్శనం, బలిప్రధానం, తదితర కార్యక్రమ ములు పురోహితులు,బ్రహ్మశ్రీ విశాఖపట్నంనకు చెందిన నరవ వాస్తవ్యులు జ్యోతిష్ పండితులు, రాజ రాజేశ్వరి ఉపాసకులు, దైవజ్ఞ పెంట శేషబాబు ఆధ్వర్యంలో జరిపారు. ధర్మకర్త కీర్తిశేషులు నాగమణి మోహన్‌రావు దివ్య ఆశీస్సులతో నిర్వహించారు. బుధవారం ఉదయం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం జరిగినది. అదేరోజు మధ్యాహ్నం అన్నదానం వితరణ జరిగినది. ముఖ్య అతిథులుగా సినీ హీరో శ్రీకాంత్, కమాండెంట్, 8వ బెటాలియన్ ఎం రామకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో భక్తులందరూ పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ఆరో సెమిస్టర్‌లో శతశాతం ఉత్తీర్ణత

శ్రీకాకుళం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : నగరంలోని ప్రభుత్వ మహిళా (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో 2023-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సూర్యచంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ టి.ఆదిలక్ష్మి కలిసి ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఫలితాల్లో కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ విభాగాల్లో నూరుశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఓవరాల్‌గా కళాశాల మొత్తం ఫలితాల్లోనూ శత శాతం సాధించడం విశేషం. 2023-25 అడ్మిటెడ్ బ్యాచ్‌లో మొత్తం 417 మంది విద్యార్థినులకు గాను, ఇప్పటివరకు 330 మంది (79.23%) విజయవంతంగా డిగ్రీ పట్టభద్రులయ్యారు. కేవలం అకడమిక్ పరీక్షల్లోనే కాకుండా, ఇంటర్న్‌షిప్‌లో కూడా విద్యార్థినులు శత శాతం ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చిన్నారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.పద్మావతి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్.కనకదుర్గ, వై.ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే డేటా ఎంట్రీ ఆపరేటర్లు పి.సంతోష్, జి.శశికాంత్, బి.శ్రావణి ఇతర బోధన, బోధనేతర సిబ్బంది ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

శ్రీకాకుళం వార్త

8న డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

శ్రీకాకుళం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: నగరంలోని మే 8న డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని జిల్లా చైర్మన్ పి.జగన్మోహన్‌రావు తెలిపారు. ఈమేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. 18 నుంచి 45 ఏళ్ల మధ్య వారు శిక్షణకు హాజరు కావచ్చు న్నారు. శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, మరిన్ని వివరాలకి 9440490525, 9948633398 లను సంప్రదించి ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాల న్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జగన్మోహనరావు కోరారు.

5న రణస్థలంలో మెగా జాబ్‌మేళా : కలెక్టర్

రణస్థలం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 5వ తేదీన రణస్థలంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో జరిగే ఈ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్, స్నైడర్ ఎలక్ట్రిక్, మ్యాన్‌కైండ్ ఫార్మా వంటి 14 ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు పాల్గొని సుమారు 675 ఖాళీలను భర్తీ చేయనున్నాయి. పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్ చదివిన 1830 ఏళ్ల మధ్య వయసున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎంపికైన వారికి శ్రీకాకుళం, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని, ఇంటర్వ్యూ రోజున ఉదయం 9 గంటలకే విద్యార్హత పత్రాలు, ఆధార్, రెజ్యూమ్, ఫోటోలతో హాజరు కావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ సూచించారు. ఎంపికైన వారికి పోస్టును బట్టి నెలకు రూ.10,000 నుండి రూ. 25,000 వరకు వేతనం, కొన్ని కంపెనీలు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కూడా కల్పిస్తాయని తెలిపారు. వివరాలకు 8317652552 నంబరును సంప్రదించాలని కోరారు.

దళిత క్రైస్తువులకు రిజర్వేషన్లు కల్పించాలి

పలాస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : పలాస యస్సీ ఎస్టీ రైల్వే ఉద్యోగుల భవనంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక, కులనిర్మూలనా పోరాట సమితి సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో కులనిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్క కృష్ణయ్య మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సిల్లో చేర్చాలని 1948లో అంబేద్కర్ క్రైస్తవులుగా మారిన యస్సిలకు రిజర్వేషన్స్ ఉండాలని అంశాన్ని రాజ్యాంగ సభ ముందు చర్చకు పెట్టిన సందర్భంగా దళితేతరుడైన పార్లమెంట్ సభ్యుడు మ్యాథ్యు క్రైస్తవులకు ప్రభుత్వం ముందు నిలబడి బిచ్చమెత్తుకొనే స్థితిలో లేరు, మాకు రిజర్వేషన్స్ అవసరంలేదు అని అనడంతో అంబేద్కర్ ఏమి అనలేని స్థితి ఏర్పడింది. మెజారిటీ హిందూ నాయకులు మ్యాథ్యు నీ సమర్ధించి దళిత క్రైస్తవులకు అన్యాయ జరిగింది.ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నియమించిన బిసి కమిషన్ నివేదికలో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని సూచన చేసింది. దానెసు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భారత రాజ్యాంగ చట్టం (షెడ్యూల్డ్ కులాలు) 1950,మూడవ పేరాలో రాజ్యాంగం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకోవాలంటే ఆ షెడ్యూల్డ్ కులస్థులు హిందూ మతం వారై ఉండాలనే షరతు విధించింది. సిక్కు, బౌద్ధ, జైన మతంలో ఉండే దళితులు కూడా రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చు. సమావేశంలో నల్ల, హడ్డి, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు జోగి కోదండం, దళిత నాయకులు పద్మాలోచన, దుర్యోధన, శంకరరావు, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకుడు పుచ్చ దుర్యో ధన, దేవడ నారాయణ, క్రిస్టియన్ సంఘం నాయకుడు మురళీప్రకాష్, దేశభక్త ప్రజాతంత్ర నాయకులు గంగయ్య, పౌరహక్కుల నాయకులు జోగారావు, వైకుంఠరావు, మహిళ నాయకులు నాగమణి, కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

పలాసలో మెగా వైద్యశిబిరం

పలాస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల లలితా నగర్‌లో పలాస జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా శుక్రవారం మెగా వైద్యశిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరానికి పలాస కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలతో పాటు మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు నేతాజీ, జయంత్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. శిబిరానికి పలాసలో గల ప్రముఖ వైద్యులందరూ అందుబాటులో ఉండటంతో పాటు అవసరమైన వైద్యపరీక్షలు ఉచితంగా చేస్తూ మందులు కూడా ఉచితంగా అందివ్వానున్నట్లు ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ముఖ్యఅతిథిగా పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష, ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు హాజరవుతారని అలాగే వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, పేషెంట్లు ఎవరైనా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలనీ, ఏమైనా సందేహాలు ఉంటే 7981088011, 9553868818 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. పేషెంట్లు కొరకు వాహన సదుపాయం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక వైద్య పరీక్షలు మెడికవర్ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఉచిత వైద్య పరీక్షలు చేయబడునని, అవసరమైన మెడిసిన్ కూడా ఉచితంగా ఇవ్వబడునని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఇంటి పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోండి

శ్రీకాకుళం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను దారులు ప్రభుత్వం కల్పిం చిన వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ హనుమంతు కూర్మారావు ఒక ప్రకటనలో కోరారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పాత బకాయిలపై ఉన్న వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, పన్నుదారులు అసలు మొత్తంతో పాటు రాయితీ పోను మిగిలిన సగం వడ్డీని ఏకకాలంలో చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం మినహాయింపు లభిస్తుందని, ఈ సదవకాశాన్ని పొందేందుకు ఏప్రిల్ 30 ఆఖరి గడువు అని తెలిపారు. నగర ప్రజలందరూ గడువులోగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులపై దాడులు అమానుషం

టెక్కలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ నిస్వార్థంతో పని చేసే జర్నలిస్టులపై దాడులు, హత్యలు చేయడం సరికాదని టెక్కలి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, శేఖర్ అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు ఆదేశాల మేరకు ఇటీవల చిత్తూరు జిల్లా వీకోట గ్రామంలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని పట్టపగలే హత్య చేయడాన్ని ఖండిస్తూ బుధవారం సాయంత్రం అంబేద్కర్ కూడలి సమీపంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యపై తక్షణమే ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం టెక్కలి డిఎస్పి లక్ష్మణరావుకి సభ్యులందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. మృతి చెందిన విలేకరి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి జర్జన రాంజీ, కోశాధికారి కూన రమేష్, శ్రీనివాసరావు, డి.కృష్ణ, రామారావు, జగదీష్, బాలకృష్ణ, శ్రావణ్, తేజ, హరి, పాపారావు, దుర్యోధన, భాస్కరరావు, ఈశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులపై దాడులు హేయం

రాజాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త : ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని అతి కిరాతకంగా హత్య చేసిన దుండగు లను కఠినంగా శిక్షించాలని రాజాం ప్రాంతీయ ప్రెస్ క్లబ్ సభ్యులు మానవ హారం నిర్వహిస్తూ ప్రెస్ క్లబ్ దగ్గర నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళుతూ ఆందోళన, రాస్తారోకోలు చేపట్టారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలను వార్తా కథనాల ద్వారా ప్రజల ముందుకు తెచ్చినందుకు పాత్రికేయులు దాడి చేసి ఘాతుకాలకు పాల్పడటంపై పాత్రికేయులు ఖండించారు. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావించిన జర్నలిస్టుల భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేసారు. సీనియర్ పాత్రికేయులు శర్మ, సూర్యనారాయణ, శేఖర్, తిరుపతిరావు, సురేష్, సతీష్, కుమార్, శ్రీనివాసరావు, ఉపేంద్ర, వెంకట్రావు, కిషోర్, రాజేష్, చంద్రబాబునాయుడు, గణేష్, అన్నారావు, మోహన్, జగదీష్, మహేష్, జగన్నాధరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రొటీన్ల కోసం..

శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ దోహదం చేసే ప్రొటీన్లు కేవలం మాంసాహారంలోనే కాదు. కొన్ని రకాల శాకాహార పదార్థాలలోనూ అధికంగానే లభిస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ప్రొటీన్ల లోపాన్ని అధిగమించవచ్చంటున్నారు నిపుణులు.

సబ్జా.. బరువు తగ్గించుకుని రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలనుకునే వారికి సబ్జా గింజలు మంచి ఆహారమని చెప్పుకోవచ్చు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రొటీన్‌తో పాటు ఫైబర్ ఉంటుంది. గ్లూటెన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ఒమేగా-2 ఫ్యాటీ ఆమ్లాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ గింజల్లో ఫైబర్ మోతాదు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. సాధారణంగా సబ్జా గింజల్ని నీటిలో నానబెట్టుకుని తినచ్చు. లేకపోతే సలాడ్లు, స్మూతీలతో కలుపుకొని తీసుకున్నా అందులోని పోషకాలు శరీరానికి అందుతాయి.

క్వినోవా ... ప్రొటీన్ల లోపంతో బాధపడే వారికి క్వినోవా మంచి ఆహారం. వీటిలోని అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు, క్యాల్షియం, మాంగనీస్, పొటాసియం, ఫాస్ఫరస్, కాపర్, జింక్, బి6, ఇ, నియాసిన్, థయమిన్.. వంటి విటమిన్లు.. పోషకాలు శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇక ఫ్యాటీ ఆమ్లాలు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాల రూపంలో శరీరానికి అవసరమైన కొవ్వులు కూడా క్వినోవాలో ఉంటాయి. పీచు పదార్థాలు అధికంగా ఉండే క్వినోవా బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం.

ఓట్స్ ... ప్రొటీన్లే కాదు అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉండే ఓట్స్‌ను 'సూపర్‌ఫుడ్' అని పిలుస్తారు. ఇందులో కార్బొహైడ్రేట్లు, పీచుపదార్థాలు, మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, ఐరన్, సెలీనియం, మెగ్నీసియం, జింక్ లాంటి మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. పాలు, తేనె, బాదం పాలతో కలిపి ఓట్స్‌ను తీసుకుంటే శరీరానికి మరిన్ని పోషకాలు అందుతాయి.

కూరగాయలు, పండ్లు.. సాధారణంగా కూరగాయలు, పండ్లలో ప్రొటీన్ల శాతం తక్కువగా ఉంటుంది. అయితే బచ్చలి కూర, తోటకూర, బంగాళా దుంపలు, బ్రకలి.. మొదలైన వాటిలో మాత్రం ప్రొటీన్లు పుష్కలంగా లభ్యమవుతాయి. అదేవిధంగా అరటి, జామ, కొన్ని రకాల బెర్రీ పండ్లలో కూడా ప్రొటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. ▫

వ్యథ: పూజలు, వ్రతాలకు సంతానం లభిస్తుందా!

ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: నా వయస్సు 28 సంవత్సరాలు, నా భర్తకు 32 సంవత్స రాలు. మూడేళ్ల క్రితం మా వివాహం జరిగింది. ఇద్దరం బి.టెక్ చదివి వేర్వేరు నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్నాము. వారం వారం కలుస్తున్నాము. అయినప్పటికీ ఇప్పటివరకు నేను గర్భం దాల్చలేదు.ఇద్దరం ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, ఒక జ్యోతిష్యుడు"ఏదో దోషం ఉంది" అంటూ పూజలు, వ్రతాలు చేయమని చెప్పారు. నాకు నమ్మకం లేకపోయినా, మా అమ్మ ఒత్తిడి చేస్తోంది.ఈ పరిస్థితిలో నేను త్వరగా తల్లిగా మారాలంటే ఏం చేయాలి?

- ఒక సోదరి, హైదరాబాద్

జవాబు : అమ్మా, పూజలు, వ్రతాలు మానసిక ప్రశాంతతకు ఉపయోగపడవచ్చు గానీ గర్భధారణకు శాస్త్రీయ సంబంధం లేదు. మీరు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, గర్భధారణలో ముఖ్యమైన అంశం అండం విడుదల సమయాన్ని గుర్తిం చడం. ఆ సమయంలో శారీరకంగా కలవడం ద్వారా గర్భం దాల్చే అవకాశాలు పెరుగు తాయి. సాధారణంగా 28 రోజుల ఋతుచక్రం ఉన్న మహిళల్లో 14వ రోజుకు అండం విడుదల అవుతుంది. 30-32 రోజుల చక్రం ఉంటే, 16-18 రోజుల మధ్య అండోత్సర్గం జరుగుతుంది. అందువల్ల పీరియడ్స్ ప్రారంభమైన 10వ రోజు నుంచి 18వ రోజు మధ్య, ముఖ్యంగా 12-16 రోజులలో కలయిక జరిగితే గర్భధారణ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మీరు వారం వారం మాత్రమే కలుస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంలో అండోత్సర్గం రోజులకు సరిపడేలా కలయిక జరగకపోతే గర్భం దాల్చే అవకాశాలు తగ్గే అవకాశం ఉంది. కాబట్టి ఆ రోజులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం అవసరం. శరీరంలో కలిగే మార్పుల ద్వారా అండం విడుదలను గుర్తించ వచ్చు. యోని స్రావం గుడ్డు తెల్ల సొనలా పలుచగా, లాగబడే గుణంతో ఉండటంపొత్తికడుపు ఒక వైపున స్వల్ప నొప్పి శరీర ఉష్ణోగ్రతలో స్వల్ప పెరుగుదల రొమ్ములు సున్నితంగా మారడం, మూడ్ మార్పులు ఇవన్నీ గమనిం చడం ద్వారా సరైన సమయాన్ని అంచనా వేయవచ్చు.ఇక జీవన శైలి కూడా చాలా ముఖ్యం. సమతుల్య ఆహారం, సరైన బరువు, ఒత్తిడి తగ్గించడం, ఫోలిక్ యాసిడ్ వంటి సప్లిమెంట్లు తీసుకోవడం గర్భ ధారణ అవకాశాలను పెంచుతాయి. సాధారణంగా ఒక సంవత్సరం పాటు క్రమంగా ప్రయత్నిం చినా ఫలితం లేకపోతే గైనకాలజిస్ట్ లేదా ఇన్ఫర్టిలిటీ నిపుణులను సంప్రదించడం మంచిది. అవసరమైతే భర్త కూడా తన పరీక్షలు చేయించుకోవాలి. గర్భ ధారణ సహజ ప్రక్రియ. సరైన సమయం గుర్తిం చడం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, అవసరమైతే వైద్య సలహా తీసుకోవడం ద్వారా సమస్యను సులభంగా అధిగమించవచ్చు. ▫

చిట్కా: ◉ పిల్లలు భరకించలేనంత అల్లరిచేస్తే చికాకు కలిగిస్తే వారిని తిట్టి కొట్టి అణచివేయకుండా వారి ప్రవర్తనకు కారణాలు తెలుసుకోవాలి. ◉ ఇంట్లో శుభకార్యాలు జరిగెటప్పుడు ముందురోజు పిల్లలను ఎక్కువసేపు మేలుకోనీయరాదు. ఎందువలనంటే అలసటవచ్చి మర్నాడు వారి ప్రవర్తనలో మార్పువస్తుంది.

ఎవరినీ ద్వేషించకు..!

అందరూ సాయి భక్తులు కావాలనుకోరు. ఎవరిపై భక్తి ఉంటుందో వారి భక్తులవుతారు. అందులో ఏ మాత్రము తప్పులేదు. అయితే సాయిబాబాను అదే పనిగా విమర్శించటం తగదు. ఇలా సాయిబాబా సశరీరంగా ఉన్నప్పుడే కొన్ని సంఘటనలు జరిగాయి. సాఠేపంపగా మేఘుడు సాయి వద్దకు బయలుదేరాడు. దారిలో సాయిని గూర్చి చెడుగా విన్నాడు. వెనుతిరిగి పోయాడు. మాలేగాం డాక్టరు తన మేనల్లుని ఆరోగ్యా వంతుడు అవటానికి కారణం సాయి అని గ్రహించి, సాయిని దర్శించటానికి షిరిడీకి బయలుదేరాడు. మాలేగాంలను, మాన్మాడ్‌లోను ఎవరో ఆ డాక్టారుకు సాయి బాబాను గూర్చి వ్యతిరేకంగా మాట్లాడి, డాక్టరు మనసుకు మనసును ఆర్చి వేసారు. వెను తిరిగి వెళ్ళిపోయాడా డాక్టరు, ఇంకో రకమైన వ్యక్తులు ఉంటారు. ఆ కోవలో చేరిన వాడే జహంగీర్ పటేల్ అనే పార్సీ. ఈయన సాయిబాబా భక్తుడు కాడు. హాంగీర్ ఆఫీసులోనే లిమాయే అనే పేరుగల సాయి భక్తుడుండేవాడు. లిమాయే అంటే జహంగీరుకు గిట్టదు. లిమాయేను ఎలా వేధించాలా అని జహాంగీరు ఆలోచించాడు. జహంగీరుకు వసంతరావు నారాయణ్ అనే మరో స్నేహితుడుండేవాడు. వసంతరావును అడిగి జహంగీర్, సాయిబాబా పటాన్ని తీసుకున్నాడు వసంతరావు, జహంగీరు కూడా సాయి భక్తుడయ్యాడేమో అని సాయి చిత్రాన్ని ఇచ్చాడు. కాని జరిగినది వేరొకటి. జహంగీరు సాయిబాబా పట్టాన్ని లిమాయే వద్దకు తెచ్చి, సాయిని గూర్చి అపవినరతంగా మాట్లాడే వాడు దానితో లిమాయే మనసు బాధపడేది. ఇక తట్టుకోలేక వసంతరావును అడిగాడు జహంగీరుకు సాయిబాబా పటం ఎందుకిచ్చావని? జహంగీర్ కూడా బాబా భక్తుడ్యయ్యా డేమో అనుకొని ఇచ్చానని చెప్పాడు. వసంతరావు, లమాయేలు జహంగీరు మనసు సాయిబాబా వైపు మళ్లితే బాగుంటుందను కున్నారు. సాయి ఆ ఇద్దరి అభ్యర్థనను కాదంటాడా? పదిహేను రోజులు గడిచాయి. జహంగీరు ఏడుస్తూ 'నేను సాయి పట్ల అపచారం చేశాను. పశ్చాత్తాపపడు తున్నాను. ఈ పైకాన్ని బాబాకు దక్షిణగా పంపు' అన్ని డబ్బు ఇచ్చాడు వసంతరావుకు. ఇక వసంతరావు, లిమాయేలు సంతసించారు. ఒక సత్పురుషుని దూషించరాదు అని హితవు చెప్పారు. ✶

ఎండకి స్క్రీన్ ..

చర్మ సంరక్షణ కోసం ఏవేవో క్రీములు వాడుతుంటాం. ఏ కాలమైనా సన్‌స్క్రీన్ రాయమంటే మాత్రం అబ్బా.. మా వల్లకాదు అనేస్తారు చాలామంది. అసలే ఎండాకాలం. అది ముఖాన్ని మరింత జిడ్డు చేస్తుంది. పొరలుగా ఊడొస్తుంది, తెల్ల మచ్చల్లా కనిపిస్తుంది. అంటూ కారణాలు చెప్పేవారు మరికొందరు. కానీ చర్మ ఆరోగ్యానికి ఇది తప్పనిసరి అని తెలుసా? ముప్పైల్లోనే ముడతలు, గీతలు వగైరా ముఖంపైకి చేరి, అసలు వయసు కంటే పెద్ద కనిపిస్తున్నారా? ఎండ చలవే ఇదని తెలుసా? ముడతలు, వృద్ధాప్యఛాయలకు 90 శాతం కారణం ఎండేనట. పైగా వేసవిలో వేడే కాదు. అతినీలలోహిత కిరణాల తాకిడీ ఎక్కువే. ఇవి చర్మకణాలను దెబ్బతీస్తాయి. దానినన అరికట్టాలంటే సన్‌స్క్రీన్ రాయాల్సిందే !

▫ చర్మం ఆరోగ్యంగా నిగనిగలాడాలంటే ఎలాస్టిన్, కొల్లాజెన్ వంటి న్యూట్రియంట్లు తప్పనిసరి. ఎండ ప్రభావం వీటి విడుదలలో ఆటంకాలను కలుగజేస్తుంది. కొద్దిసేపు ఎండకి ఏమవుతుందిలే అనుకున్నా.. అది చేసే నష్టం ఇంతా అంతా కాదు. అదే సన్‌స్క్రీన్ లోషన్ వాడితే, అది రక్షణ పొరగా ఏర్పడి, ఈ హాని నుంచి కాపాడుతుంది.

▫. కాసేపు అలా బయటకు వెళ్లి వస్తే చాలు. ముఖం ఎర్రబడటం, దద్దుర్లు, మంట వగైరా పలకరిస్తాయి కదూ! వీటి నుంచీ సన్‌స్క్రీనే రక్షణ. ఇవేం అంత ప్రమాదం. కొద్దిసేపట్లో తిరిగి అంతా చక్కబడుతుందిగా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనివల్ల చర్మ క్యాన్సర్ ప్రమాదమూ ఉంది. ▫ నల్లబడొద్దనేగా రాసుకునేది! నా చర్మమెలాగూ నలుపే. ఇక అవసరమేముంటుంది అని వాదించేవారికీ లోటు లేదు. లేత వర్ణం చర్మం వారికి ఎక్కువ సమస్య అన్నది వాస్తవమే! కానీ డార్క్ స్కిన్ వారికీ యాక్నే, వృద్ధాప్యఛాయలతోపాటు క్యాన్సర్‌కీ దారితీయొచ్చు కాబట్టి, నిర్లక్ష్యం వద్దు.✶

హారాభరా కబాబ్స్

కావలసిన పదార్థాలు: పొన్నగంటి కూర: కట్ట, పాలకూర: కట్ట, పచ్చిమిరప కాయలు: మూడు, శనగపిండి: కప్పు, బియ్యప్పిండి: కప్పు, జీలకర్ర: అరస్పూను అల్లం: రెండంగుళాల ముక్క, ధనియాలు: అరస్పూను, సోడా ఉప్పు: పావు కప్పు, నూనె: పెద్ద కప్పుడు (వేయించడానికి సరిపడా), ఉప్పు: రుచికి తగినంత

తయారీ విధానం: ముందుగా పొన్నగంటి కూరను ఒలుచుకొని గిన్నెలో వేసి కడగాలి. పాలకూరను కూడా శుభ్రంగా కడిగాక, రెండు ఆకుకూరల్ని సన్నటి ముక్కలుగా తరిగి గిన్నెలో వేసుకోవాలి. పచ్చి మిరపకాయల్ని కూడా చిన్నచిన్న ముక్కలుగా కోయాలి. చిన్న రోలు లేదా మిక్సీ జార్ తీసుకొని అల్లంతో పాటు ధనియాలు, జీలకర్రలను కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. ఇప్పుడు ఒక గిన్నెలో ఆకుకూరలతో పాటు, బియ్యప్పిండి, శనగపిండి, దంచిన మిశ్రమం, సరిపడినంత ఉప్పు వేసుకుని బాగా కలుపుకోవాలి. దీనికి సోడా ఉప్పు కూడా జోడించడం వల్ల వంటకం బాగా కరకరలాడుతూ వస్తుంది. ఇప్పుడు పొయ్యి మీద బాణలి పెట్టి అందులో నూనె పోసి కాగనివ్వాలి. ఇందాక కలిపిన పిండితో నూనెలో అచ్చం పకోడీల్లా వేసుకుని, బంగారు రంగు వచ్చాక తీసుకుంటే హారాభరా కబాబ్స్ రెడీ! ✶

తెర

'ఫస్ట్ టైం' ట్రైలర్ లాంచ్

..హేమంత్ ఇప్పలపల్లి.. కథ రాసుకుని తానే దర్శక నిర్మాతగా వ్యవహరిస్తూ తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న సినిమా అయినా భారతదేశంలోనే అతిపెద్ద ప్రతిష్టాత్మక వి ..ఎఫ్ ఎక్స్ సినిమాగా నిర్మించబడుతున్న 'ఫస్ట్ టైం సినిమాకి.. సంబంధించిన ట్రైలర్ ఈనెల 28న ముఖ్యఅతిథిగా విచ్చేసినఅగ్ర నటి అందాల తార ..పాయల్ రాజ్ పుత్.. చేతుల మీదగా ట్రైలర్ లాంచ్ ఘనంగా జరిగింది.చెప్పుకోడానికి చిన్న బడ్జెట్ సినిమా అయినా టెక్నికాలిటీస్, విజువల్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా చాలా గ్రాండ్ గా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు హేమంత్ ఇప్పలపల్లి. ఎఐ ని ఎక్కడ ఇన్వాల్వ్ చేయకుండా హెచ్ఐ(హ్యూమన్ ఇంటలిజెన్స్).. తో హై రేంజ్ గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేవగుడి చిత్ర నటుడు అభినవ్ శౌర్య మాట్లాడుతూబిజెపి స్పోక్స్ పర్సన్ ప్రభగౌడ్‌గా మాట్లాడుతూ :... ఫస్ట్ టైం చిత్ర ట్రైలర్ చూసిన వెంటనే నాకు మన సంస్కృతి, మన మూలాలు, మన ధర్మం గుర్తొచ్చాయి. . ..జీ చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ మాట్లాడుతూ :.. ఫస్ట్ టైం చిత్ర ట్రైలర్ లాంచ్ కు విచ్చేసిన నటి గాయత్రి గుప్తా మాట్లాడుతూ :.. దర్శకులు నన్ను ఆడిషన్ కూడా చేయకుండా తీసుకున్నారు. హీరో సౌరబ్ ధింగ్ర మాట్లాడుతూ ఈ రోజు మా సినిమా ట్రైలర్ లాంచ్ కోసం వచ్చిన నేను ఈ స్థాయికి రావడానికి చాలా సంవత్సరాలు పట్టింది.

'జెట్లీ' కామెడీతో మంచి కథ ఉంది : నిర్మాత చెర్రీ

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ' తో అలరించబోతున్నారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ) హేమలత పెద్దామల్లు నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సమర్పి స్తోంది.'జెట్లీ' మే 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా థియేటర్స్‌లో రిలీజ్ కానుంది.

డైరెక్టర్ రితేష్ గారు ఈ కథ చెప్పినప్పుడు మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏమిటి?

ఇది పూర్తిగా డిఫరెంట్ సబ్జెక్ట్. దాదాపు 80 శాతం సినిమా ఫ్లైట్‌లోనే జరుగుతుంది. అది చాలా ఇంట్రెస్టింగ్ పాయింట్. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పట వరకు ఒక సినిమా అంతా ఫ్లైట్‌లో జరిగినట్లు లేదు. రితేష్ ఎప్పుడూ డిఫరెంట్ కథలతో వస్తాడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది. అతన్ని మా అబ్బాయిలా చూస్తాను. తనకీ కృతజ్ఞత వుంటుంది. తను చెప్పే కథల్లో చాలా వరకు నాకు నచ్చుతాయి. తనతో పని చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. నాకు చిన్న సినిమాలు, ఎక్స్‌పెరిమెంటల్ సినిమాలు చేయాలనే ఆసక్తి ఉంటుంది. ప్రొడక్షన్ పాయింట్ ఆఫ్ వ్యూలో రిస్క్ తక్కువగా ఉండే కథలను ఎంచుకుంటూ"మత్తు వదలరా, హ్యాపీ బర్త్‌డే, మీటర్,'జెట్లీ' సినిమాలు చేశాం.

రియా సింఘా గురించి?

రియా సింఘా చాలా టాలెంటెడ్ యాక్ట్రెస్. ఈ సినిమాలో ఆమె పాత్ర చాలా బాగుంటుంది. చాలా చక్కగా పెర్ఫార్మ్ చేసింది.

సినిమాల విషయంలో మీ జడ్జ్‌మెంట్ ఎలా ఉంటుంది?

ఆడియన్స్‌కు ఏది నచ్చుతుందో ముందుగా ఎవరూ చెప్పలేరు. కానీ మనం కథ ఎంచుకునేట ప్పుడు కొత్తదనం ఉండేలా చూసుకోవచ్చు. కథ కొత్తగా వుంటే రిస్క్ తీసుకుని ఎక్స్‌పెరిమెంట్ చేయొచ్చు.

కాల భైరవ మ్యూజిక్ గురించి?

రితేష్ తన మొదటి సినిమా నుంచి అదే టెక్నీషియన్స్‌తో పనిచేస్తున్నాడు. వాళ్లందరూ ఒకే వేవ్‌లెంగ్త్‌లో ఉంటారు. అందుకే అతనికి కావాల్సిన అవుట్‌పుట్ వస్తుంది.

ఫైనల్ అవుట్‌పుట్ ఎలా ఉంది?

సినిమా చూశాం. చాలా అద్భుతంగా వచ్చింది. ఇది ఒక మంచి కామెడీ థ్రిల్లర్. కామెడీ పర్ఫెక్ట్‌గా వర్క్ అవుతుంది. సత్య, వెన్నెల కిషోర్, గుండు సుదర్శన్, అజయ్.. ఇలా అన్ని పాత్రలు బాగా అలరిస్తాయి.

కొత్తగా చేయబోయే సినిమాలు?

రితేష్‌తో ఒక హారర్ సినిమా చేయబోతునాను. ఆ తర్వాత "మత్తు వదలరా 3 కూడా ఉంటుంది. మరో ముగ్గురు దర్శకులు కథలు చెప్పారు, వాటికి కొంచెం సమయం పడుతుంది.

'గాయపడ్డ సింహం' సినిమా అద్భుతం

'గాయపడ్డ సింహం' సినిమా అద్భుతంగా వచ్చింది. ఇందులో నా కోసం క్రియేట్ చేసిన క్యామియో రోల్ యూనిక్ టైమింగ్‌తో ఉంటుంది. కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో హీరో శ్రీవిష్ణు స్పెషల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ సప్తస్వ మీడియా వర్క్స్, పిటివి స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో నారా రోహిత్ మాట్లా డుతూ. 'గాయపడ్డ సింహం' టీమ్‌కి కంగ్రాచులేషన్స్. అందరికీ చాలా పెద్ద సక్సెస్ రావాలని కోరుకు న్నాను. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ..

విప్లవ్ ఎడిటింగ్ ఫెంటాస్టిక్‌గా ఉంటుంది. జేడీ చక్రవర్తి మాట్లాడుతూ.. ఈ సినిమాకు ఫస్ట్ హీరో పవన్ సాదినేని. ఆయన ఈ సినిమా చేయాలనుకున్నప్పుడు ప్రొడ్యూసర్లు లేరు. నాకు, తరుణ్‌కి చెప్పిన తర్వాత సినిమా స్టార్ట్ చేశాడు. డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముందుగా నా డైరెక్షన్ డిపార్ట్మెంట్‌కి థాంక్స్.వాళ్లు ఇచ్చిన సపోర్ట్ మామూలుది కాదు. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ.. నిర్మాతలు ఎంతో ప్యాషన్‌తో, క్రియేటివ్‌గా ఈ సినిమాను తీశారు. మొత్తం టీమ్‌కి ధన్యవాదాలు. హీరోయిన్ మానస చౌదరి మాట్లాడుతూ.. మ్యూజిక్ డైరెక్టర్ స్వీకర్ అగస్తి మాట్లాడుతూ.. నన్ను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకువచ్చిన భాను గారికి థాంక్స్. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ... శ్రీ విష్ణు ఈ సినిమా చేయడం చాలా సర్ప్రైజ్‌గా అనిపించింది. డైరెక్టర్ సాయి మార్తాండ మాట్లాడుతూ..తరుణ్ భాస్కర్ అన్నకి నేను పెద్ద ఫ్యాన్. నా సినిమా లపై ఆయన ఇన్స్పిరేషన్ చాలా ఉంటుంది. డైరెక్టర్ హుస్సేన్ షా కిరణ్ మాట్లా డుతూ.. కశ్యప్ గురించి నాకు చాలా గర్వంగా ఉంది. ట్రైలర్ అద్భుతంగా ఉంది.స్వీకర్ మ్యూజిక్ అదిరిపోయింది. డైరెక్టర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ.. ఈ సినిమాతో కశ్యప్ డైరెక్టర్‌గా పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. ప్రొడ్యూసర్ సందీప్ మాట్లాడుతూ..టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్.

సినిమాకాన్‌లో 'టాక్సిక్'కు మంచి స్పందన

ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కోసం వాయిదా వేశామన్న రాకింగ్ స్టార్ యశ్..కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై రూపొందిన"టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్ విడుదల తేదీని మళ్లీ మార్చినట్లు మేకర్స్ ఈరోజు ప్రకటించారు. జూన్ 4,2026న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం రిలీజ్ డేట్ మారనుంది. త్వరలోనే ఈ కొత్త డేట్‌ను ప్రకటించనున్నారు. సినిమాకాన్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించిన తర్వాత మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ప్రపంచవ్యాప్త డిస్ట్రిబ్యూటర్స్, పరిశ్రమ భాగస్వాముల నుండి 'టాక్సిక్'కి అద్భుతమైన స్పందన లభించింది. 'టాక్సిక్' వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకులం దరికీ చేరేలా నిర్మాతలు ప్లానింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్త పంపిణీని ఖరారు చేయడం, కీలకమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడంపై ఫోకస్ పెట్టారు. మేము సాధారణంగా తీసే సినిమాలు కొన్ని ఉంటాయి, మరికొన్ని సినిమాలు అసలు మనం సినిమాను ఎందుకు ప్రేమిం చామో గుర్తు చేస్తాయి.

'టాక్సిక్' అలాంటి ఒక ప్రయాణమే. 'టాక్సిక్' సినిమా పూర్తయింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్త పంపిణీ, భాగస్వామ్యాలను కాంటాక్ట్ అవుతున్నాం. ఈ నేపథ్యంలో మేముమా విడుదల తేదీని పునఃసమీక్షి ంచాలని నిర్ణయించుకున్నాము. గతంలో ప్రకటించినట్లుగా మేము జూన్ 4న విడుదల చేయలేక పోతోన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన తదుపరి విడుదల తేదీని త్వరలోనే చెబుతాం. టాక్సిక్ త్వరలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

యదార్థ సంఘటనతో తెరకెక్కిన 'దూరదర్శిని'

యదార్థ సంఘటనతో తెరకెక్కిన 'దూరదర్శిని' సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుంది: హీరో సువిక్షిత్ సువిక్షిత్, గీతికా రతన్ జంటగా ఓ యదార్థ సంఘటన ఆధారంగా రూపొందుతోన్న ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ 'దూరదర్శిని' . కలిపింది ఇద్దరిని ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో వారాహ మూవీ మేకర్స్ పతాకంపై జయ శంకర్ రెడ్డి.ఎం, పాటిమీది సంతోష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని పనులను పూర్తిచేసుకున్న ఈ చిత్రం మే 15న విడుదల కాబోతుంది. జెమిని సురేష్ మాట్లాడుతూ చాలా ఒడిదుడుకులు దాటుకుని ఫైనల్‌గా రిలీజ్ డేట్‌కు వచ్చింది. మే 15న మీ మనసు అనే యాంటినాను దూరదర్శని వైపుకు త్రిప్పండి. మీ మనసులను హత్తుకునే సినిమా ఇది. ఈ సినిమా అందరికి మంచి పేరును తెస్తుంది. దర్శకుడు కార్తికేయ మాట్లాడుతూ అందరూ ఇది కేవలం లవ్‌స్టోరీ అనుకుంటున్నారు. కానీ ఈ చిత్రంలో తల్లిదండ్రులకు, యూత్‌కు, సమాజానికి నచ్చే అంశాలు ఉన్నాయి. అందరికి 90వ దశకం రోజులను గుర్తకు తెస్తుంది. హీరోయిన్ గీతికాదాస్ మాట్లాడుతూ ఎంతో ఇష్టపడి చేసిన సినిమా ఇది. తప్పకుండా అందరి హృదయాలను మెలిపెడుతుంది. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేస్తున్నప్పుడు ఓ పెద్దాయన బిక్షాటన చేస్తూ కనిపించాడు. ఆయనతో మాట్లాడినప్పుడు ఆయన చెప్పిన లైఫ్ స్టోరియే సినిమా ఇది. ఆయన సొంత కొడుకు వల్ల ఆ పెద్దాయన బిక్షాటన చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది అనేది ఈ కథ. యదార్థ సంఘటన చుట్టు అల్లుకున్న కథ ఇది. లావణ్య రెడ్డి మాట్లాడుతూ ఈ సినిమా అందరికి థియేటర్‌లో మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. గోదావరి నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథ ఇది.

'శ్రీనివాస మంగాపురం' 'అలెల్లె అలెల్లె' సాంగ్ లాంచ్

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగాపురం' ప్రాజెక్ట్‌తో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. అశ్విని దత్ సమర్పణలో, చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. నేచురల్ స్టార్ నాని ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ 'అలెల్లె అలెల్లె'ను లాంచ్ చేశారు. కొన్ని పాటలు కేవలం బ్యాక్ గ్రౌండ్‌లో వినిపిస్తాయి.. కొన్ని పాటలు కథ నుంచి వస్తాయి. అలెల్లె అలెల్లె అలాంటి ప్రత్యేకమైన పాట. జివి ప్రకాష్ కుమార్ అద్భుతంగా కంపోజ్ చేసిన ఈ సాంగ్ వినగానే ఆకట్టుకుంటుంది. శ్రీమణి రాసిన సాహిత్యం ప్రేమలో ఉండే ఆ మధురమైన ఎమోషన్ ని అద్భుతంగా వ్యక్తపరుస్తుంది. జయకృష్ణ, రషా జోడి ఈ పాటకు ప్రాణం పోసారు. వారి కెమిస్ట్రీ ఎంతో సహజంగా వుంది. అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ ఈ పాటను ఒక మధురమైన జ్ఞాపకంలా మార్చాయి."శ్రీనివాస మంగాపురం చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, సినిమాటోగ్రఫీ జయకృష్ణ గుమ్మడి నిర్వహిస్తున్నారు. ఎడిటింగ్ మాధవ్‌కుమార్ గుల్లపాటి. ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్. యాక్షన్ సన్నివేశాలను రియల్ సతీష్ రూపొందిస్తున్నారు.ప్రస్తుతం షూటింగ్ తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది.

30vzm15:30vzm15.qxd 29-04-2026 23:45 Page 1

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ : కలెక్టర్

బొబ్బిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: నేటి పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే అతిపెద్ద మరియు శాశ్వతమైన ఆస్తి చదువు మాత్రమేనని, విద్య ద్వారానే విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. బొబ్బిలి మండలం పారాది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయనతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వసతి గృహంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యా వాతావరణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలని, జిల్లాలో ఒక్క డ్రాపౌట్ కూడా లేకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామస్థుల కోరిక మేరకు పారాదిలో ప్రస్తుతం తాత్కాలిక భవనంలో హాస్టల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే పాఠశాల భవనం సమీపంలోని ఐదు ఎకరాల ఖాళీ స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో పారాది వంతెన పనులను జూన్ నెలలోగా పూర్తి చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతిశ్రీ, ఆర్డీవో మోహనరావు, సహాయ బిసి సంక్షేమ అధికారిణి రాజులమ్మ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎంపిటిసి ఉమ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు నోటిఫికేషన్

బలిజిపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : బలిజిపేట అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల కార్యకర్త మరియు 8 ఆయా పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఐసిడిఎస్ పిఓ ప్రు రాజ్యలక్ష్మి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు. బలిజిపేట అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో గల వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు కావున అర్హులైన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తును 24 /4/ 2026 నుంచి చివరి తేదీ 14 /5/ 2026 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండలంలో సంబంధించి సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్టుకు బలిజిపేట వారి కార్యాలయమునకు అందజేయవలసిందిగా తెలియజేయడమైనది ఇంటర్వ్యూ తేదీ, స్థలం తర్వాత తెలియజేయబడును నియమము నిబంధనం ప్రకారం జరుపబడతాయి ఖాళీల సంఖ్య బలిజిపేట మండలంలో పెద్దంపేట పంచాయితీ గౌరీపురం సెంటర్ అంగనవాడి కార్యకర్త పోస్ట్ 1, 8 సెంటర్లు ఆయా పోస్టులు వివరాలు బలిజిపేట మండలం లో గలావల్లి పంచాయితీ గలవల్లి సెంటర్ 3 ఆయా పోస్ట్ ఒకటి గలవిల్లి పంచాయతీ గలవల్లి సెంట్ 1 ఆయా పోస్ట్ సీతానగరం మండలం గుచ్చిమి పంచాయతీ తాన్న సీతారాంపురం సెంటర్ ఆయా పోస్ట్ ఒకటి బలిజిపేట మండలం బలిజిపేట పంచాయతీ బల్జిపేట సెంటర్ ఒకటి ఒక ఆయా పోస్ట్ సీతానగరం మండలం వెంకటాపురం పంచాయతీ నీలకంఠాపురం సెంటర్ ఆయా పోస్టు బలిజిపేట మండలం అంపావళి గ్రామం ఆయా పోస్ట్ , సీతానగరం మండలం చినబోగిలి ఆయా పోస్టు, బలిసిపేట మండలం వంతరం పంచాయితీ వంతరం 2 సెంటర్ ఆయా పోస్టు నియమంకానికి కావలసిన అర్హతలు భర్తీ చేయటం గాని రద్దు పరచడానికి కానీ పూర్తి నిర్ణయం కమిటీ చైర్మన్ వారికి పూర్తి అధికారం కలదని తెలియజేశారు దరఖాస్తు చేసుకునే వారు స్థానిక స్థిరవసము కలిగి ఉండవలెను వివాహిత మహిళ ఉండవలెను వీరి వయస్సు 21 సంవత్సరం నుంచి 35 సంవత్సరాలు కలిగి ఉండాలి కనీస విద్యా 10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండవలెను తెలిపారు.

పెట్రోల్, డీజిల్ కొరత... ఆందోళనలో వాహనదారులు

శృంగవరపుకోట,ఏప్రిల్ 29, ప్రభాతవార్త : పెట్రో డీజిల్ కొరత లేదని ఒకపక్క కేంద్రం ప్రభుత్వం చెబుతోంది.మరోపక్క కొన్ని పెట్రోల్ బంకులు వద్ద నోస్టాక్ బోర్డులు పెట్టకపోయినా పెట్రోల్ లేదని డీజిల్ ఉందని అలాగే మరికొన్ని బంకులు వద్ద డీజిల్ లేదని నార్మల్ పెట్రోల్ కూడా లేదని పవర్ పెట్రోల్ ఉందని బంక్ నిర్వాహకులు వాహనదారులకు చెబుతున్నట్లు సమాచారం.దింతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ కొర త ఎస్.కోట మండలంలో ఉన్న పలు పెట్రోల్ బంకుల్లో పోటుచేసుకున్నట్లు సమాచారం.అయితే నిజంగానే పెట్రోల్ డీజిల్ కొరత ఉందా లేక బంక్ నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టిస్తూ పెట్రోల్ డీజిల్ నిల్వలు ఉంచుకుంటున్నారా అనే సందేహాలు వాహనదారులు నుంచి వినవస్తున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో త్వరలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతుండడంతో బంక్ నిర్వాహకులు ముందస్తుగానే పెట్రోల్ డీజిల్ నిల్వలు సిద్ధం చేస్తున్నట్లు వాహనదారులు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మరి నిజంగానే పెట్రోల్ డీజిల్ కొరత ఉందా లేక బంకులలో నిల్వలు పోటువేసుకుంటున్నాయా అనే విషయం సంభందిత అధికారులు తేల్చాలి ఉంది.అలాగే వాహనదారులలో వ్యక్తమవుతున్న అనుమానాలకు తెర దించాల్సి ఉంది.ఈవిషయమై తహశీల్దార్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా మండలంలో ఉన్న అన్ని పెట్రోల్ బంకులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ కొరత లేదని ఒకవేళ బంక్ నిర్వాహకులు అక్రమంగా నిల్వలు ఉంచితే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పరిశుభ్రతతోనే రోగాలు మాయం : ఎంపీడీవో

చీపురుపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధుల బారి నుండి తప్పించుకోవచ్చని చీపురు పల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు. బుధవారం నాడు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి శానిటేషన్ పనులను కిమిడి కళా వెంకటరావు ఆదేశాల మేరకు, చీపురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా సిబ్బందితో దగ్గరుండి వేగవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం నాడు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధి లోని శివరాం రోడ్, చీపురుపల్లి మార్కెట్ రోడ్, జి అగ్రహారం రైల్వే స్టేషన్ రోడ్డు, దేవాంగుల వీధి, కొత్తగావిడి వీధి తదితర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మురుగు కాలువల పూడికతీత, చెత్త సేకరణ జరిపిన ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులను పూర్తిస్థాయిలో చేపట్టామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ రాణి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జూనియర్ అసిస్టెంట్ నాసిక రామ్మోహన్ రావు, ఎస్ ఈశ్వరరావు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి శిక్షణ తరగతులు

చీపురుపల్లి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే ఒకటో తారీకు నుంచి చీపురుపల్లి బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం నాడు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో షటిల్ బ్యాడ్మింటన్ , అథ్లెటిక్స్, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుంది అని వివరించారు. శిక్షకులుగా పి.సి స్వరూప్, గట్టు అప్పారావు, మురళీధర్ రావు, కోరాడ వేణుగోపాల్, సతీష్, కంది సత్యనారాయణ, ధనుంజయ్, సైదులు వ్యవహరించనున్నారు. శిక్షణ సమయం ఉదయం 6 నుండి 8 వరకు సాయంత్రం 4 నుండి 6 వరకు నిర్వహించబడుతుంది అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు విద్యార్థులు దిగివగల నెంబర్లకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. 9885830520.. 9866933193.9010190290 9440396983.. శిక్షణ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వివరించారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

గరివిడి, ఏప్రిల్29, ప్రభాత వార్త: స్థానిక బ్రహ్మ కుమారి కేంద్రంలో 70 మంది చిన్నారులకు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు వేడుకగా ముగిశాయి. వారంరోజుల పాటు ఆటపాటలతో యోగా, ఆధ్యాత్మిక చింతన, నీటి సంరక్షణ, జ్ఞాన సముపార్జన , బంధాలు, అను బంధాలు, తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణా తరగతులు ఉల్లాస వంత వాతావరణంలో ముగిశాయి. శిక్షణ లోబ్రహ్మ కుమారి కేంద్ర ఇంచార్జి లత, పద్మతో పాటు శ్రీను,వెంకటేష్, వేణు,అప్పారావు, శైలజ చిన్నారులకు అనేక అంశా లపై శిక్షణిచ్చి వారిలో కొత్త ఆలోచనలు ,సరికొత్త జ్ఞానాన్ని అందించారు. వివిధ అంశాలపై చిన్నారుల మధ్య నిర్వహించిన పోటీల్లో విజేతలగా నిలిచిన చిన్నారులకు లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు ,బ్రహ్మ కుమారి భోగాపురపు శ్రీదేవి, సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, లత బహుమతులు అందజేశారు. చిన్నారులకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం : కలెక్టర్

రామభద్రపురం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇందులో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు అందుతున్న సేవలు గురించి, ల్యాబ్, మందలిచ్చే గది, రోగుల మంచాలను పరిశుభ్రత గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా హాజరు పట్టిన తనిఖీ చేసి సమయపాలన పాటించాలని పలువురు రోగులతో అందుతున్న సేవలు గురించి సిబ్బందిపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ త్వరలో ఉపాధి పథకం బిల్లులు చెల్లించుటకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 300 లీటర్లు డీజిల్ బంకుల్లో ఇచ్చినట్లయితే కమర్షియల్ కింద రసీదు కట్ చేసి మాకు తెలియజేయాలని, లేనిచో ఏ విధమైన అక్రమాలకు పాల్పడినట్లయితే డీలర్లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆసుపత్రి భవనం డాక్టర్లు కూర్చున్న రూమ్ పూర్తి గా పెచ్చులు పడి భయంకరంగా ఉండటంతో నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఓపి రిజిస్టర్ చూసి ఎంతమంది రోగులు ప్రతిరోజు హాజరవుతున్నారని, ఏ ఏ వ్యాధులకు మందులు ఇస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకోగా వేసవి దృశ్య ఓరేస్ ప్యాకెట్లు ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్య అధికారులకు సూచించారు. తాసిల్దార్ అజూరఫిజాన్, వైద్య అధికారులకు దిలీప్ కుమార్, జి. లక్ష్మి, వీఆర్వోలు అనిల్, మహేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో12న ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

నెల్లిమర్ల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో మే 12వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా అభయహస్త ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్టు రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి వెల్లడించారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి ఆయన రామతీర్థంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాజమండ్రి నుండి వచ్చిన ఆంజనేయుని విగ్రహానికి స్వాగతం పలికి, తాత్కాలికంగా భద్రపరిచే ఏర్పాట్లు చేశారు. విగ్రహం పదమూడున్నర అడుగుల ఎత్తుతో, 2 టన్నుల బరువుతో సుందరంగా రూపుదిద్దుకుందని తెలిపారు. స్థానికుల సూచన మేరకు రామతీర్థం ఆలయానికి స్వాగతం పలుకుతూ, కొండకు ఆనుకొని విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, టిడిపి నాయకులు కోటపాటి తిరుపతిరావు, చందక చిన్నంనాయుడు, పోతల రాజప్పన్న, జనసేన పార్టీ నాయకుడు ఎల్లంకి శ్రీహరి,రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకులు జ్యోతిప్రసాద్, అర్చకులు ఖండవిల్లి సాయిరాం ఆచార్యులు, గొడవర్తి నర్సింహాచార్యులు, ఖండవిల్లి కిరణ్కుమార్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా

నెల్లిమర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : మద్యం సేవించి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి జె ఎఫ్ సి ఎం ఎక్సైజ్ కోర్టు పదివేల రూపాయలు జరిమానా విధించారని నెల్లిమర్ల ఎస్ఐ గణేష్ వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.రోజువారి తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడిపే మందుబాబులపై ఎస్పి ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని, ఇక నుంచి ఎవరైనా డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానాతో పాటుగా జైలుకు కూడా వెళ్లే అవకాశం ఉందని ఎస్ఐ గణేష్ స్పష్టం చేశారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మరే ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా 9121109444 నంబర్ కి ఫోన్ చేస్తే తక్షణమే స్పందించి వారిపై కట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.

రెవెన్యూ వ్యవస్థ అత్యంత బలమైనది : కలెక్టర్

పార్వతీపురం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: సమస్యతో వచ్చే ప్రతీ అర్జీదారుని సంతృప్తే ముఖ్యమని, ప్రతీ సమస్యకు కచ్చితమైన పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రెవిన్యూ సమస్యలపై అసంతృప్తి అర్జీదారులతో కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో అందిన వినతులపై ఇంకా పరిష్కారం లభించలేదని పేర్కొన్న అర్జీదారులను ప్రత్యేకంగా పిలిపించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులు భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, ఆర్ఓఆర్ నమోదు, వారసత్వ మార్పులు, సరిహద్దు వివాదాలు, ఆక్రమణల తొలగింపు, భూమి రికార్డుల సవరణలు తదితర అంశాలపై సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత రెవిన్యూ అధికారులను అప్రమత్తం చేస్తూ పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పరిశీలించి న్యాయబద్ధమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి సమయానికి న్యాయం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవిన్యూ శాఖ ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండే శాఖ కావడంతో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యలను నిర్లక్ష్యం చేయడం, ఆలస్యం చేయవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. అసంతృప్తి అర్జీదారుల సమస్యలను ప్రత్యేకంగా సమీక్షించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్జీకి స్పష్టమైన పరిష్కారం చూపే దిశగా అధికారులు కట్టుదిట్టంగా పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్. వైశాలి, పవార్ సప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిన్నారావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీరామమూర్తి, జిల్లాలోని వివిధ మండలాల తాహశీల్దార్లు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి టీవీ రిపోర్టర్‌పై దుండగలు దాడి... తలకు తీవ్ర గాయం

సాలూరు, ఏప్రిల్ 29, ప్రభాత వార్త : సాక్షి విలేకరులపై అలాగే వైసీపీ కార్యకర్తలపై దాడిచేసిన ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటాం గాని ఏమాత్రం భయపడమని జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను) అన్నారు. బుధవారం సాలూరులో సాక్షి టీవీ రిపోర్టర్ నల్లి శ్రీనుపై గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమ య్యింది.స్థానికులు వెంటనే ఆయన్ను సాలూరు ప్రభుత్వఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా జడ్పీ చైర్మన్ చిన్నశ్రీను,మాజీ డిసీఎం రాజన్నదొర పరామర్శించారు. అలాగే ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ఇలా విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టు పై పోలీస్ స్టేషన్ ముందే దాడి జరగడంపై విలేకరుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

మినీ రక్షిత నీటి పథకం ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

పాచిపెంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : మండలం కేసలీ గ్రామంలో త్రాగునీటి మినీ రక్షిత పథకం ట్యాంక్ నిర్మాణ పనులు కొరకు మండల టిడిపి అధ్యక్షులు గూడ యుగంధర్ భూమి పూజ చేశారు. త్రాగు నీరు రక్షిత పథకం మినీట్యాంకు నిర్మాణం కొరకు నిధులు 15 ఫైనాన్స్ నుండి మంజూరైనట్లు తెలిపారు. మినీ రక్షిత పథకం ట్యాంక్ నిర్మాణం వలన తాగునీటి ఎద్దడి నివారించవచ్చని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు త్రాగునీరు గ్రామీణ ప్రాంతాల్లో లింక్ రోడ్లు రహదారి నిర్మాణాలకు ప్రాధాన్యత అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఏఎంసీ చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్. పి. నర్సింగరావు , పాచిపెంట ఎంపీటీసీ ఉమా కేసలి టిడిపి నాయకులు పి భాస్కరరావు ఆకుల శ్రీను పెద్ద శీను ఎం మోహన్ రావు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు నడిపిల్లి బాబా గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సంధ్యారాణి

సాలూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : ఈ మధ్యన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంత్రి నారా.లోకేష్ బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికి విదేతమే.ఈ మేరకు బుధవారం అమరావతి సచివాలయంలో మంత్రి లోకేష్ ను మర్యాద పూర్వకంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి. సంధ్యారాణి కలసి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా విద్యశాఖ రంగాన్ని ఎంతో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న నారా లోకేష్ ఇప్పుడు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని ఆమె చెరవాణి ద్వారా స్థానిక విలేకరులకు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేసారు.

ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చదివించండి : డిప్యూటీ ఎంఈవో

సాలూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల కన్నా మరింత మెరుగ్గా విద్యాబోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలంటూ విద్యాశాఖ అధికారులు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,టీచర్స్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధవారం జిల్లాలో ఉన్న సాలూరు మున్సిపాల్టీలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రోగ్రాం జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి బి రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. అంతేకాకుండా వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలల్లో కొంతమంది పిల్లలను చదివిస్తున్నారని అయితే ప్రైవేట్ పాఠశాల కన్నా దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అనంతరం జాతీయ రహదారి గుండా తహసి ల్దార్ కార్యాల జంక్షన్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. సాలూరు ఎంఈఓ 2 ఎన్. వెంకటరావు, హెచ్ ఎం జ్యోతి,టీచర్స్ నాగేశ్వరరావు, కేవీ సత్యనారాయణ,రంభ రజనీకాంత్,గిరిబాబు పాల్గొన్నారు.

నలుగురికి సెల్‌ఫోన్లు అందజేత

చీపురుపల్లి, ఏప్రిల్29, ప్రభాత వార్త : చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫన్లు పోగొట్టుకున్న నలుగురు బాధితులకు బుధవారం ఎస్సై ఎల్. దామోదర్ రావు చేతులమీదుగా అందజేశారు. బాధితులు పోగొట్టుకున్న సెల్ఫోన్లకు సంబంధించి కంప్లైంట్స్ పోర్టల్ వేసి దర్యాప్తు చేయగా వాటిని రికవరీ చేశామన్నారు. ఇంకా కొంతమంది బాధితులు పోగొట్టుకున్న ఫోన్లు కోసం ఫిర్యాదు చేసి ఉన్నారని, వీటిని తొందరలోనే పట్టుకొని బాధితులకు అందజేస్తామని ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంట్లో గాని, జర్నీ లో గాని సెల్‌ఫోన్ మొబైల్ పోయినట్లయితే చీపురుపల్లి హెడ్ క్వార్టర్‌లో ఉన్న పోలీస్‌స్టేషన్‌కి కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు అనంతరం సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి దొంగిలించబడిన సెల్ఫోన్ మొబైల్స్ ను కనుగొని బాధితులకు వీలైనంత తొందరగా అందజేయడం జరుగుతుంది అని వివరించారు.

నేత్ర వైద్యసేవలు అమలుపై సమావేశం

పార్వతీపురం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త: జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న నేత్ర వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సమీక్ష సమావేశం అనంతరం నేత్ర పరీక్షలు పై జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లాలో నేత్ర వెద్య సేవలు అందిస్తున్న జెమ్స్ ఆసుపత్రి వారి కంటి విభాగం ప్రతినిధులతో పరిచయ సమావేశం నిర్వహించి నేత్ర వైద్యశిబిరాలు జాగ్రత్తలు వివరాలను తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1) శ్రీమతి రావర్తి నాగమణి, భర్త : నారాయణరావు, డి నెం.102, అంబేద్కర్ కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయనగరం-2 బ్రాంచ్ నుండి శ్రీమతి రావర్తి నాగమణి గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING LOAN A/c No.160000293893	రూ.3,65,000/- తేది. 29.10.2021	రూ. 4,85,237.45/-	ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.13.04.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,85,237.45/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల ముప్పై ఏడు మరియు నలభై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏదేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు డి.నెం.1-1 దగ్గర, సర్వే నెం.335-4 నందు మొత్తం విస్తీర్ణం 36.54 సెంట్లు.
షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లులోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G4, బ్లాక్ నెం.C11 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C11 బ్లాక్) : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C12, పడమర : సెట్‌బ్యాక్ & పార్కింగ్ ఏరియా. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.G4 యొక్క హద్దులు : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.G3, తూర్పు : కారిడార్ & ఫ్లాట్ నెం.G5, పడమర : సెట్‌బ్యాక్ & పార్కింగ్ ఏరియా.
CERSAI ID: 400087426649. టైటిల్ హోల్డర్ : శ్రీమతి రావర్తి నాగమణి
తేది : 20.04.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయనగరం కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్, రింగ్ రోడ్డు, విజయనగరం-535002.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1) శ్రీమతి పాతుజీ లక్ష్మి, భర్త : సూరిబాబు, డి నెం.21-36-22/2, పూల్‌బాగ్ కాలనీ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535002.
2) శ్రీ పాతుజీ ఉమా మహేశ్వర రావు, తండ్రి : సూరిబాబు, డి నెం.21-36-22/2, పూల్‌బాగ్ కాలనీ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535002.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయనగరం-2 బ్రాంచ్ నుండి శ్రీమతి పాతుజీ లక్ష్మి గారు పొందిన లోన్/ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HOUSING LOAN A/c No.160000441751	రూ.3,65,000/- తేది. 29.12.2021	రూ. 4,90,212/-	ప్రస్తుతం 8.05% + 2.00% పీనల్ వడ్డీ

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.13.04.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.4,90,212/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై వేల రెండు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కును మేము వినియోగించుకుంటాము.
ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏదేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువున పేర్కొనబడినవి
షెడ్యూల్-ఎ : విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యువి క్రింద మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయతీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర మరియు డి.నెం.1-1 దగ్గర, సర్వే నెం.335-4 నందు మొత్తం విస్తీర్ణం 36.54 సెంట్లు.
షెడ్యూల్-బి : విజయనగరం, నెల్లిమర్ల, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం.335-4 నందు మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి 22 చ॥గ॥లు, అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని స్థలం 22 చ॥గ॥లు లేదా 18.39 చ॥మీ॥లులోని బిల్డింగ్ ఏరియా/నిర్మించబడిన 3974.58 చ॥అ॥లు లేదా 365.25 చ॥మీ॥లులోని విస్తీర్ణం 430 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.F8, బ్లాక్ నెం.C11 లోని ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (C11 బ్లాక్) : ఉత్తరం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : సెట్‌బ్యాక్ & 12 మీ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C12, పడమర : సెట్‌బ్యాక్ & పార్కింగ్ ఏరియా. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.F8 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.F7, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్ & ఫ్లాట్ నెం.F1.
CERSAI ID: 400062792512. టైటిల్ హోల్డర్ : శ్రీమతి పాతుజీ లక్ష్మి.
తేది: 21.04.2026, ప్రదేశం : విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఐటిటిఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో
భారత్ విజయం

న్యూఢిల్లీ: ఐటీటీఎఫ్ ప్రపంచ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల జట్టు ట్యునీషియాను ఓడించింది. భారత పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు లండన్‌లో జరిగిన ఈ ప్రపంచ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో ట్యునీషియాపై 3–0 తేడాతో విజయం సాధించి తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. స్టేజ్ 1బిలోని గ్రూప్ 7 పోరులో గుజరాత్‌కు చెందిన మానవ్ థక్కర్, మనుష్ షా, హర్మీత్ దేశాయ్ ముగ్గురూ తమ తమ సింగిల్స్ మ్యాచ్‌లలో విజయం సాధించారు. ఈ పోటీలో ఒక గేమ్ కోల్పోయిన ఏకైక భారత ఆటగాడు షా. అతను ఎస్సిద్ వసీమ్‌ను 3–1 తేడాతో ఓడించాడు. మరోవైపు, ఠక్కర్, దేశాయ్ తమతమ మ్యాచ్‌లను 3–0 తేడాతో గెలుచుకోవడంతో, ఈ టైలో భారత్ ట్యునీషియాను చిత్తుగా ఓడించడంలో సహాయపడింది. అంతకుముందు, ఉగాండా వాకోవర్ ఇవ్వడంతో భారత మహిళల జట్టు 3–0 తేడాతో విజయం సాధించింది. మణికా బాత్రా, యశస్విని ఘోర్పడే, సుతీర్థ ముఖర్జీ, దియా చితాలే, సిండ్రెలా దాస్‌లతో కూడిన భారత జట్టు ఏ మ్యాచ్ ఆడాల్సిన అవసరం రాలేదు. భారత పురుషుల జట్టు తమ రెండవ గ్రూప్ మ్యాచ్‌లో స్లోవేకియాతో తలపడనుండగా, మహిళల జట్టు ఉక్రెయిన్‌తో పోటీపడనుంది.

మాండ్రిక్ ఓపెన్‌లో సబలెంకాకు పరాభవం
అత్యంత జూనియర్ హేలీ చేతిలో ఓటమి

న్యూఢిల్లీ: మాడ్రిడ్ ఓపెన్ సెమీఫైనల్స్‌లో అమెరికాకు చెందిన హేలీ బాప్టిస్ట్, ప్రపంచ నంబర్ 1 అరీనా సబలెంకాను ఓడించి సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్‌లో 24 ఏళ్ల క్రీడాకారిణి ఒక సెట్ వెనుకబడినప్పటికీ, ఆరు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంది. చివరకు 2 గంటల 30 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన ఈ పోరులో 2–6, 6–2, 7–6(6) తేడాతో హేలీ విజయం సాధించింది. ఈ గెలుపు ఆమె కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవడమే కాకుండా, టూర్‌లో సబలెంకా కొనసాగిస్తున్న 15మ్యాచ్‌ల విజయ పరంపరకు కూడా ముగింపు పలికింది. మ్యాచ్ ప్రారంభంలో సబలెంకా పూర్తి నియంత్రణలో కనిపించింది. సర్వ్‌పైనా, బేస్‌లై పైనా తన ఆధిపత్య ప్రదర్శనతో తొలి సెట్‌ను సునాయాసంగా కైవసం చేసుకుంది. టాప్ సీడ్ అయిన ఆమె హేలీ ఆటను శాసించి ఆ సెట్‌ను సునాయాసంగా గెలుచుకుంది. అయితే, రెండవ సెట్‌లో హేలీ తన ఆటతీరును పెంచి, దూకుడుగా షాట్లు కొడుతూ సబలెంకాను ఇబ్బంది పెట్టడంతో ఆట గమనం మారింది. బెలారసియన్ క్రీడాకారిణి చేసిన వరుస తప్పిదాలు హేలీకు పట్టు సాధించే అవకాశం కల్పించాయి. ఆమె ఆరంభంలోనే ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి, తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని మ్యాచ్‌ను సమం చేసింది. ఇక నిర్ణయాత్మక సెట్ ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా సాగింది. సబలెంకా మొదటి బ్రేక్ సాధించి, ఆ తర్వాత మ్యాచ్ కోసం సర్వ్ చేస్తున్నప్పుడు పలు మ్యాచ్ పాయింట్లు సంపాదించి, విజయానికి ఒక గేమ్ దూరంలో నిలిచింది. అయితే ఒత్తిడిలో హేలీ అద్భుతమైన సంయమనం ప్రదర్శించి సెట్‌ను టైబ్రేక్‌కు తీసుకువెళ్లింది. టైబ్రేక్‌లో, సబలెంకా మళ్ళీ మ్యాచ్ పాయింట్‌ను సాధించినప్పటికీ, హేలీ పట్టుదలతో వరుసగా 3 పాయింట్లు గెలుచుకుని విజయాన్ని ఖాయం చేసుకుంది.

ఐపిఎల్ ప్లేఆఫ్స్ రేసు నుంచి
5 జట్లు అవుట్!

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ దశ సగం ముగిసేసరికి సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఐపీఎల్ 2026 రసవత్తరంగా సాగుతున్న తరుణంలో, దిగ్గజ జట్లు సైతం నిలకడ లేని ప్రదర్శనతో వెనుకబడుతున్నాయి. కొన్ని జట్లు అగ్రస్థానంలో దూసుకుపోతుండగా, మరికొన్ని జట్లు టోర్నీ నుండి నిష్క్రమించే స్థితికి చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఐదు జట్లు ప్లేఆఫ్స్ అవకాశాలను దాదాపు కోల్పోయే ప్రమాదంలో ఉండటం అభిమానులను కలవరపెడుతోంది.

ఛాంపియన్లకే చాంపియన్ గా నిలిచిన ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్ల నుండి పేలవ ప్రదర్శనతో వెనుకబడిపోయింది. అలాగే ప్రస్తుత సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ఏమాత్రం కలిసి రావడం లేదు. కోల్‌కతా ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో వెనుకబడింది. మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ఆ జట్టుకు అవకాశాలు ఉంటాయి. అయితే, ఫామ్‌లో ఉన్న హైదరాబాద్, బెంగళూరు జట్లతో తదుపరి మ్యాచ్‌లు ఉండటం కోల్‌కతాకు పెద్ద సవాల్‌గా మారింది. లక్నో పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. రిషబ్ పంత్ నాయకత్వంలోని ఈ జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. ఒక్క ఓటమి ఎదురైనా లక్నో టోర్నీ నుంచి అధికారికంగా తప్పుకోవాల్సి ఉంటుంది. ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, ప్లేఆఫ్స్ చేరాలంటే మిగిలిన ఏడు (29వ తేదీ మ్యాచ్‌తో సహా) మ్యాచ్‌ల్లో కనీసం ఆరింటిలో గెలవాలి. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో ఓటమి చెందడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన అత్యంత విచిత్రంగా ఉంది. ఒక మ్యాచ్‌లో 264 పరుగులు చేసిన అదే జట్టు, తర్వాతి మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలడం ఆశ్చర్యకరం. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఉన్న ఢిల్లీ, ఇకపై ప్రతి మ్యాచ్‌ను నాకౌట్‌లా భావించాల్సి ఉంటుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఈ సీజన్ అగ్నిపరీక్షగా మారింది. యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అందుబాటులో లేకపోవడం జట్టు సమతుల్యతను దెబ్బతీసింది.

ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో ఆరో స్థానంలో ఉన్న చెన్నై, తదుపరి మ్యాచ్‌ల్లో ముంబై, హైదరాబాద్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాలి. సంజు శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపైనే జట్టు ఆధారపడుతుండటం ఆందోళన కలిగించే అంశం. వరుస విజయాలు సాధించకుంటే ఛాంపియన్ జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లక తప్పదు. ఇలా కేవలం అద్భుతాలు జరిగితే తప్ప ఈ ఐదు జట్లు ప్లేఆఫ్స్ చేరడం అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఇక జరిగే మ్యాచ్‌లు ప్రతి జట్టు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

ఆట

సింబైన్ క్లాసిక్ లాంగ్ జంప్‌లో..

శ్రీశంకర్‌కు టైటిల్

న్యూఢిల్లీ: సింబైన్ క్లాసిక్ 2026లో భారత్‌కు చెందిన మురళీ శ్రీశంకర్ పురుషుల లాంగ్ జంప్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాలో జరిగిన వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ సిల్వర్ లెవెల్ మీట్‌లో, శ్రీశంకర్ 8.12 మీటర్ల అత్యుత్తమ లీప్ నమోదు చేసి, దక్షిణాఫ్రికాకు చెందిన దివాన్ మాన్యుయెల్ (8.07 మీ)ను అధిగమించి పోడియంపై అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. శ్రీశంకర్ విజయం సాధించిన జంప్, 1.0 మీ/సె గాలి వేగంతో నమోదైంది. అంటే, అతను ఎదురుగాలిలో దూకాడు. ఈ సీజన్‌లో శ్రీశంకర్‌కు ఇది రెండవ పోటీ. ఈ నెల ప్రారంభంలో బెంగళూరులోని శ్రీ కంఠీరవ అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ సిరీస్ 1లో 8.15 మీటర్ల అత్యుత్తమ ప్రదర్శనతో అతను ఈ ఏడాదిని ప్రారంభించాడు. రెండు సంవత్సరాల క్రితం 2024 పారిస్ ఒలింపిక్స్‌కు కొద్ది రోజుల ముందు శ్రీశంకర్ తీవ్ర గాయానికి గురవ్వడంతో, అతను ఆ ప్రపంచ పోటీకి దూరమవ్వాల్సి వచ్చింది. అతను గత సంవత్సరం టోక్యోలో జరిగే 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడానికి సమయానికి కోలుకున్నాడు, కానీ క్వాలిఫికేషన్ రౌండ్‌ను దాటడంలో విఫలమయ్యాడు. ఈ ఏడాది చివర్లో జరగనున్న 2026 ఆసియా క్రీడలు, 2026 కామన్వెల్త్ క్రీడల నేపథ్యంలో, శ్రీశంకర్ వరుసగా ఐచినగోయా, గ్లాస్గోలలో అత్యుత్తమ ప్రదర్శన చేయాలని పట్టుదలతో ఉన్నాడు.

ఆసియా బీచ్ గేమ్స్‌లో..
ప్రియా, పుష్పకు స్వర్ణం

న్యూఢిల్లీ: ఆసియా బీచ్ గేమ్స్ 2026, రెజ్లింగ్‌లో ప్రియా మాలిక్, పుష్పా యాదవ్‌లు స్వర్ణం గెలుచుకున్నారు. దీంతో 2026 ఆసియా బీచ్ ఛాంపియన్‌షిప్‌లో 3 స్వర్ణాలు, 2 రజతాలు, ఒక కాంస్యంతో సహా 6 పతకాలతో భారత్ ముగించింది. చైనాలోని సాన్యాలో బుధవారం జరిగిన చివరి రోజు బీచ్ రెజ్లింగ్ పోటీలో భారత రెజ్లర్లు నాలుగు పతకాలను కైవసం చేసుకున్నారు. ప్రియా మాలిక్ (70+ కేజీలు), పుష్పా యాదవ్ (60 కేజీలు) స్వర్ణ పతకాలను కైవసం చేసుకోగా, సిద్ధార్థ్ (70 కేజీలు), జస్‌ప్రీత్ కౌర్ (70 కేజీలు) వరుసగా రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. మరోవైపు, లైట్‌వెయిట్ 50 కేజీల కాంస్య పతక పోరులో ప్రియాన్షి ప్రజాపత్ గాయపడటంతో జపాన్‌కు చెందిన ఫునా యానో చేతిలో ఓటమిని అంగీకరించింది. మాజీ ఆసియా ఛాంపియన్‌షిప్ పతక విజేత ప్రియా మాలిక్ మంగోలియాకు చెందిన జోరిగ్ట్‌ను ఓడించగా, పుష్పా యాదవ తమతమ ఫైనల్స్‌లో చైనాకు చెందిన ప్రస్తుత ఆసియా ఫ్రీస్టైల్ ఛాంపియన్ షీ మెంగూపై విజయం సాధించారు. ఇద్దరు రెజ్లర్లు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించి, గ్రూప్, ఆ తర్వాత నాకౌట్ దశ అంతటా అజేయంగా నిలిచి స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. ఇక సెమీఫైనల్స్‌లో వియత్నాంకు చెందిన డాంగ్ థి నిన్ చేతిలో ఓడిపోయిన జప్రీత్ కౌర్ (70 కేజీలు), కాంస్య పతక పోరులో కజఖ్ రెజ్లర్‌ను 2–0 తేడాతో ఓడించి బలంగా పుంజుకుంది. అంతకు ముందు మిగిలిన ముగ్గురు భారత రెజ్లర్లు, సచిన్ మోర్ (80 కేజీ), ఆర్యన్ (90 కేజీ), జస్పూరన్ సింగ్ (90+ కేజీలు) క్వార్టర్ ఫైనల్స్‌లో నిష్క్రమించారు.

బ్లూచిప్ కంపెనీల షేర్ల ర్యాలీ

లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, ఏప్రిల్ 29: అంతర్జాతీయ ఉద్రిక్తతలు, అనిశ్చితుల మధ్యకూడా దేశీయస్టాక్ మార్కెట్ల సూచీలులాభాల్లోనే ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుండి అందిన సానుకూల సంకేతాలు, బ్లూచిప్ కంపెనీల ఆకర్షణీయమైన త్రైమాసిక ఫలితాలు వెరసి దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్‌కు దారితీశాయి. ప్రధానంగా ఐటీ రంగం, రిలయన్స్ బ్లూచిప్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు మార్కెట్‌ను లాభాల బాటలో నడిపించాయి. సెన్సెక్స్ సుమారు 609 పాయింట్లు పెరిగి 77,496 వద్ద ముగియగా, నిఫ్టీ 181 పాయింట్లు లాభపడి 24,177 స్థాయిని అందుకుంది. చివరి గంటలో ఇన్వెస్టర్లు కొంత లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల గరిష్ట స్థాయిల నుండి స్వల్పంగా వెనక్కి తగ్గింది. మార్కెట్ గమనాన్ని ప్రభావితం చేసిన కీలక అంశాలను పరిశీలిస్తే రంగాల వారీగా ఎఫ్ఎంసీజీ, రియల్టీ రంగాలు మంచి పనితీరును కనబరిచాయి. ముఖ్యంగా ఐటీసీ షేరు దాదాపు 3.79 శాతం పెరిగి సెన్సెక్స్‌లో టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్ మహీంద్రా, మారుతి, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు కూడా ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించాయి. మరోవైపు, విస్తృత మార్కెట్లలో మిశ్రమ స్పందన కనిపించింది; స్మాల్‌క్యాప్ సూచీ లాభపడగా, మిడ్‌క్యాప్ స్వల్ప నష్టాలను చవిచూసింది. ఇండెక్స్ హెవీవెయిట్ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనుగోళ్లు మార్కెట్ స్థిరత్వానికి సూచీగా నిలిచాయి. అంతర్జాతీయ పరిణామాలు ఈ ట్రేడింగ్ సెషన్‌లో కీలక పాత్ర పోషించాయి. ఒకవైపు ఒపెక్ కూటమి నుండి యూఏఈ వైదొలుగుతున్నట్లు ప్రకటించడం చమురు మార్కెట్లలో కలకలం రేపింది. మే 1 నుండి అమలులోకి రానున్న ఈ నిర్ణయం ప్రపంచ చమురు సరఫరా సమీకరణాలను మార్చే అవకాశం ఉంది. అమెరికాఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన కారణంగా హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుండటంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 111 డాలర్ల మార్కును దాటింది. పెరిగిన చమురు ధరలు ద్రవ్యోల్బణ భయాలను పెంచుతున్నప్పటికీ, భారత మార్కెట్లు ప్రస్తుతానికి కంపెనీల ఆదాయ వృద్ధిపైనే ఎక్కువ నమ్మకాన్ని ఉంచాయి. బిఎస్ఇలోమొత్తం 2120 షేర్లు లాభపడగా 2112 షేర్లు క్షీణించాయి. 177 షేర్లుమాత్రం స్థిరంగానే కొనసాగాయి.ఇక డాలరుతోరూపాయి మారకం విలువలు 94.85కి చేరింది. ముందురోజు 904.68గాట్రేడ్ అయితే బుధవారం మరింతగా క్షీణించింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ 0.62శాతం క్షీణించి రూ.1,49,099గా కొనసాగింది. బ్రెంట్‌ముడి చమురు కూడా జూన్ సెటిల్‌మెంట్ల ధరలు 3.55 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 114.81 డాలర్లుగా కొనసాగిం ది. అమెరికా మార్కెట్ల విషయానికొస్తే వాల్ స్ట్రీట్‌లో ఏఐ కంపెనీల ఆదాయ వృద్ధిపై ఆందోళనలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఓపెన్ఏఐ ఫలితాల ప్రభావంతో మంగళవారం నాస్‌డాక్ నష్టపోయింది. బుధవారంఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో కొంత కోలుకోవడం భారత మార్కెట్లకు ఊరటనిచ్చింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లందరూ అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితి, ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల మధ్య, మార్కెట్ మరికొంత కాలం అస్థిరంగానే ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

మేనెలలో 12 రోజులు బ్యాంకులకు సెలవు

ముంబయి, ఏప్రిల్ 29: మే నెలకు సంబంధించి రిజర్వుబ్యాంకు దేశంలో మొత్తం బ్యాంకుల సెలవుల కేలండర్‌నుప్రకటించింది. దేశవ్యాప్తంగా చూస్తే మొత్తంగా శని, ఆదివారాలతో కలిపి 12 రోజులు బ్యాంకులకు సెలవు ఉంది. తెలుగు రాష్ట్రాల్లో మహారాష్ట్ర దినోత్సవం, బక్రీద్ సందర్భంగా బ్యాంకులకు హాలిడే ఉంది. ఇతర రాష్ట్రాల్లో వీటితో పాటు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వంటి ఇతర సెలవులు ఉన్నాయి. మే 1 మహారాష్ట్ర దినోత్సవం,బుద్ధపూర్ణిమ, అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం నేపథ్యంల. రెండు తెలుగు రాష్ట్రాలు సహా చెన్నై, భోపాల్, ముంబై, ఢిల్లీ, శ్రీనగర్, పట్నా ఇలా పలు ప్రధాన ప్రాంతాల్లో బ్యాంక్ హాలిడే ఉంది. ఈరోజున గుజరాత్, ఒడిశా, చండీగఢ్, సిక్కిం, రాజస్థాన్, నాగాలాండ్, మేఘాలయ వంటి చోట్లలో బ్యాంకులు తెరిచే ఉంటాయి. మే 9 ఈ రోజున రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి. అదే రోజున రెండో శనివారం కాబట్టి వెస్ట్ బెంగాల్ సహా అన్ని ప్రాంతాల్లో బ్యాంక్ హాలిడే ఉంది. మే 16 సిక్కిం రాష్ట్ర దినోత్సవం సందర్భంగా ఆ రోజున సిక్కింలో బ్యాంకుకు హాలిడే ఉంది. మిగతా ప్రాంతాల్లో యథావిధిగా పనిచేస్తాయి. మే 26 కాజీ నజ్రుల్ ఇస్లామ్ బర్త్‌డే నేపథ్యంలో త్రిపురలో బ్యాంక్ సెలవుఉంది. మే 27 బక్రీద్ నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలు సహా మధ్యప్రదేశ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, అసోం, జమ్ముకశ్మీర్, కేరళ, నాగాలాండ్, వెస్ట్ బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్, న్యూఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ ఇలా పలు ప్రాంతాల్లో సెలవు ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, సిక్కిం,రాజస్థాన్, గోవా బిహార్‌లో యథావిధిగా పనిచేయనున్నాయి. మే 28 మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు,రాజస్థాన్, శ్రీనగర్, గోవా, బిహార్ రాష్ట్రాల్లో బక్రీద్ గురువారం నిర్వహిస్తున్నారు. దీంతో ఇక్కడమే 28న సెలవుఉంది. మిగతా వీకెండ్స్ విషయానికి వస్తే నాలుగో మే 23, ఆదివారాలు మే 3, 10, 17, 24, 31 బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. ఇలా మొత్తంగా 12 సెలవులు వస్తున్నాయి. కస్టమర్లు ఆన్‌లైన్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ సేవలు పొందొచ్చు. ఈ కార్యకలాపాలు అన్నీ అందుబాటులోనే ఉంటాయి. ఇంకా ఏటీఎంలు, డిపాజిట్ మెషీన్లు తెరిచే ఉంటాయి.

6%కి దిగివస్తున్న భారత్ జిడిపి వృద్ధి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 29: భారత్ జిడిపి వృద్ధి ఆరుశాతానికి దిగివస్తుందని, రిటైల్‌ద్రవ్యోల్బణం కొంతమేర పెరగడవచ్చని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆరుశాతానికి అటూ ఇటూగా ఉంటుందనిఆర్బీఐ ఇప్పటికే అంచనా వేసింది. ఈ ప్రభావం ఆర్థికవృద్ధిపై ఉంటుందని ఎర్నెస్ట్‌యంగ్ ఇండియా ప్రకటించింది. ముడిచమురు కూడా రానున్న రోజుల్లో బ్యారెల్‌కు 120 డాలర్లకు పెరగవచ్చని ఈవై ఇండియా చీఫ్ పాలసీ సలహాదారు డికె శ్రీవాస్తవ వెల్లడించారు. రెపోరేట్‌ను కొంతమేర ఎగువకు తీసుకెళ్లాలిస ఉంటుందని, సవరణలు అనివార్యం అవుతాయని చెప్పారు. ముడిచమురు సరఫరా కొరత కారణంగా ధరలు మరింతగాపెరుగుతాయని, పశ్చిమాసియా సంక్షోభం మరింతగా కొనసాగే అవకాశం ఉన్నందున ధరలు 120 డాలర్లవరకూ వెళ్లవచ్చని అంచనావేసారు. ఇండియన్ క్రూడ్ బాస్కెట్ ధరల్లో సగటున 2027 ఆర్థికసంవత్సరంలో బ్యారెల్‌కు 120 డాలర్లవరకూ ఉంటుందని తేలింది. ఈపరిణామాలతో భారత్ జిడిపి వృద్ధి ఆరుశాతానికి దిగిపోవచ్చని తేలింది. అలాగే రిటైల్ ద్రవ్యోల్బణం కూడా ఆరుశాతంగా ఉంటుందని ఆర్థికలోటుపై ప్రతికూల ప్రభావం తగ్గుతుందని కూడా అంచనావేసింది. పెరుగుతున్న ఇంధన ధరలు రిటైలర్లపైకే వెళతాయని ఎర్నెస్ట్ యంగ్ ప్రకటించింది. అమెరికా ఇంధన సమాచార పాలనావిభాగం ఇఐఎ స్వల్పకాలిక ఇంధన సమీక్షలోబ్రెంట్‌ముడిచమురుధరలు సగటున బ్యారెల్‌కు 81 డాలర్లుగా తొలిత్రైమాసికంలో ఉంటే రెండోత్రైమాసికంలో బ్యారెల్‌కు 115 డాలర్లవరకూ ఉంటాయని తేలింది. ఐఎంఎఫ్ భారత ఆర్థికవృద్ధిని 6.5శాతంగా అంచనావేస్తే ఆసియా అభివృద్ధిబ్యాంకు 6.9శాతం, ప్రపంచ బ్యాంకు 6.6శాతంగా జిడిపి వృద్ధిని అంచనావేసాయి.అయితే భారత రిజర్వుబ్యాంకు మాత్రం జిడిపి వృదిధ 6.9శాతంగాఉంటుందని ద్రవ్యోల్బణం 4.6శాతంగా ఉంటూ రెండుశాతం అటూఇటూగా పెరగవచ్చని అంచనావేసింది. పశ్చిమాసియా సంక్షోభం అంచనాలకు మించి పెరుగుతోందని యుద్ధం ముగిసినా గ్లోబల్ ముడిచమురుసరఫరాకు మరికొంత సమయం దుతుందని అంచనావేసారు. 2027ఆర్థికసంవత్సరంలో ప్రపంచ వృద్ధికంటే మెరుగ్గానే ఉంటుందని భౌగోళిక ఉద్రిక్తతలున్నప్పటికీ సవాళ్లను భారత్ అధిగమించే సామర్థ్యంతో ఉందని రేటింగ్ సంస్థలు అంచనావేస్తున్నాయి.

వచ్చేనెలనుంచి సిగరెట్ ధరల్లో పెంపు

ముంబయి, ఏప్రిల్ 29: మే 1 నుంచి సిగరెట్ల ధరలు ఏకంగా 17 శాతం పెరగవచ్చన్న అంచనాలతో కంపెనీల స్టాక్స్ మార్కెట్‌లో విపరీతంగా పెరిగాయి. ఐటీసీ షేర్లు 4 శాతం లాభపడగా, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేర్లు ఏకంగా 6.5 శాతం పుంజుకున్నాయి. సిగరెట్ల ధరల పెంపు వల్ల కంపెనీల లాభాలు పెరుగుతాయన్న అంచనాతో ఇన్వెస్టర్లు ఈ షేర్ల కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ఫలితంగా నిఫ్టీ ఎఫ్ఎంసీజీ సూచీ కూడా 2 శాతం మేర ఎగబాకింది. ఈ ధరల పెంపు కేవలం ప్రీమియం ఉత్పత్తులకే పరిమితం కాకుండా, సామాన్యులు వాడే తక్కువ ధర కలిగిన వాల్యూఎండ్ బ్రాండ్‌లకు కూడా వర్తించనుంది. ప్రస్తుతం రూ.115 ఉన్న ఐటీసీ గోల్డ్‌ఫ్లేక్ ప్రీమియం ప్యాక్ ధర మే నెల నుంచి రూ.135 కి చేరే అవకాశం ఉంది. అంటే సగటున ప్రతి సిగరెట్‌పై రూ.2 నుంచి రూ.3 వరకు భారం పెరగనుంది. కింగ్ సైజ్ సిగరెట్లపై ఈ ప్రభావం మరింత స్పష్టంగా కనిపించనుంది. ఈ ఏడాది ఆరంభంలో పార్లమెంట్ ఆమోదించిన సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు, 2025 ఈ పెంపునకు ప్రధాన కారణం. పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం భారీగా ఎక్సైజ్ సుంకాలను పెంచింది. ప్రతి 1,000 సిగరెట్లపై వాటి పొడవును బట్టి రూ.2,050 నుంచి రూ.8,500 వరకు ఎక్సైజ్ డ్యూటీ విధిస్తున్నారు. ఈ ఎక్సైజ్ డ్యూటీకి అదనంగా మరో 40 శాతం జీఎస్‌టీ కూడా అమల్లో ఉంటుంది. ఫిబ్రవరి 1 నుంచే ఈ సుంకాలు అమల్లోకి వచ్చినప్పటికీ, కంపెనీలు ఇప్పుడు ఆ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించడానికి సిద్ధమయ్యాయి. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ప్రకారం 75 మి.మీ కంటే ఎక్కువ పొడవు ఉన్న సిగరెట్లు ఐటీసీ మొత్తం అమ్మకాల్లో 16 శాతం వాటాను కలిగి ఉన్నాయి. సుంకల పెంపు వల్ల ఈ విభాగంలో ఖర్చు 2228 శాతం పెరిగింది. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ మాట్లాడుతూ ధరలు పెరిగినప్పుడు ప్రారంభంలో అమ్మకాలు కొద్దిగా తగ్గినట్లు అనిపించినా, సిగరెట్ కంపెనీలకు ఉన్న ధరల నిర్ణయ సామర్థం వల్ల అవి తిరిగి లాభాలను సంపాదిస్తాయని పేర్కొన్నారు. పన్నులు ఎంత పెరిగినా కంపెనీల లాభదాయకతకు డోకా లేదని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు.

ఐడిబిఐలో వాటా విక్రయానికి ఎల్ఐసి, కేంద్రం రెడీ..

ముంబయి, ఏప్రిల్ 29: ఐడీబీఐ బ్యాంకులో వాటా విక్రయం కోసం కేంద్రం ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తోంది. కేంద్రం, ఎల్ఐసీకి కలిపి మొత్తం 90 శాతం వరకు వాటా ఉంది. దీంట్లో భాగంగా ఎల్ఐసీ 30.24 శాతం, ప్రభుత్వం 30.38 శాతం చొప్పున మొత్తం 60 శాతానికిపైగా వాటాను విక్రయిం చనున్నాయి. ఈ ప్రక్రియ ఆగిపోయినట్లు వార్తలు వచ్చాయి. ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వ్ ధరల కంటే చాలా తక్కువ ధరకు బిడ్డర్లు కోట్స్ చేయడంతో వాయిదా వేసింది. బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రక్రియలో ఈ ఐడీబీఐ బ్యాంక్ విక్రయ ప్రక్రియ కీలకంగా ఉంది.బిడ్స్ అంచనాల కంటే తక్కువగా ఉండటం ఇంకా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల తరుణంలో విక్రయ ప్రక్రియ ఆలస్యమైంది. కేంద్ర కేబినెట్ కార్యదర్శి టీవీ. సోమనాథన్ ఆధ్వర్యంలోని ఉన్నతాధికారుల కమిటీ తాజాగా సమావేశమైంది. ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయంపై సరికొత్త వ్యూహాన్ని సమీక్షించింది. ఇప్పుడు మార్కెట్ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విలువను నిర్ణయించడంతో పాటుగా టైమ్‌లైన్‌ను మళ్లీ సెట్ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా మళ్లీ విలువను నిర్ణయించే ప్రక్రియ ప్రారంభించింది. ఇది ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు తగ్గట్లుగా రియలిస్టిక్‌గా ఉండేలా చూస్తోంది.

బజాజ్‌ఫైనాన్స్ నికరలాభం రూ.4839.50 కోట్లు

ముంబయి, ఏప్రిల్ 29: ప్రైవేటునాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్‌సంస్థ బజాజ్‌ఫైనాన్స్ బుధవారం నికరలాభాలనుప్రకటించింది.నాలుగోత్రైమాసికంలో 23శాతం లాభం పెరిగి 4839.50 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 3940.44కోట్లనుంచి ఈ ఏడాది 23శాతంపెంచుకోగలిగింది.మొత్తం రాబడులు ఈ త్రైమాసికంలో రు.18,430.64 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది 15,469.91 కోట్లనుంచి భారీ వృద్ధిని నమోదుచేసింది. పన్నులచెల్లింపులకు ముందు లాభాలురూ.6484.34కోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలు కూడా రూ.11,946.30 కోట్లుగా ఉన్నట్లు తేలింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను బజాజ్‌ఫైనాన్స్ నికరలాభం గత ఏడాది రూ.16,661.50 కోట్లనుంచి రూ.17,803.87కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.